


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శనివారం, 06 సెప్టెంబర్ 2025

అనంతపురం శ్రీ సత్యసాయి

పేజీలు 17





అధిక వసూళ్లు చేస్తున్న మీ సేవా కేంద్రం

# మీ సేవా కేంద్రాల్లో నిలువు దోపిడి

**గుత్తిలోని మీ సేవా కేంద్రాల్లో నిలువు దోపిడి కొనసాగుతోంది రైతులు విద్యార్థుల నుంచి ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే అధిక ధరలను వసూళ్లు చేస్తూ మీ సేవా నిర్వాహకులు సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నారు. కేంద్రాలపై పర్యవేక్షణ కొరవడింది. రెవెన్యూ అధికారులు కేంద్రాలపై కన్నెత్తి చూడలేకపో తున్నారు. దీంతో ప్రజలను నిలువుగా దోచేస్తున్నా అడిగేవారు కరువయ్యారు. అధిక వసూళ్లపై రెవెన్యూ అధికారులకు ప్రజలు ఫిర్యాదు చేస్తున్న ఏమాత్రం చర్యలు చేపట్టలేదని ఆరోపణలు. ఇదే అదనంగా మీ సేవా నిర్వాహకులు రెచ్చిపోతున్నారు.**


APOnline RECEIPT AP-III 16365649

ప్రభుత్వ రిసిప్ట్ లో కనపడని అమౌంట్

CORRECTIONS IN BIRTH CERTIFICATE- CDMA

| | | | |
|---|---|---|---|
| Date: | 29/08/2025 | Authorized Agent Name: | SOGALA123 |
| Transaction ID: | TAUBC012502518679 | Informant Name: | EEDIGA SURESH BABU |
| District: | ANANTHAPUR | Application No: | UBC012502518679 |
| RUID: | 50152 | Child Name: | DEEKSHITHA |

"APOnline a division of APTOnline Ltd., Help Line Number: 040-4567 6699
Regd. Off.: 1st Floor Kohinoor e-Park, Plot No # 1 Jubilee Gardens Kothaguda, Hyderabad – 500 084. AP-GST No: 37AADCA9829R1ZS
Please do not pay any extra amount to the Franchisee other than the total amount printed in the receipt."
Signature

ఒక్కొక్క దరఖాస్తుకు రూ.500ల నుండి రూ.1000 వరకు వసూళ్లు

**నిర్ణయించిన ధరల కంటే అధికంగా వసూల్**

**సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్న మీ సేవా నిర్వాహకులు**

రెవెన్యూ అధికారులకు తెలిసినా చర్యలు తీసుకోని దుస్థితి

**గుత్తి, మేజర్ న్యూస్ :** గుత్తి గుత్తి ఆర్ ఎస్ లో మొత్తం 6 మీ సేవా కేంద్రాలు ఉన్నాయి. వీటి ద్వారా ప్రభుత్వం సేవలు అందిస్తుంది. సంపాదనే ధ్యేయంగా నిర్వహకులు తమ ఇష్టారాజ్యంగా రుసుము నిర్ణయించుకొని వసూళ్లు చేస్తున్నారు. ప్రధానంగా గుత్తిలో రెండు మీ సేవా కేంద్రాల్లో భారీగా దండుకుంటున్నారు. అనంతపురం రోడ్డు, తాడిపత్రి రోడ్డు వద్ద ఉన్న కేంద్రాల్లో దోపిడీ కొనసాగుతుంది. కులం ఆదాయం, జననధృవీకరణ, పేరు మార్పులు పత్రాలకు ఎక్కువ వసూళ్లు చేస్తున్నారని ప్రజలు, విద్యార్థులు అరోపిస్తున్నారు. ధృవీకరణ పత్రాలకు ప్రభుత్వం నిర్ణయించిన రుసుము మాత్రమే తీసుకోవాలి, వాటికి విరుద్ధంగా అధికంగా తీసుకుంటున్నారు. వాస్తవానికి ధ్రువ పత్రాలపై నిర్వాహకులే సంబందిత ఆధికారులతో సంతకాలు చేయించుకొని దరఖాస్తుదారుడికి ఇవ్వాలి.

మిగతా 2లో

# ప్రేమించడం నేరమా?

**ప్రేమించిన పాపానికి గర్భం దాల్చిన ప్రేయసి..**



**గర్భం తీయించుకోవాలని ఉచిత సలహా ఇచ్చిన ప్రేమికుడు..**

**ఎవ్వరికి తెలియకుండా గర్భం తీయించుకోవడానికి వెళ్తే..**

**డాక్టరుకు బదులు.. అసిస్టెంట్, అబార్షన్ ఆపరేషన్ ..**

**చేయడంతో ప్రేమికురాలు దుర్మరణం...అలస్యంగా వెలుగులోకి వచ్చిన విషాదం.. ఆస్పత్రి యాజమాన్యంపై,**

**ప్రేమికుడు అభిలాష్ పై క్రిమినల్ కేసులు నమోదు.**

**పోలీసుల అదుపులో ప్రేమికుడు అభిలాష్. ..**

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలోని ఎస్వి డిగ్రీ కళాశాలలో డిగ్రీ చదువుతున్న లావణ్య, అభిలాష్. గాఢంగా ప్రేమించుకున్నారు. ఇద్దరూ జీవితంలో స్థిరపడ్డాలను కున్నారు. ఇద్దరూ సాఫ్ట్వేర్లుగా స్థిరపడ్డారు అభిలాష్ హైదరాబాదులో విధులు నిర్వహిస్తున్నాడు. లావణ్య బెంగళూరులో విధులు నిర్వహిస్తుంది. ఏం జరిగిందో ఏమో తెలియదు ఇద్దరు శారీరకంగా ఒకటవవడంతో

మిగతా 3లో

# గురువులకు పాదాభివందనం

## చేసిన ఎమ్మెల్యే సురేంద్రబాబు



సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి ఉపాధ్యాయులతో కలిసి జరుపుకున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

**విద్యాబుద్ధులు చెప్పే గురువులను గౌరవిద్దాం**

**ఉపాధ్యాయులను మోసం చేసిన వైసీపీ ప్రభుత్వం**

**త్వరలో ఉపాధ్యాయ భవనం నిర్మిస్తాం**

**సోషల్ మీడియాలో అసభ్యకర వీడియోలు పంపితే చట్టపరమైన చర్యలు తప్పవు - ఎమ్మెల్యే సురేంద్రబాబు**

ఉపాధ్యాయులతో కళకళలాడిన ప్రజా వేదిక




**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ :** గురువులకు కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు పాదాభివందనం చేశారు. పట్టణంలోని ప్రజా వేదికలో వేల మంది ఉపాధ్యాయుల మధ్య సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడు కలను ఎమ్మెల్యే ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సర్వేపల్లి జయంతి వేడుకలకు ఎమ్మెల్యే ప్రజా వేదిక వేల మంది ఉపాధ్యాయులతో కళకళలాడింది.

మిగతా 4లో

# ప్రమాదకరంగా పాఠం.. ప్రాణాలతో చెలగాటం



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్**

**ప్రైవేటు పాఠశాలలు నిర్వహించాలంటే నిబంధనలు తప్పకుండా పాటించాలని, విద్యాశాఖ నుంచి అనుమతులు తప్పకుండా ఉండాలని నిబంధన ఉంది. అయితే కొన్ని ప్రైవేట్ పాఠశాలలు కొన్ని తరగతులకి మాత్రమే తీసుకొని అన్ని తరగతులను నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా కనీస సౌకర్యాలు కూడా లేకుండా, ప్రమాదకరంగా విద్యార్థులకు పాఠాలు చెబుతూ కొన్ని ప్రైవేటు పాఠశాలలను నడుపుతున్నారు. ఇదంతా అధికారులకు తెలిసిన మౌనంగా ఉండటంతో కొందరు ప్రైవేటు పాఠశాల యాజమాన్యం ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు.**

మిగతా 4లో

బండ కింద చదువులు బండ పడితే ఆస్పత్రికి పరుగులు

**ఒక పక్కన నూతన భవన నిర్మాణాలు పక్కనే పాఠాలు**

**రోడ్డుకు ఆనుకొనే పాఠశాల ఏదైనా జరిగితే ఆస్పత్రిపాలే**

**రేకుల కింద తరగతులు ఉక్కపోతతో అవస్థలు**

**విద్యాశాఖ నిబంధనలు నిల్ అధిక ఫీజులు వసూలు చేయడం ఫుల్**

**నోటీస్ బోర్డ్ లో ఫీజులు తక్కువ.. వసూలు చేస్తున్నది ఎక్కువ**

**అనుమతులు కొన్ని తరగతులకు నడుపుతున్నవి అన్ని తరగతులు**

**అధికారులు పట్టించుకోరు వీరు నిబంధనలు పాటించరు**

ఇది గుంతకల్లులోని కొన్ని ప్రైవేటు పాఠశాలల నిర్వహణ

# అనంతలో అట్టహాసంగా మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు

## అనిల్ గౌడ్ ఆధ్వర్యంలో షర్బత్, బిస్కెట్లు పంపిణీ



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలో మహ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలను పురస్కరించుకుని ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో మిలాద్ ఉన్ నబీ వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. అనంతపురం నీలిమా థియేటర్ సర్కిల్‌లో 50వ డివిజన్ నాయకులు, వైసీపీ ట్రేడ్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు బోనాసి అనిల్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ర్యాలీలో పాల్గొన్న ముస్లిం సోదరులకు షర్బత్, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైసీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పెన్నోబులేసు, వైసీపీ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి, కార్పొరేటర్ సంపంగి రామాంజనేయులు, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అనిల్ గౌడ్ మాట్లాడుతూ.. అనంతపురం ప్రజలు శాంతి కాముకులని, మత సామరస్యానికి ప్రతీకగా హిందూ ముస్లింల పండుగలను జరుపుకోవడం అభినందనీయమన్నారు. అనంతరం పలువురు ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని మిలాద్ ఉన్ నబీ పండుగ శుభకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు పుల్లారెడ్డి, నరేంద్రరెడ్డి, మహేష్, ఇమ్రాన్, కందు, సాయి, ఈశ్వరయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు

## భారీగా ఊరేగింపు, ర్యాలీలో పాల్గొన్న ముస్లిం సోదరులు



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలో 1500 సంవత్సరాల మీలాద్ ఉన్ నబీ వేడుకలను శుక్రవారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ఊరేగింపు బళ్లారి రోడ్, ఫోర్ట్ గేట్, టి సర్కిల్, అనంతపూర్ మెయిన్ రోడ్డు మీదుగా పట్టణంలో కొనసాగింది. ఈ ఊరేగింపులో స్థానిక ప్రజలతో పాటు, ముస్లిం సోదరులు, మత పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లీం పెద్దలు మాట్లాడుతూ మిలాద్ ఉన్ నబీ వేడుకలు కళ్యాణదుర్గం పట్టణంలో సౌభ్రాతృత్వం, శాంతితో జరుగుతున్నాయి. మనమందరం సోదర భావంతో కలిసిమెలిసి ఈ దేశంలో జీవిస్తున్నామని పేర్కొన్నారు. మహమ్మద్ ప్రవక్త ప్రతి ఒక్కరికి సూచదాయకమని, ఇస్లాం బోధ ముస్లిమ్స్ కే కాదు ప్రతి మానవుడు అన్ని ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొని దేవుడి యొక్క గొప్పతనాన్ని ఎవరైనా తెలుసుకోవచ్చు అన్నారు. సాయంత్రం ప్రత్యేకంగా ప్రవక్త మహమ్మద్ పవిత్ర కేశాన్ని భక్తుల దర్శనార్థం ప్రదర్శించారు. ఈ సందర్భంగా అనేక మంది భక్తులు పాల్గొని దీవెనలు పొందారు. ఈ కార్యక్రమంలో ముస్లిమ్స్ మత పెద్దలు, ముస్లిం యువకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీనివాస విద్యానికేతన్ పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల స్థానిక శ్రీ శ్రీనివాస విద్యానికేతన్ పాఠశాల నందు ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజును పురస్కరించుకొని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ శ్రీనివాసులు ప్రధానోపాధ్యాయులు సుమ ఉపాధ్యాయులు విద్యార్థులకు గురువుల గొప్పదనాన్ని గురించి, గురువు బాధ్యతలను వారు దేశ ఉన్నతికి భవిష్యత్తుకు చేస్తున్న సేవలను గురించి గొప్పగా కీర్తించడం గురించి తెలిపారు. అనంతరం ఉపాధ్యాయుల దినోత్సవం పురస్కరించుకొని శ్రీ శ్రీనివాస విద్యానికేతన్ పాఠశాలలో గతంలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించిన వీణ, శివ కుమార్, మృత్యుంజయ పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయ బృందం వీరికి ఘనంగా సన్మానించారు. పాఠశాలలో ఉపాధ్యాయ బృందానికి ఆటలు పోటీలు నిర్వహించి, పోటీలలో గెలుపొందిన వారికి పాఠశాల యాజమాన్యం బహుమతులను అందించింది. సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థిని విద్యార్థులు ఎంతో చక్కగా పాల్గొని మన సంస్కృతి గొప్పదనాన్ని గురువులను కీర్తిస్తూ చేసిన నృత్య ప్రదర్శనలు విద్యార్థలకు, విద్యార్థులకు తల్లిదండ్రులకు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థిని, విద్యార్థులు, తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుత ఐక్యతకు ప్రతీకగా ఈద్ మిలాద్-ఉన్- నబీ వేడుకలు

**భారీగా జిల్లా కేంద్రానికి తరలివచ్చిన ముస్లిం సోదరులు**

**ప్రపంచ శాంతి కోసం జుమా ప్రార్థనలు**

**అడుగడుగునా శీతల పానీయ కేంద్రాలు**

**పలుచోట్ల అన్నదాన కేంద్రాలు**



సింగనమల పిసీ ఇంచార్జ్, మేజర్ న్యూస్: బుక్కరాయసముద్రం మండల కేంద్రం నుండి శుక్రవారం "ఈద్ మిలాద్ ఉన్ నబీ"సందర్భంగా ముస్లిం సోదరులు శాంతియుత ర్యాలీ ని నిర్వహించారు.ప్రభుత్వ ఖాజీ హాఫీజ్ జాహిద్ హుస్సేన్ షా ఖాద్రి సాహెబ్ మాట్లాడుతూ సర్వ సృష్టికర్త అయిన అల్లాహ్ మానవ మార్గదర్శకం కోసం పంపిన ఒక లక్ష 24 వేలమంది ప్రవక్తలలో చిట్టి చివరి ప్రవక్త ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వసల్లం)జన్మదినాన్ని "ఈద్ మిలాద్ ఉన్ నబీ" అంటారని,ఇది ఇస్లామిక్ క్యాలెండర్‌లోని రబీ-ఉల్-అవ్వల్ అనే మూడవ నెలలో వస్తుందని తెలిపారు.ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు ప్రవక్త పుట్టినరోజును గుర్తు చేసుకొని, ఆయన బోధనలను స్మరించుకుంటూ శాంతియుత ర్యాలీ, వ్యాధిగ్రస్తులకు పళ్ళు ఫలహారాల వితరణ, బాటసారులకు త్రాగునీరు, అన్నదానం నిర్వహించడం తదితర స్నేహపూర్వక ఐక్యతకు నిదర్శనంగా జరుపుకునే ఒక పవిత్రమైన పండుగని పేర్కొన్నారు. కరుణ,శాంతి మరియు ఐక్యత తదితర ప్రవక్త మహమ్మద్ రసూల్ వారి బోధనలు అందరికీ ఆదర్శమని తెలిపారు. అనంతరం ప్రపంచ శాంతి కోసం జుమా ప్రార్ధనలను నిర్వహించారు.ఈ సందర్భంగా బాటసారులకు అనేకచోట్ల ముస్లిం సోదరులు కుల,మతాలకు పార్టీలకు అతీతంగా శీతల పానీయాలు, అన్నదానం నిర్వహించారు.

# మీ సేవా కేంద్రాల్లో నిలువు దోపిడీ

▸▸ మొదటి పేజీ తరువాయి

కానీ దరఖాస్తుదారులే అధికారుల వద్దకు వేళ్లి సంతకాలు చేయించుకుంటున్నారు. కేవలం కంప్యూటర్ లో నమోదు చేసేందుకు ఇక్కడ డబ్బులు దోచుకుంటున్నారు. ఇప్పటికైన రెవిన్యూ అధికారులు ఈ దోపిడీ ని అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

**రూ. వెయ్యి ఇవ్వాల్సిందే :**

గుత్తి పట్టణం చెట్నేపల్లికి చెందిన ఒక వ్యక్తి గత వారం క్రితం జనన ధృవీకరణ పత్రంలో పేరు తప్పుల మార్పు కొరకు దరఖాస్తు చేసుకోవాడానికి అనంతపురం రోడ్డు నందు గల సురేష్ మీ సేవా కేంద్రంకు వేళ్లారు. అక్కడ నిర్వహకులు రెండు దరఖాస్తులు నమోదు చేసేందుకు ఒక్కొక్క దరఖాస్తు రూ.500లు అంటే రెండు దరఖాస్తులకు రూ.1000లు తీసుకున్నారు అదేమి అని అడిగితే తెలిసిన వారికి ఈ రూసుము వేరే వారికి రూ.1500లు తీసుకుంటామని బహిరంగంగా తేల్చి చేపుతున్నారు. కానీ తీసుకున్న వాటికి రుసుము బిల్లు కూడా ఇవ్వడం లేదు. సంబందించిన సెంటర్ లో ప్రతి దరఖాస్తుకు భారీగా దండుకుంటున్నట్లు అరోపణలు వినిపిస్తున్నాయి.

**రెవిన్యూ అధికారులు పట్టించుకోరా..? :**

అనంతపురం రోడ్డు మీ సేవా కేంద్రంలో అధిక వసూళ్లు చేస్తున్నారని రెవెన్యూ అధికారులు కు దృష్టికి తీసుకెళ్లిన ఎటువంటి చర్యలు చేపట్టలేక పోతున్నారు. కనీసం మీ సేవ కేంద్రాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించిన దాఖలాలు లేవు. ప్రజలు ఫిర్యాదు చేసిన నిర్వహకులపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంపై ఆంతర్యం ఏమని అరోపిస్తున్నారు.





# గ్రామాల్లో పారిశుద్ధ్యం అధ్వానం... ప్రజలను పీడిస్తున్న వైరల్ జ్వరాలు

**అపరిశుభ్రతకు నిలయాలుగా కాలనీలు**

**నదులను తలపిస్తున్న మురుగునీటి ప్రవాహాలు**

**అధికారులు పాగింగ్ పనులు గాలికి వదిలేశారు**

**శుభ్రతకు నోచుకోని తాగునీటి ట్యాంకులు**

ఉరవకొండ, మేజర్ న్యూస్ : మండల వ్యాప్తంగా గ్రామాల్లో పారిశుద్ధ్యం అధ్వానంగా తయారయింది. ఫలితంగా ప్రతి చోట స్వచ్ఛత లోపిస్తోంది. ప్రధానంగా మండలంలోని రాకెట్ల, ఆమిద్యాల, మోపిడి, నింబగల్లు, షేక్షాన్పిపల్లి, నేరమెట్ల తదితర గ్రామాల్లో వాతావరణ మార్పులతో పాటు తాగునీరు కలుషితంతో మలేరియా, టైఫాయిడ్, డెంగీ, అతిసారా తదితర సీజనల్ వ్యాధులు ప్రజలను పీడిస్తున్నాయి. ఈ నేపథ్యంలో వ్యాధులు ప్రబలకుండా ఎలాంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలో అన్న అవగాహన ప్రజల్లో కరువైంది. గ్రామాల్లోని పలు కాలనీలో రహదారుల వెంబడి మురుగు పారడంతో దుర్గంధం వెదజల్లుతోంది. దీనికి తోడు ఇటీవల కురిసిన వర్షాలకు ఎక్కడికక్కడ వర్షపు నీరు నిలిచిపోయి అపరిశుభ్రత నెలకొని దోమల వ్యాప్తి చెందుతున్నాయి. గ్రామాల్లో పారిశుధ్యం గురించి పట్టించుకునే నాథుడు కరువవడంతో దుర్గంధం నడుమ ప్రజలు సహవాసం చేస్తున్నారు. పంచాయితీ అధికారులు పాగింగ్ పనులు గాలికి వదిలేశారు. దోమల వ్యాప్తి నివారణకు పాగింగ్ వంటి చర్యలు చేపట్టకపోవడంతో రాత్రిపూట కంటిమీద కునుకు కరువైందని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. ప్రధాన రహదారుల్లో వర్షపు నీటికి వృధా నీరు తోడై నడక సాగించలేనంతగా గ్రామాల్లో దుర్భర పరిస్థితులు నెలకొన్నాయి. సంబంధిత అధికారులు పారిశుద్ధ్యం పై దృష్టి సారించి వర్షపు నీటి నిల్వలు లేకుండా అవసరమైన మరమ్మత్తు పనులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. గ్రామాల్లోని పలు కాలనీల్లో మురుగునీటి ప్రవాహాలు రహదారుల వెంబడి ప్రవహిస్తూ నదులను తలపిస్తున్నాయి. మురుగునీరు సక్రమంగా పారేందుకు అవసరమైన కాలువ నిర్మాణాలు చేపట్టకపోవడంతో కాలనీల వెంబడి కంపు పేరుకుపోయి భరించలేనంత దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో దోమల వ్యాప్తి పెరిగి విష జ్వరాలు ఎక్కడ ప్రభలు తాయోనన్న భయాందోళనలు గ్రామస్తులు వ్యక్తం చేస్తున్నారు . కనీసం మురికి నీటి నిల్వల వద్ద క్రిమిసంహారిక మందులు పిచికారి చేయడం, తడి ప్రాంతాల్లో పొడి సున్నం చల్లడం లాంటి పనులు కూడా సంబంధిత అధికారులు చేయడం లేదన్న విమర్శలు లేకపోలేదు. ఇప్పటికైనా మురుగు కాలువలను, మంచినీటి ట్యాంకులను పూర్తిస్థాయిలో శుభ్రం చేసి వైరల్ జ్వరాల నుంచి కాపాడాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు.

# కడుపు నొప్పి తాళలేక వన్నూరు స్వామి ఆత్మహత్య



బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని వేపులపర్తి గ్రామ సమీపంలో చాకలి వన్నూరు స్వామి(50) అనే వ్యక్తి ఈ నెల మూడవ తేదీన ఎలకల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినాడు. మృతుని వివరాలు ఇలా ఉన్నాయి. రాయదుర్గం పట్టణం కోటవీధిలో నివాసమున్న చాకలి వన్నూర్ స్వామి వేపులపర్తి వేదవతి హగిరి దగ్గర ప్రతిదినం తన కుల వృత్తి అయినటువంటి బట్టలు పిండడానికి వస్తుండేవాడు. మూడో తేదీ బుధవారం కడుపునొప్పి ఎక్కువ కావడంతో ఎలకల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మెరుగైన వైద్యం కోసం, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి లో చికిత్స పొందుతూ శుక్రవారం మరణించినట్లు ఎస్సై నరేంద్ర కుమార్ తెలిపారు. మృతికి పలు కారణాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేంద్ర కుమార్ తెలిపారు.

# కంబదూరు మండల స్థాయి వైసీపీ అనుబంధ సంఘాల అధ్యక్షులుగా 6మంది ఎన్నిక



కంబదూరు, మేజర్ న్యూస్ : వైఎస్ఆర్సిపిలో కష్టపడిన వారికి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని కళ్యాణదుర్గం సమన్వయకర్త మాజీ ఎంపీ తలారి రంగయ్య అన్నారు. పార్టీ ఆదేశాల మేరకు బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కంబదూరు మండల టౌన్ అనుబంధ సంఘాల విభాగాల అధ్యక్షులు నియామకం చేపట్టినట్టు పేర్కొన్నారు. ఆ పార్టీ పబ్లిసిటీ వింగ్ అధ్యక్షులుగా పాలడుగు అనిల్ కుమార్ ఆర్టిఐ వింగ్ అధ్యక్షుడిగా ఎస్ ఫయాజ్ బూత్ కమిటీ వింగ్ అధ్యక్షులుగా గాజుల నాగరాజు మేధావుల ఫోరం అధ్యక్షుడిగా ఎస్ మాబు సాబ్ దివ్యాంగుల అధ్యక్షులుగా ఎం వంశీని నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు మేరకు వచ్చినట్లు తెలిపారు. ఎన్నికైన వారు పార్టీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి, సమన్వయకర్త డాక్టర్ రంగయ్య, రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ కృష్ణదేవరాయ ఉద్యాన కళాశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : అనంతపురం శ్రీ కృష్ణ దేవరాయ ఉద్యాన కళాశాలలో అసోసియేట్ డీన్ గా పనిచేస్తున్న డాక్టర్. ఎన్. నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి ని పురస్కరించుకొని టీచర్స్ డే ను బి. ఎస్సి హార్టికల్చర్ రెండవ, మూడవ సంవత్సరము చదువుతున్న విద్యార్థిని,విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. కళాశాల అసోసియేట్ డీన్, బోధన సిబ్బంది ఉపాధ్యాయ దినోత్సవం గురించి మాట్లాడుతూ.. వ్యక్తి ఎదగడానికైనా వారి ఉన్నతిలో గురువుదే ప్రత్యేక స్థానం. మంచి ఉపాధ్యాయుడు జ్ఞానాన్ని అందించడంతో పాటు తన విద్యార్థి వ్యక్తిత్వాన్ని కూడా అభివృద్ధి చేస్తాడు. అతనికి సరైన మార్గనిర్దేశం చేస్తాడు. గురువు పట్ల హృదయంలో దాగి ఉన్న గౌరవాన్ని, ప్రేమను వ్యక్తీకరించడానికి మనదేశంలో ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5 న ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించుకుంటారన్నారు. ఈ ప్రత్యేకమైన రోజున భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మించారు. అప్పటి నుండి ఈ రోజును భారతదేశంలో ఉపాధ్యాయులకు గౌరవ సూచకంగా నిర్వహించుకోవడం




ఆనాయితీ గా వస్తోందని, విద్యార్థిని విద్యార్థులకి ఆయన తెలియజేశారు. కార్యక్రమం అనంతరం కేక్ కటింగ్ చేసి విద్యార్థిని విద్యార్థులకు కేక్ ను అందజేశారు. విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులందరికి రకరకాల ఆటల పోటీలు నిర్వహించారు. ఇందులో ముఖ్యంగా బెలున్ ఆట, మ్యూజికల్ చైర్స్, లెమన్ స్పూన్, క్రికెట్ మొదలైన ఆటలు నిర్వహించడం జరిగింది. ఈ పోటా పోటీ కార్యక్రమంలో గెలిచిన వారందరికీ విద్యార్థిని విద్యార్థులు బహుమతులు కొనుగోలు చేసి కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. ఎన్. నారాయణ రెడ్డి, డాక్టర్. ఎన్. శివానంద చేతుల మీదుగా బోధన, బోధనేతర సిబ్బందికి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది తో పాటుగా విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రేమించడం నేరమా?

▸▸ మొదటి పేజీ తరువాయి

లావణ్య నెలతప్పింది. అఖిలాష్ ని అడగడంతో గర్భతీసివేయాలని, ఒకరినొకరు సంభాషించు కుని అనంతపురం నగరంలోని రైల్వే స్టేషన్ సమీపంలోని సీఎం ఎన్, ఆసుపత్రిలో ఆగస్టు 29న లావణ్య అడ్మిట్ అయింది. తల్లిదండ్రులు ఎవరూ లేరు లావణ్య వెళ్లి అబార్షన్ చేయాలని కోరగా సీఎం ఎన్,ఆసుపత్రి యజమాని రామకృష్ణ నాయక్, వైద్యుడు అందుబాటులో లేకపోయాడో లేక వేరే ఏదైనా కారణమో తెలియదు కానీ తాను ఓటి అసిస్టెంట్ అయినప్పటికీ అబార్షన్ తానే చేశాడు అబార్షన్ వికటించడంతో. తీవ్ర రక్తస్రావం అయింది. హుటాహుటిన కర్నూలుకు తీసుకెళ్లగా మార్గమధ్యంలో లావణ్య చనిపోయింది కర్నూలు వైద్యులు గుత్తి పోలీసులకు సమాచారం అందించగా గుత్తి సీఐ వెంకటేశ్వర్లు ఈ కేసును పరిశీలించి పూర్తిస్థాయిలో విచారణ చేశారు. విషాదం ఏంటంటే ఇప్పటికి లావణ్య తల్లిదండ్రులకు లావణ్య చనిపోయిన విషయం కూడా తెలియదు లావణ్య తల్లిదండ్రులకు సమాచారం అందించి పోస్టుమార్టం నిర్వహించి లావణ్యను వారి తల్లిదండ్రులకు అప్పచెప్పారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన సిఐ వెంకటేశ్వర్లు ఎస్ఐ సురేష్ హైదరాబాదులో ఉన్న అఖిలాషను అరెస్టు చేశారు. లోతుగా దర్యాప్తు చేపట్టారు అబార్షన్ బట్టబయలు కావడంతో అనంతపురం నగరంలోని సీఎం ఆసుపత్రి యాజమాన్యం రామకృష్ణ నాయక్ పై కేసు నమోదు చేశారు. పూర్తిస్థాయిలో విచారణ చేస్తున్నారు. ప్రేమించి పెళ్లి చేసుకుని బంగారు భవిష్యత్తు కోసం ఎదురుచూసిన లావణ్య తన బంగారు భవిష్యత్తును పోగొట్టుకోవడం పై తల్లిదండ్రులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## పట్టణంలో మిలాద్ ఉన్ నబి పర్వదిన వేడుకలు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : మహమ్మద్ ప్రవక్త బోధనలు సర్వ మానవాళికి అనుసరణీయమని ముస్లిం మత పెద్దలు అన్నారు. శుక్రవారం పట్టణంలో మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు అయిన మీలాద్ ఉన్ నబి పర్వదిన వేడుకలను మత పెద్దలు ముస్లిం శ్రేణులతో కలిసి వేడుకగా నిర్వహించారు. ఈ వేడుకలకు తెదేపా సీనియర్ నాయకులు ప్యారం కేశవానంద, విశ్రాంత సర్కిల్ ఇన్స్పెక్టర్ సయ్యద్ చిన్న గౌస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్యారం కేశవానంద సయ్యద్ చిన్న గౌస్ తో కలిసి పవిత్ర జెండాకు పూలమాలను సమర్పించి అల్లా దీవెనలు తీసుకున్నారు. అనంతరం ముస్లిం సోదరులకు మీలాద్ ఉన్ నబి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. మత పెద్దలు మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త దాతృత్వం, కరుణ, ధార్మిక చింతన, సర్వ మానవాళి ఐక్యమత్యాన్ని ఆకాంక్షించాలని తెలిపారు. మానవాళిని ధర్మ మార్గంలో, సత్యమార్గంలో నడుచుకునేలా ప్రవక్త ప్రబోధించారన్నారు. ముస్లింలు మహమ్మద్ ప్రవక్త ఉద్దేశాన్ని అనుసరిస్తూ అల్లాహ్ మార్గంలో నడవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ముస్లిం నేతలు ఉరవకొండ సీఐ మహానంది, ఎస్సై జనార్ధన్ నాయుడును పూలమాలలతో సత్కరించారు. మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని ముస్లింలు పవిత్ర జెండాతో పట్టణ పురవీధుల వెంబడి భారీ ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమంలో తెదేపా మైనార్టీ విభాగం నాయకులు చాబాల అల్లా బకాష్, రహంతుల్లా, తాజుద్దీన్, బేల్దారి భాష, వరప్రసాద్, వార్డు సభ్యులు రామాంజనేయులు, ఆటో శీన తదితరులు పాల్గొన్నారు.

## రాయుడు, అధైర్యపడొద్దు అండగా ఉంటాం

### మాజీ ఎంపీ చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందజేత



కుందుర్పి, మేజర్ న్యూస్ : రాయుడు అధైర్య పడొద్దు మీ కుటుంబానికి అండగా ఉంటామంటూ కళ్యాణదుర్గం వైసీపీ సమన్వయకర్త తలారి రంగయ్య భరోసా ఇచ్చారు. మండల పరిధిలోని ఎర్రగుంట గ్రామంలో వైసీపీ కార్యకర్త, జగన్ అన్న సైనికుడు హనుమంతరాయుడు గత కొంత కాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న సంగతి తెలిసింది. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన హనుమంతరాయుడు క్యాన్సర్ వ్యాధితో మంచం పట్టడంతో కుటుంబ పోషణ కష్టంగా మారిందంటూ సోషల్ మీడియాలో వార్త చక్కర్లు కొట్టినసంగతి తెలిసిందే. ఆర్థికంగా వెనుకబడిన ఈపేద కుటుంబానికి అనేకమంది మానవ హృదయంతో వివిధ రూపాలలో సహాయం అందించారు. వైయస్సార్ సోషల్ మీడియా ద్వారా సేకరించిన ఆర్థిక సాయం మరియు రంగయ్య ఆర్థిక సాయాన్ని మొత్తం కలిపి శుక్రవారం సాయంత్రం హనుమంతరాయుడు కుటుంబానికి అందించారు. వైసీపీ పార్టీ మీకు, మీ కుటుంబానికి అన్ని రకాల అండగా ఉంటుందని ఎలాంటి దిగులు పడకుండా పిల్లల్ని బాగా చదివించుకుంటూ, ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలని హనుమంతరాయుడు కుటుంబానిక వైసీపీ నాయకులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కుందుర్పి, శెట్టూరు, బ్రహ్మసముద్రం కళ్యాణదుర్గం రూరల్ వైసిపి మండల కన్వీనర్లు హనుమంతరాయుడు, ఎమ్మెస్ రాయుడు, పగలబండ చంద్రశేఖర్, గోళ్ళసూరితో పాటు వైసీపీ నాయకులు చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో అనేక మంది వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం నుంచి కిందపడి వ్యక్తి మృతి



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలో నర్సాపురం గ్రామానికి చెందిన వెంకటేష్ (58) ద్విచక్రం వాహనంపై పోతే కిందకు జారి పడి మృతి చెందిన సంఘటన శుక్రవారం నరసాపురం గ్రామంలో చోటు చేసుకుంది. నరసాపురం గ్రామానికి చెందిన వెంకటేశులు అనారోగ్య సమస్యలతో మారుతి అనే వ్యక్తి ద్విచక్ర వాహనంలో సొంత ఊరు నుంచి కళ్యాణదుర్గం ఆసుపత్రికి చూపించుకోవడానికి పోతుండగా ప్రమాదవశాత్తు మార్గమధ్యంలో కళ్ళు తిరిగి కిందికి పడుకోవడంతో ఆసుపత్రికి తరలించగా, డాక్టర్ పరిశీలించి అప్పటికే మృతి చెందాడని తెలిపారు. అనంతరం పోస్టుమార్టం నిర్వహించారు. మృతుని కుమారుడు మంజునాథ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శివ తెలిపారు. మృతునికి భార్య రాధమ్మ కొడుకు కూతురు ఉన్నారు.

## 7న పెన్నహోబిలం ఆలయం మూసివేత



ఉరవకొండ, మేజర్ న్యూస్ : మండలంలోని పెన్నోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయాన్ని ఈ నెల 7న చంద్రగ్రహణాన్ని పురస్కరించుకొని మధ్యాహ్నం నుంచి మరుసటి రోజు ఉదయం వరకు మూసివేయనున్నట్లు ఆలయ ఈవో తిరుమలరెడ్డి శుక్రవారం తెలిపారు. సోమవారం వేకువ జామునే ఆలయ సంప్రోక్షణ నిర్వహించి యధావిధిగా భక్తులకు స్వామివారి దర్శన భాగ్యాన్ని కల్పిస్తామని తెలిపారు.

## జిల్లా ఉత్తమ ఉప విద్యా శాఖ అధికారిగా అవార్డు అందుకున్న మల్లారెడ్డి



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప మండల ఎంఈఓ 1, మరియు జిల్లా ఉపవిద్యా శాఖ అధికారిగా మల్లారెడ్డి జిల్లా కేంద్రంలో ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా అవార్డు అందుకోవడం జరిగింది. అవార్డును స్థానిక ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, జిల్లా పరిషత్ చైర్మన్ బోయగిరిజమ్మ వారి చేతుల మీదుగా మల్లారెడ్డి కి సన్మానించి అవార్డును ఇవ్వడం జరిగింది. బెలుగుప్ప ఎంఈఓ మల్లారెడ్డి కి ఉత్తమ అవార్డు రావడంతో బెలుగుప్ప మండల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, నాయకులు, ప్రజలు శుభాకాంక్షలు తెలియజేశారు.

## చెరువులో పడి బాలుడు మృతి



రాయదుర్గం, మేజర్ న్యూస్: మండలంలోని ఆయతపల్లి గ్రామంలో విషాదం నెలకొంది. అమ్మమ్మ ఇంట్లో ఉంటూ స్థానిక ప్రభుత్వ పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న మానేష్ (9) శుక్రవారం పాఠశాలకు సెలవు కావడంతో స్నేహితుడితో కలిసి చెరువు వద్దకు వెళ్లాడు. అక్కడ ప్రమాదవశాత్తు నీటిలో పడ్డాడు. గమనించిన గ్రామస్తులు బాలుడిని బయటకు తీసి రాయదుర్గం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అప్పటికే బాలుడు మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. బాలుడి మృతితో కుటుంబసభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. సరదాకోసం వెళ్లి ప్రాణాలు పోగొట్టుకున్నాడని గ్రామస్తులు బాధాతప్తహృదయంతో తెలిపారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత అనంతనేని వెంకటేష్



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా కలెక్టర్, వినోద్ కుమార్, ఎమ్మెల్యే, దగ్గుపాటి, జడ్పీ చైర్మన్ బోయగిరిజమ్మ , ఎస్ ఎస్ ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ శైలజ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించడం జరిగినది. ఈ సమావేశంలో పాలవాయి ప్రధానోపాధ్యాయులు అనంతనేని వెంకటేష్ ను జిల్లా ఉత్తమ ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక అయినందుకు జిల్లా అధికారుల చేత శుక్రవారం సన్మానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాఘవేందర్, సనత్ శ్రీధర్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

### తాగునీటి సమస్య పరిష్కరించిన ఈశ్వర్



గుత్తి, మేజర్ న్యూస్ : గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని గుత్తి పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని ఉబిచేర్ల గ్రామం దళిత వాడలో ఏర్పాటు చేసిన తాగునీటి కొళాయిలను గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ ప్రారంభించారు. గత ఐదు సంవత్సరాలుగా దళిత వాడలో తాగునీరు లేక కాలనీలో వాసులు ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న గుమ్మనూరు ఈశ్వర్ రూ.4లక్షల వ్యయంతో పైపులైన్ ఏర్పాటు చేసి కాలనీలో కొళాయిలు ఏర్పాటు చేసి తాగునీటి సమస్యను పరిష్కారించారు. తాగునీరు తేచ్చినందుకు కాలనీ వాసులు ఎమ్మెల్యే జయరాం, ఈశ్వర్ కు ఋణపడి ఉంటామన్నారు. ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి ప్రజా సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. టీడీపీ ప్రభుత్వంతోనే ప్రజల సంక్షేమం అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి నెరవేస్తువస్తున్నారని వివరించారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో కష్టపడి టీడీపీ జెండాను ఎగరవేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మార్కెట్ యార్డు చైర్మన్ సూర్య ప్రతాప్, అసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ చికెన్ శీనా, రమేష్, కన్వీనర్ బర్ధివలి రాజా, సర్పంచ్ చిదంబరి, రామయ్య, రంగడుతో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బెలుగుప్ప మండలంలో 12మంది ఉత్తమ ఉపాధ్యాయులు ఎంపిక

### జిల్లా కేంద్రంలో అవార్డు అందుకున్న ఉత్తమ ఉపాధ్యాయులు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయ వృత్తిలో విద్యార్థులకు మంచి బోధన, ఉత్తమ సేవలను గుర్తించి, ప్రభుత్వం ప్రతి ఏటా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అదే రోజున రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులను అందిస్తుంది. అందులో భాగంగా ఈ ఏడాది బెలుగుప్ప మండలంలో వివిధ పాఠశాల పనిచేస్తున్న 12 మంది ఉపాధ్యాయులకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లకు ఎంపికైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారులు పేర్కొన్నారు. యలగల వంక జడ్పీ పి హెచ్ ఎస్ పనిచేస్తున్న ఉపాధ్యాయులు శ్రీనివాసులు, అదే పాఠశాల పిఎస్ ఉపాధ్యాయులు సూరిబాబు,ఆంగ్ల ఉపాధ్యాయులు రఘురామ్, నరసాపురం గొల్లల దొడ్డి పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు రాధా, కోనంపల్లి పాఠశాల పనిచేస్తున్న ఉపాధ్యాయులు నజీర్ భాష, గుండ్లపల్లి పాఠశాల పనిచేస్తున్న ఉపాధ్యాయులు వి మారెన్న, దుద్దేకుంట పాఠశాల పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు సరస్వతి, దుద్దేకుంట ఎస్సీ కాలనీ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు శ్రీదేవి, హనిమి రెడ్డిపల్లి పాఠశాల పనిచేస్తున్న ఉపాధ్యాయులు అర్జున్, రామసాగరం హైస్కూల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు తులసినాయక్, అదే పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న సోమశేఖర్, అంకంపల్లి పాఠశాలలో పనిచేస్తున్న యు కోటప్ప జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. వీరిని జిల్లా కేంద్రంలో అనంతపురంలో జరిగిన జిల్లా స్థాయి ఉపాధ్యాయ దినోత్సవంలో అవార్డులను అందుకున్నారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు ఎంపికైన ఉపాధ్యాయులను గుత్తి డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ మల్లారెడ్డి, ఎమ్ఈఓ హరి కృష్ణ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అభినందనలు తెలిపారు.

## మిలాద్ ఉన్ నబి శుభాకాంక్షలు తెలిపిన గుమ్మనూరు ఈశ్వర్



**పామిడి, మేజర్ న్యూస్ :** మండలంలో శుక్రవారం మిలాద్ ఉన్ నబి పర్వదినాన్ని పురస్కరించుకొని పామిడి పట్టణ ముస్లిం సోదరుల ఆహ్వానం మేరకు గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు యువ నేత పామిడి మరియు గుత్తి ఇన్చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ పామిడి షాదీ ఖానా వద్ద గల మసీదు నందు ప్రత్యేక చదివింపులకు కార్యక్రమంలో పాల్గొని ముస్లిం సోదర సోదరీమణులకు మిలాద్ ఉన్ నబి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మరయు జిల్లా, గుంతకల్లు నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్నటువంటి నా ముస్లిం సోదర సోదరీమణులు అందరూ చల్లగా ఉండాలని తెలియజేస్తూ మిలాద్ ఉన్ నబి పండుగ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పామిడి పట్టణ మరియు మండల కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు ముస్లిం సోదర సోదరీమణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





### చిత్రావతి నదిలోకి వస్తున్న మురికి

## నీటి ప్రవాహాన్ని ఆపలేరా..?

### పరివాహక ప్రాంతాన్ని పరిశీలించిన బిజెపి నేతలు..

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి పట్టణ సమీపంలోని చిత్రావతి నదిలోకి ప్రవహిస్తున్న మురికి నీటి ప్రవాహాన్ని ఆపలేరా అని బిజెపి నాయకులు ప్రశ్నించారు. శుక్రవారం పుట్టపర్తి మున్సిపాలిటీకి చెందిన బిజెపి నాయకులు కొండమ రాజు, జ్యోతి ప్రసాద్, హరికృష్ణ, కళ్యాణ్ తదితరులు చిత్రావతి నది పరిసర ప్రాంతాలను పరిశీలించారు. చిత్రావతి నది పరిసర ప్రాంతాలు చెత్తాచెదారంతో నిండిపోయి దుర్వాసన వెదజల్లుతున్నప్పటికీ అధికారులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. శ్రీ సత్య సాయి బాబా శత జయంతి వేడుకలు మరో రెండు నెలలు మాత్రమే ఉండగా పట్టణ సమీపంలోని నదీ పరివాహక ప్రాంతంలో చెత్తకుప్పలు పేరుకుపోయాయని, వాటి నుంచి వచ్చే దుర్వాసన భరించలేక భక్తులతో పాటు పట్టణవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. మున్సిపల్ లేదా ఇరిగేషన్ అధికారులు నదీ పరివాహక ప్రాంతాన్ని శుభ్రం చేయాలనే ఆలోచన కూడా చేయకపోవడంపై బీజేపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. భక్తులు ఎంతో పవిత్రంగా భావించే చిత్రావతి నదిలోకి మురికి నీరు ఎత్తేచ్చగా ప్రవహిస్తోందని, నదిలోకి మురికి నీరు కలవకుండా అరికట్టడంలో అధికారులు విఫలం అయ్యారన్నారు. ఈ సమస్యపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎలాంటి ఫలితం లభించడం లేదన్నారు. ఇటీవల దాదాపు 25 లక్షల రూపాయలతో నిర్మించిన హారతి ఘాట్ పూర్తిగా చెత్తా చెదారంతో నిండిపోయిందని, భక్తులు నదిలోకి వెళ్లడానికి తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారన్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి చిత్రావతి నది పరివాహక ప్రాంతంలో పరిశుభ్రత చేపట్టాలని, లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించడం జరుగుతుందన్నారు.






## గురువులకు పాదాభివందనం చేసిన ఎమ్మెల్యే సురేంద్ర బాబు

▸▸ మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా ప్రజా వేదికలో ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ.. విద్యాబుద్ధులు చెప్పే గురువును ప్రతి పౌరుడు గౌరవాన్ని ఇవ్వాలన్నారు. మనదేశంలో గురువులు సంతోషంగా ఉన్నప్పుడే విద్యార్థులకు మంచి బోధన, విద్యార్థుల తల్లిదండ్రులకు అరుదైన గౌరవం, ప్రభుత్వాలకు మంచి పేరు వస్తుందని ఎమ్మెల్యే సురేంద్రబాబు అన్నారు. గత వైసిపి ప్రభుత్వం ఉపాధ్యాయులను చర్చకు పిలిపించి కనీసం గౌరవ వేతనం, పి ఆర్ సి, డిఎ లు, కూడా ఇవ్వకుండా ఉపాధ్యాయులను 7 వైసీపీ ప్రభుత్వం మోసం చేసిందని మండిపడ్డారు. ఉపాధ్యాయుల హక్కుల కోసం పోరాటం చేస్తుంటే పోలీసులను పెట్టి లాఠీలతో ఉపాధ్యాయులను కొట్టించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి దక్కిందన్నారు. గురువులకు ఉపాధ్యాయులకు న్యాయబద్ధంగా రావాల్సిన పిఆర్సి డీఏలను త్వరలో అందుతాయి అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 16,000 మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయులను నియాకం చేసామన్నారు. నియోజకవర్గంలో బి టి పి ప్రాజెక్ట్ పనులు పూర్తి చేసి రైతుల కళ్ళలో ఆనందం చూడాలని అహర్నిశలు శ్రమిస్తున్నానని ఎమ్మెల్యే అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రుల సహకారంతో త్వరలో నియోజకవర్గ అభివృద్ధికి స్వీకారం చూస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సులను, విద్యార్థులకు ప్రజలకు అందుబాటులో ఉంచుతామన్నారు. విద్యార్థులకు బస్సు పాసులు ప్రతి ఒక్కరికి అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. కొంతమంది అభివృద్ధిని ఓర్వలేక వారి సోషల్ మీడియాలో నాపై, ప్రభుత్వంపై అసభ్యకర వీడియోలను పంపుతున్నారని, అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు త్వరలోనే తెస్తామన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో సొంత ఎంపీ తలారి రంగయ్యను కళ్యాణ్ దుర్గం నియోజకవర్గం రానివ్వకుండా వైసీపీ ఎమ్మెల్యే అడ్డగించిందన్నారు. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తలారి రంగయ్య తో పాటు ప్రతి పౌరుడికి స్వేచ్ఛనిచ్చామన్నారు. ఎన్నికల సమయంలో ఉపాధ్యాయులు శక్తివంచనీయ లేకుండా పని చేశారని అలాంటి గురువులను ఎప్పుడు గౌరవిస్తామన్నారు. అనంతరం పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఉపాధ్యాయులతో ఎమ్మెల్యే సురేంద్రబాబు విస్టా గోస్టిగా మాట్లాడినారు. ఎమ్మెల్యే సురేంద్రబాబును ఒక ఉపాధ్యాయుడు గురువుల దినోత్సవం సందర్భంగా రైతులకు బిటిపి నీరు ఇవ్వాలని ఎమ్మెల్యేను కోరగా, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ ప్రతి ఉదయం ప్రతి రాత్రి బీటీపి పనులు పూర్తి చేయాలని తపన నాకు ఎక్కువగా ఉన్నదని, త్వరలోనే పనులన్నీ పూర్తి చేసి రైతుల కళ్ళలో ఆనందాన్ని చూడాల న్నదే నా ఆశ అని ఉపాధ్యాయులతో ఇష్టగోష్టుగా ఎమ్మెల్యే మాట్లాడారు. అనంతరం ఎమ్మెల్యే సురేంద్ర బాబుకు గురువులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మోరేపల్లి శౌలం మల్లికార్జున, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ వైవి రమేష్, మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్, గోళ్ళ లక్ష్మీదేవి, వైస్ చైర్మన్ కోనంగి రాజశేఖర్, ఆలయ కమిటీ చైర్మన్ పద్మావతి, పట్టణ కన్వీనర్ శర్మాస్, కౌన్సిలర్ రాధిక, పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా పాఠం.. ప్రాణాలతో చెలగాటం

▸▸ మొదటి పేజీ తరువాయి

### విద్యార్థి ప్రాణం పోయినా కదలరా..?

గుంతకల్లు పట్టణంలోని గుత్తి రోడ్డులో శ్రీ అయ్యప్ప పాఠశాల ఉంది. ఆ పాఠశాలలో ఎటువంటి భవనాలు లేవు. కేవలం చుట్టూ బండలు నాటుకొని వాటిపై రేకులు వేసుకొని ప్రమాదకరంగా బండల కింద పాఠాలు చెబుతున్నారు. అంతేకాకుండా పాఠశాల పేరు కూడా కేవలం బండలకు మాత్రమే రాసి ఉంచారు. ఎప్పుడైనా పెద్ద వర్షం వచ్చిన పెద్ద గాలి వీచిన అంతే సంగతులు. గతంలో ఒక ప్రైవేట్ పాఠశాలలో బండ కింద పడి ఒక విద్యార్థిని చనిపోయిన సంఘటన కూడా జరిగింది. అన్ని తెలిసిన వారు అలాగే ఆ పాఠశాలను కొనసాగిస్తున్నారు. దాంతో పాటుగా బస్టాండు నుంచి పద్మావతి నర్సింగ్ హోమ్ కి పోయే దారిలో ఎస్టీ పీటర్స్ హై స్కూల్ ఉంది. ఆ పాఠశాల పక్కనే పాఠశాలకు సంబంధించి నూతనంగా భవనాలు నిర్మిస్తున్నారు. ఒకపక్క నిర్మాణాలు జరుగుతున్న మరోపక్క ప్రమాదకరంగా తరగతులు నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా ఆ పాఠశాల మూడు అంతస్తుల భవనం పైన ఒక పెద్ద రేకుల షెడ్డు వేసుకొని వాటి కింద కూడా తరగతులను నిర్వహిస్తున్నారు. ఈ పాఠశాలలో తక్కువగా ఫీజులు వసూలు చేస్తున్నట్లు ఫీజుల పట్టికను అతికించి విద్యార్థుల నుంచి అధికంగా వసూలు చేస్తూ అధికారుల కళ్ళు కప్పుతున్నారు.

అదేవిధంగా ధర్మవరం రైల్వే గేట్ కు కొద్ది దూరంలోనే వైట్ రోజ్ పాఠశాల ఉంది. ఆ పాఠశాలలో కేవలం ఎనిమిదవ తరగతి వరకు మాత్రమే అనుమతి ఉంది అయినా వారు పదవ తరగతి వరకు నిర్వహిస్తున్నట్లు సమాచారం. అంతేకాకుండా ఆ పాఠశాల రోడ్డుకు ఆనుకొని ఉంది. ఆ రోడ్డులో నిత్యం ఎన్నో వాహనాలు తిరుగుతూ ఉంటాయి. ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరిది




బాధ్యత. అంతేకాకుండా పాఠశాల భవనం ఏదో ఒక పాడుబడ్డ బంగ్లాలా ఉంటుంది. విద్యార్థులు లోపలికి పోవడానికి బయటకు రావడానికి చిన్న గేటు మాత్రమే ఉంది. ఏదైనా ప్రమాదం జరిగితే అంతే సంగతులు. ఈ పాఠశాలల్లో కొన్నింటికి ఆటస్థలం కూడా లేదు. సరైన అనుమతులు లేకుండా సరైన సౌకర్యాలు లేకుండా వీటిని నడుపుతున్న కూడా వీటిపై సంబంధిత అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో వీరు ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారు.

### యాజమాన్యంను పిలిపించి చెబుతాం

**మస్తాన్ రావు, ఎంఈఓ, గుంతకల్లు**

నిబంధనలు పాటించని ప్రైవేటు పాఠశాల యాజమాన్యంను కార్యాలయంకు పిలిపించి నిబంధనలు తప్పకుండా పాటించాలని వారికి తెలియజేస్తాం. పాటించని వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

# హిందూ రుద్రభూమి భవన నిర్మాణం ప్రారంభం

## - తోగటవీర క్షత్రియ కమిటీ సభ్యులు



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణంలోని స్థానిక ముదిరెడ్డిపల్లిలో తొగట వీర క్షత్రియ కుల సంఘం ఆధ్వర్యంలో రుద్రభూమి భవన నిర్మాణం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అఖిలభారత తొగట వీర క్షత్రియ కుల గురువు శ్రీ దివ్యజ్ఞానా నంద స్వామి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముది రెడ్డిపల్లిలో తొగటవీర క్షత్రియుల కోసం రుద్రభూమి భవనం ఏర్పాటు వల్ల తమ కుటుంబీకులు మరణించినప్పుడు పలు పూజా కార్యక్రమాలు చేసేందుకు వీలుగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక తోగట వీర క్షత్రియ సంఘం అధ్యక్షులు సురువు రామాంజనేయులు, చౌడేశ్వరి దేవి ఆలయ ధర్మకర్త బండారు బాలాజీ, కౌన్సిలర్ మద్దన జయరాములు, పల్లా లక్ష్మి కుమార్ స్వామి, శ్రీధర్ బాబు, డి ఏ నాగరాజు, జిఎంసి రవి శేఖర్, మంచాల నరసింహులు అదేవిధంగా ముదిరెడ్డిపల్లి వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. స్వామివారి ఆశీస్సులు అనంతరం తీర్థప్రసాద అన్నదాన వితరణ చేశారు.

# మిలాద్ - ఉన్- నబీ సందర్భంగా రక్తదాన శిబిరం



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : మిలాద్ - ఉన్ - నబీ మొహమ్మద్ ప్రవక్త సొల్లల్లాహు అలైహి వసొల్లం జన్మదినం సందర్భంగా హిందూ, ముస్లిం సామాజిక సేవకులు సంయుక్తంగా రక్త దాన కార్యక్రమం నిర్వహి%శీ%చారు. అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ మానవతా రక్త దాన సంఘం జాతీయ అధ్యక్షుడు ఉమర్ ఫారూఖ్ ఖాన్ ఆధ్వర్యంలో గైనకాలజిస్ట్ డాక్టర్ బాబూ బుడేన్ అధ్యక్షతన సామాజిక సేవకుడు శావలీ సౌజన్యంతో కుల మతాలకు అతీతంగా రక్తదానంలో పాల్గొన్నారు. ప్రభుత్వ వైద్యశాల బ్లడ్ బ్యాంక్ (రక్తనిధి)లో జరిగిన ఈ కార్యక్రమంలో రక్తదానం అనంతరం సామాజిక సేవకులకు పురస్కారాలు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా న్యాయవాది సామాజిక సేవకుడు ఇందాద్, అబ్దుస్సలామ్, మాజీ కౌన్సిలర్ జహీర్, బాబా ఫక్రుద్దీన్, పల్వీందర్ సింగ్ భగవాన్ సింగ్, కవి శేఖర్ విశిష్ట అతిథులుగా డాక్టర్ అంజద్ నవాజ్ ఖాన్, డాక్టర్ మన్సూర్, డాక్టర్ యాసీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ బాధ్యతలు స్వీకరణ



అనంతపురం, మేజర్ న్యూస్ : అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా డాక్టర్ కేవెల్ సుబ్రహ్మణ్యం శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల ఆయనను అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయిన నేపథ్యంలో ఆయన బాధ్యతలను స్వీకరించారు. ఆయనకు పూర్వపు సూపరింటెండెంట్ డాక్టర్ ఆత్మారామ్ బాధ్యతలను అప్పగించారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు వైద్యులు వైద్య సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఈద్ మిలాద్-ఉన్-నబి శాంతి ర్యాలీ



తనకల్లు, మేజర్ న్యూస్ : ఈద్-ఎ-మిలాద్-ఉన్-నబి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం మండల కేంద్రంలో ముస్లిం సోదరులు శాంతి ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ముస్లిం మత పెద్దలు పలు శ్లోకాలు ఉచ్ఛరించడంతో కార్య క్రమానికి ప్రత్యేకత చేకూరింది. అనంతరం వారు మాట్లాడుతూ "సర్వ మానవాళి శ్రేయస్సు, శాంతి కోసం కారణజన్ముడైన మహమ్మద్ ప్రవక్త అవతరించిన రోజు నేడు అని తెలిపారు. ఈ పవిత్రమైన రోజు ను భక్తి భావంతో మెల గాలి అని సందేశ మిచ్చారు. ర్యాలీలో మౌలానా, షాహిద్ పీరా, బి.ఎస్. కలాం, తబ్రోజ్ నిజాం లతో పాటు ముస్లిం యువ కులు పాల్గొని ఐక్యతకు నిదర్శనంగా నిలిచారు.

# తాడిపత్రిలో మిలద్ ఉన్ నబి వేడుకలు

## - ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్



తాడిపత్రి, మేజర్ న్యూస్: మహ్మద్ ప్రవక్త జన్మదినం పురస్కరించుకుని మిలద్ ఉన్ నబి పండుగను పట్టణంలో ముస్లిం సోదరులు వేడుకలుశుక్రవారం ఘనంగా నిర్వహించారు. పండుగ సందర్భంగా అశోక్ పిల్లర్ నుంచి గాంధీ సర్కిల్ మీదుగా ఆర్టీసీ బస్టాండ్ వరకు భారీ ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ముస్లిం మత పెద్దలతోతో కలిసిసిద్ది భాష దర్గా లొ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ముస్లిం మత పెద్దలు, ముస్లిం లు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నగరంలో మిలాద్ ఉన్ నబీ సందర్భంగా భారీ ర్యాలీ

## - పాల్గొన్న నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం



**అనంతపురం, మేజర్ న్యూస్ :** నగరంలో భారీ ఎత్తున మిలాద్ ఉన్ నబి పండుగను పురస్కరించుకొని ముస్లింలు భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా కుల మతాలకు అతీతంగా ముస్లింలు నిర్వహిస్తున్న ర్యాలీ సందర్భంగా అనేకచోట్ల కుల మతాలకు అతీతంగా వారికి సహకారంగా ప్రత్యేకంగా స్టాల్స్ ఏర్పాటు చేసి ర్యాలీలో పాల్గొన్న వారికి నీరు బిస్కెట్స్ జ్యూస్ అందించి తమ ఔన్నత్యాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మొహమ్మద్ ప్రవక్త ఆచరించిన ఆచరణాల ద్వారా గొప్ప స్థాయికి చేరుకోవచ్చని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అనంతపురం నగరంలో ముస్లింలు భారీ ఎత్తున నిర్వహించిన ర్యాలీలో అనంతపురం నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం, రాష్ట్రముతవల్లిల అసోసియేషన్ అధ్యక్షులు కేఎం షకీల్ షఫీ, మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్ కాగజ్ ఘర్ రిజ్వాన్, కార్పొరేటర్ ఇసాక్, దాదా గాంధీ, అంగడి ఇసాక్, ఆసిఫ్, బాబావాలి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొహమ్మద్ ప్రవక్త జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని యావత్ ప్రపంచంలో పండుగ వాతావరణం నెలకొందని కొనియాడారు. ప్రతి ఏటా ఈ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు. పేదలకు సహకారాన్ని అందించడం వారి పట్ల సేవా గుణాన్ని ప్రదర్శించడం వంటి మంచి బోధనల ద్వారా ప్రపంచ వ్యాప్తంగా శాంతిని బోధించిన గొప్ప మహనీయుడు మొహమ్మద్ ప్రవక్త అని కొనియాడారు. ఈ సందర్భంగా మొహమ్మద్ ప్రవక్త జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని అనేకచోట్ల సేవా కార్యక్రమాలను నిర్వహించారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా సత్కారం..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం లో ముగ్గురికి రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు దక్కాయి. కంప్యూటర్ సైన్స్ విభాగంలో ఆచార్యులుగా విధులు నిర్వహిస్తున్న ఈశ్వరరెడ్డి, కెమికల్ ఇంజినీరింగ్ విభాగంలో సహ ఆచార్యులు పనిచేస్తున్న శారద, మెకానికల్ విభాగంలో సహాయాచార్యులుగా ఉన్న ఓంప్రకాష్ లు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కాగా.. వారిని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా ఘనంగా ప్రశంస పత్రం మెమెంటో తో ఘనంగా సన్మానించారు. అలాగే ఎస్వి జిఎం డిగ్రీ కళాశాల అధ్యాపకుడు కోనంకి శ్రీధర్ ను కూడా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు వహించిన విషయం విధితమే. ఆయనను కూడా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రశంస పత్రం మేమెంటో అందజేసిన ఘనంగా సత్కరించారు.

# కొర్రపాడు అంబేద్కర్ పాఠశాలకు సురక్షిత తాగునీరు

## - శుద్ధజల కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే, ఎంపీ - విద్యార్థులతో కలిసి భోజనం



**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్:** మండలం,కొర్రపాడు గ్రామంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో యం.పి. నిధులు కింద రూ.5 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన శుద్ధి జల కేంద్రాన్ని పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ , నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ప్రారంభించారు. ఈ కార్యక్రమం ప్రారంభంలో గురుకుల పాఠశాలలోని అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి, గురుకుల పాఠశాలలో మొక్కల్ని నాటారు. నీటి ఆర్.ఓ. ప్లాంట్ శిలా పలకాన్ని ఆవిష్కరించి,గురుకుల పాఠశాల లో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో యం.పి. లక్ష్మీనారాయణ , ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పాల్గొని డా.సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. గురుకుల పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కోసం విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ అనేక మార్పులు తీసుకొస్తున్నారు. రాజకీయాలుకు సంబంధం లేకుండా విద్యార్థుల తల్లిదండ్రులుతో స్కూల్ మేనేజుమెంట్ కమిటీలు ఏర్పాటు. టీచర్-పేరెంట్ సమావేశాలు నిర్వహించి, విద్యార్థుల విద్యాభ్యాసం కోసం కృషి చేస్తున్నారు. కొన్ని నెలల క్రితం గురుకుల పాఠశాల ను ఆకస్మిక తనిఖీ చేసిన సమయంలో విద్యార్థులు త్రాగునీటి సమస్యను దృష్టికి తెచ్చారని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ గుర్తు చేశారు. త్రాగునీటి సమస్య పరిష్కారం కోసం వినతి చేయగా యం.పి. నిధులు కింద రూ.5 లక్షలు ఇచ్చి, నీటి ఆర్.ఓ. ఏర్పాటు చేసిన యం.పి. అంబికా లక్ష్మీ నారాయణకి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే విద్యార్థులు కు వేచియుండే బస్సు షెల్టర్ ఏర్పాటు కు స్వచ్ఛంద సంస్థ తరపున కృషి చేసిన గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్ బాబు, టీడీపీ సీనియర్ నాయకులు రవీంద్ర , ఎంపీటీసీ ఆదెన్న, కాలవ ప్రెసిడెంట్ సోము ఎంపీపీ సునీత కూటమి పార్టీ మండల నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు,ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చిన మహనీయుడు సర్వేపల్లి

**- లయన్స్ రమేష్ బాబు**



**ధర్మవరంటౌన్ మేజర్ న్యూస్:** ఉపాధ్యవృతికి వన్నె తెచ్చిన మహనీయుడు సర్వేపల్లె రాధాకృష్ణ అని ఆ మహానేనీయుని జయంతిరోజు జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకోవడం మనందరి అదృష్టమని లయన్స్ క్లబ్ అధ్యక్షులు రమేష్ బాబు పేర్కొన్నారు. శుక్రవారం ధర్మవరం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జయంతి జన్మ దినోత్సవాన్ని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రభుత్వ ఉన్నత పాఠశాల ధర్మవరం నందు నిర్వహించారు. ఈకార్యక్రమంలో లయన్స్ ఫౌండర్ పిట్ట వెంకటస్వామి లైన్స్ క్లబ్ అధ్యక్షులు ఏ రమేష్ బాబు, సెక్రటరీ నాగేంద్ర ట్రెజరర్ కే వెంకటేష్ కుమార్ ఘనంగా నిర్వహించారు. రమేష్ బాబు మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవ ప్రాధాన్యతను తెలియజేస్తూ ప్రతి ఉపాధ్యాయుడు సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత విలువల కలిగిన ఉపాధ్యాయులుగా రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జోనల్ చైర్మన్ లయన్ వేణుగోపాలచార్యులు, శివప్రసాద్ చందా నాగరాజు, ఎం వెంకటపార్థసారథి, శివ కృష్ణ, ఉపాధ్యాయ వృత్తి యొక్క ప్రాశస్త్యాన్ని తెలియజేశారు. విద్యాపరంగా 30 సంవత్సర సేవలందించి ఎందరో ఉన్నత శిఖరాలకు చేర్చిన ఉపాధ్యాయులైన విశ్వరూప్, సుధాకర, ఓబులేష్, మరియు జి గోవింద్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

# ఎరువుల దుకాణాలపై అధికారుల ఆకస్మిక తనిఖీలు



తాడిమర్రి మేజర్ న్యూస్ : వానాకాలం సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు నాణ్యమైన ఎరువులు సరసమైన ధరలకే అందేలా చూడటానికి, మండలంలోని పలు ఎరువుల దుకాణాలపై తాసిల్దార్ భాస్కర్ రెడ్డి , మండల వ్యవసాయ అధికారి శేఖర్ నాయక్ ఆధ్వర్యంలో అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. శుక్రవారం అధికారులు శ్రీ శ్రీనివాస ఫెర్టిలైజెర్స్ , ఎస్ వి ట్రేడర్స్ తో పాటు మరో రెండు దుకాణాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో దుకాణాల యజమానుల రికార్డులను, అందుబాటులో ఉన్న ఎరువుల స్టాక్‌ను సరిపోల్చి చూశారు. అలాగే, ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువ ధరకు అమ్ముతున్నారా లేదా అని పరిశీలించారు. రైతులకు ఇచ్చే బిల్లులు, ఇ-పాస్ యంత్రాల వినియోగం, మరియు దుకాణానికి సంబంధించిన లైసెన్సులను కూడా క్షుణ్ణంగా పరిశీలించారు. ఇందులో అన్ని రికార్డు సరిగా వున్నట్లు వారు తెలిపారు. తాసిల్దార్ బాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, "నకిలీ లేదా నాసిరకం ఎరువులు అమ్మడం, ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరకు విక్రయించడం వంటి అక్రమాలకు పాల్పడితే దుకాణాల లైసెన్సులను రద్దు చేస్తాం. రైతులు తాము కొనుగోలు చేసిన ఎరువులకు తప్పకుండా బిల్లు తీసుకోవాలి. ఆ బిల్లుపై ఎరువుల పేరు, ధర, బస్తాల సంఖ్య వంటి వివరాలు స్పష్టంగా ఉన్నాయో లేదో చూసుకోవాలి" అని రైతులకు సూచించారు. మండల వ్యవసాయ అధికారి శేఖర్ నాయక్ మాట్లాడుతూ, "ఎరువుల కొరత లేదని, ఎవరైనా అధిక ధరకు ఎరువులను అమ్ముతున్నట్లు తెలిస్తే వెంటనే వ్యవసాయ అధికారులకు లేదా తహశీల్దారు కార్యాలయానికి ఫిర్యాదు చేయాలి" అని కోరారు.

# శివాలయంలో గుప్త నిధుల కోసం నంది విగ్రహం చోరీ

**-ఆచూకీ కోసం ప్రత్యేక పోలీసు బృందాలు ఏర్పాటు**



చెన్నె కొత్తపల్లి: మేజర్ న్యూస్ మండలంలోని ముష్టి కోవెల చెరువు ఆయకట్టు కింద చోళ రాజులు కట్టించిన ఎన్నో ఏళ్లు చరిత్ర కలిగిన పురాతన ముక్తేశ్వరాలయం (శివాలయం) లో ఉన్న నంది విగ్రహాన్ని గురువారం రాత్రి గుర్తుతెలియని దుండగులు ఎత్తుకెళ్లినట్లు స్థానికులు గుర్తించారు . ప్రఖ్యాతి గాంచిన పురాతన ఆలయంగా పేరుగాంచిన శివాలయంలో వారానికి ఒక్కసారి పూజలు జరుగుతూ ఉండేవి శివాలయంలో శివలింగం ఎదుట నంది విగ్రహం ఉండేది .అయితే పురాతనాలయాలలో విగ్రహాల కింద గుప్త నిధులు ఏమైనా ఉంటాఏమోననే భ్రమించి గురువారం రాత్రి దుండగులు ఆలయం లోకి ప్రవేశించి నంది విగ్రహాన్ని పెకలించి ఎత్తుకెళ్లారు. పెకిలించిన విగ్రహం స్థానే వేరొక నంది విగ్రహాన్ని ఉంచి వెళ్లిపోవడం జరిగింది .ఉదయాన్నే పొలం పనులకు వెళ్లేవారు, స్వామివారిని దర్శించుకొనేందుకు వెళ్ళే భక్తులు ఆలయంలోకి వెళ్లారు. అక్కడ దుండగులు నంది విగ్రహం చుట్టూ తవ్విన ఆనవాళ్లు ఉండటాన్ని గుర్తించిన వారు గ్రామ పెద్దల దృష్టికి తీసుకెళ్లారు దీంతో గ్రామ పెద్దలు ఆలయానికి చేరుకొని పరిసరాలను నంది విగ్రహం కోసం త్రవ్విన తీరు పరిశీలించారు. అనంతరం వారు ఈ సంఘటనను సీకే పల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు పోలీసులు ఆలయానికి చేరుకుని జరిగిన సంఘటన తీరును క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని నిందితుల కోసం రెండు ప్రత్యేక క్లూ టీంలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు కొనసాగిస్తూ దర్యాప్తు చేస్తున్నారు.

# విద్యార్థులను తీర్చిదిద్దడంలో గురువుల పాత్ర కీలకం

**శ్రీ జ్యోతి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెల్లడి**



**బత్తలపల్లి మేజర్ న్యూస్ :** విద్యార్థి జీవితాన్ని మలచడంలో గురువుల పాత్ర ఎంతో కీలకమని, ప్రతి ఉపాధ్యా యుడు తన బాధ్యతను నిబద్ధతతో నిర్వహించాలని శ్రీ జ్యోతి హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు పేర్కొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నిర్వ హించిన కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ప్రధా నోపాధ్యాయుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను స్మరించుకున్నారు. పాలనా దక్షుడిగా, రాజ నీతిజ్ఞుడిగా, భారతీయ సంస్కృతికి ప్రతినిధిగా ప్రపంచవ్యాప్తంగా గౌరవాన్ని పొందారని జ్యోతి హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన శ్రీ జ్యోతి పాఠశాల ఉపాధ్యాయులైన నాగ పెద్దిరాజు, లక్ష్మీ సువర్ణలను బత్తలపల్లి ప్రైవేట్ పాఠశాల యజమాని విశ్వరూప సత్కరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ధర్మతేజ, ఉపాధ్యాయులు శంకరయ్య, వెంకటపతి తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో మిలాద్-ఉన్-నబి పండుగ వేడుకలు



**తాడిమర్రి, మేజర్ న్యూస్** మండలంలో శుక్రవారం ఇస్లాం మత స్థాపకుడు, చివరి ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించే మిలాద్-ఉన్-నబి పండుగను ముస్లింలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారు. ఈ పండుగను మహమ్మద్ ప్రవక్త జీవిత సందేశాలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను ఆచరిస్తూ జరుపుకోవడం ఆనవాయితీ. ఉదయం నుంచే ముస్లింలు మసీదులకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. మత పెద్దలు ముహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్ర, ఆయన శాంతి సందేశం గురించి ప్రసంగించారు. మండలంలోని , పిన్నదరి , ఎం అగ్రహారం, నరసింపల్లి, వివిధ ప్రాంతాల్లో ముస్లిం మసీదు వంటి ప్రధాన మసీదులు రంగురంగుల విద్యుద్దీపాలతో అలంకరించబడ్డాయి. ఈ పండుగ సందర్భంగా పేదలకు ఆహారం, వస్త్రాలు, డబ్బును దానం చేయడమే కాకుండా, ప్రజలందరికీ శాంతి, సామరస్యం, సోదర భావన వంటి సందేశాలను అందించాలని ముస్లిం మత పెద్దలు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తెదేపా మండల కన్వీనర్ కుచి రామోహన్ , ముంటి మడుగు హర్ష వర్ధన్ ముస్లిం సోదర సోదరీమణులకు మిలాద్-ఉన్-నబి శుభాకాంక్షలు తెలిపారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం



**రొద్దం, మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పుట్టపర్తి జిల్లా కేంద్రంలో మంగళ కారు కళాశాలలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ చేతుల మీదుగా రొద్దం మండలం గోనిమేకలపల్లి గ్రామానికి చెందిన ఎం చలపతి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్నారు.

# త్వరలో శ్రీకృష్ణదేవరాయల ఉత్సవాలు

**గోరంట్లలో శ్రీకృష్ణ దేవరాయల విగ్రహ ఏర్పాటుకు మంత్రి భూమి పూజ**

**10న అనంతపురంలో సూపర్ సిక్స్ - సూపర్ హిట్ విజయోత్సవ సభ**

**విజయోత్సవ సభకు తరలిరండి**

**మంత్రి ఎస్ సవితమ్మ**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** త్వరలోనే శ్రీ కృష్ణదేవరాయల ఉత్సవాలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత తెలిపారు. గోరంట్ల మండల కేంద్రంలో శ్రీకృష్ణ దేవరాయుల విగ్రహ నిర్మాణానికి మంత్రి సవిత శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ భారతదేశాన్ని పాలించిన వారిలో శ్రీకృష్ణదేవరాయలు గొప్ప చక్రవర్తన్నారు. విజయనగర సామ్రాజ్య పాలకుడిగా శ్రీ కృష్ణదేవరాయలు ప్రజాక్షేమానికి అధిక ప్రాధాన్యమిచ్చారని మంత్రి సవిత తెలిపారు.

త్వరలో శ్రీకృష్ణదేవరాయల ఉత్సవాలు : శ్రీ కృష్ణదేవరాయలు ఉత్సవాల నిర్వహణపై ఇప్పటికే సీఎం చంద్రబాబునాయుడితో చర్చించినట్లు మంత్రి సవిత వెల్లడించారు. పెనుకొండలో ఉన్న కొండపై నర్సింహాస్వామి విగ్రహ ప్రతిష్టా కార్యక్రమంతో పాటు శ్రీ కృష్ణదేవరాయల ఉత్సవాలు నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. లేపాక్షి ఉత్సవాలు కూడా నిర్వహించాలని నిర్ణయించామన్నారు. త్వరలోనే ఈ ఉత్సవాలపై ఒక ప్రకటన చేస్తామన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు, గోరంట్లలో కాపు భవనం నిర్మాణానికి 50 సెంట్లు కేటాయించామని, త్వరలోనే భవన నిర్మాణ పనులు కూడా ప్రారంభిస్తామని మంత్రి సవిత వెల్లడించారు.

**చంద్రబాబు సభకు తరలిరండి :** ఈ నెల పదో తేదీన అనంతపురంలో నిర్వహించే సూపర్ సిక్స్ %-% సూపర్ హిట్ విజయోత్సవ సభ నిర్వహించున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. ఈ విజయోత్సవం సభకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి గోరంట్ల మండలానికి చెందిన కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, రాష్ట్ర హ్యాండీ క్రాఫ్ట్ డైరెక్టర్ సోమశేఖర్, బలిజ సంఘం నాయకులు లక్ష్మీనారాయణ, డాక్టర్ రవితేజ, బీరే వేణుగోపాల్, కిషోర్ రాయల్, ప్రిన్సిపాల్ భక్త వత్సలం, నరేంద్ర రాయల్, గాజుల వేణుగోపాల్, శ్రీనివాసులు, కళ్యాణ్ కుమార్, దేవా నరసింహులు, మాజీ సర్పంచ్ నరేష్ కుమార్, ఉత్తమ రెడ్డి, నరేష్ కుమార్, నిమ్మల శ్రీధర్, పచ్చ అశోక్, బీజేపీ మండల అధ్యక్షులు బోయలక్ష్మీనారాయణ, బొట్టు శ్రీనివాసులు, షేక్ అజ్మతుల్లా, గిరిధర్ గౌడ్, మాజీ సర్పంచ్ నిమ్మల చంద్రశేఖర్, మాజీ ఎంపీపీ నిమ్మల విద్య ధరణి, సర్పంచ్ సరోజ నాగే నాయక్, డైరెక్టర్ నబీరసూల్, చాంద్ భాషా, దేవాంగం శ్రీనివాసులు, రవినాయక్, వార్డు సభ్యులు నాగరాజు, లక్ష్మీ నరసు, రంగనాథం, కిషోర్ రాయల్, నిడిమామిడి, మహేంద్ర, మామిడి కాయల హరి, గంగం పల్లి సుబహన్, రోహిత్, రుద్ర, కలీమ్ ఖాన్, పవిత్ర, నాగమణి, పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు, గోరంట్ల మండల కేంద్రవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం మంత్రి చేతుల మీదుగా ప్రారంభించారు. మంత్రి ఎస్ సవితమ్మకు ఘన సన్మానం చేశారు.

## తండ్రి జ్ఞాపకార్థం విద్యార్థులకు డైరీలు పంపిణీ



పరిగి మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ తండ్రి యస్ రామచంద్ర రెడ్డి గారి జ్ఞాపకార్థం ఎస్ ఆర్ ఆర్ ట్రస్ట్ ద్వారా పెనుగొండ నియోజక వర్గం 8, 9 ,10 చదివే విద్యార్థులకు డైరీలు అందజేయాలని కార్యక్రమ మొదలు పెట్టారు. అందులో భాగంగా గురువారం పరిగి కస్తూరిబాయి హాస్టల్ మరియు పైడేటి నరసాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల కన్వీనర్ గోవింద్ రెడ్డి పైవ్రెన్ కమిటీ సభ్యులు బాలాజీ వెంకటేష్ కాపు సెట్ల సంజీవరాయప్ప కలిసి సవితమ్మ ఆదేశాలు మేరకు విద్యార్థులకు డైరీలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహేష్ వంశీ తిరుమలేశు గంగాధర్ తెలుగుదేశం, బిజెపి జనసేన నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



లేపాక్షి, మేజర్ న్యూస్ : మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరిం చుకొని శుక్రవారం ఉపాధ్యాయ దినోత్స వాన్ని మండలంలోని జడ్పీహెచ్ఎస్ ఉర్దూ పాఠశాలలో ఘనంగా నిర్వహించడం జరి గింది. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత జి ముద్దుకృష్ణ టీచర్‌ను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో తాసిల్దార్ సౌజన్య లక్ష్మి, ఎంఈఓలు నాగరాజు, ఎంఈఓ కుల్లాయప్ప, రిటైర్డ్ టీచర్స్ విశ్వే శ్వరయ్య, రాజేశ్వరి దేవి, టిడిపి మండల కన్వీనర్ అభిలాష్, జనసేన కన్వీనర్ బాలాజీ గౌడ్, మైనార్టీ సెల్ నాయకుడు షేక్షావలి, ఉపా ధ్యాయ జేఏసీ నాయకులు కొండా రెడ్డి, నాగ సాయినాథ్, పణి భూషణ్ రావు, రమణ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయురాలికి సన్మానం



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యా యురాలుగా ఎంపికైన అనురాధను తోటి ఉపాధ్యాయులు, ఎంఈఓలు శుక్రవారం ఘనంగా సత్కరించారు. మండ ల పరిధిలోని నాగల గుబ్బల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా అనురాధ అందించిన సేవలను గుర్తించిన ప్రభుత్వం ఉపాధ్యా య దినోత్సవం నాడు జిల్లా విద్యాశాఖ కార్యా లయంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ వెంకటా చలపతి, వేమనారా యణ, ఉపాధ్యాయులు ఫక్రుద్దీన్, రెడ్డప్ప, గౌడ్, షబ్బీర్, ప్రసాద్ పలువురు తోటి ఉపా ధ్యాయులు అనురా ధను ఘనంగా సత్కరించి, ఉపాధ్యాయు రాలు చేసిన సేవలను కొనియాడారు.

## రొద్దం కస్తూరిబా పాఠశాలను సందర్శించిన అడిషనల్ కోఆర్డినేటర్..



రొద్దం మేజర్ న్యూస్:సత్యసాయి జిల్లా రొద్దం మండల పరిధిలో గల కస్తూరిబా పెద్దమంతూరు ఉన్నత పాఠశాలను సందర్శించిన అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్,బి,దేవరాజ్..ఈ కార్యక్రమం లో భాగంగా ఆయన పాఠశాలలోని సమస్యలను మరియు భోజనం మెనూ ప్రకారం చేస్తున్నారా పిల్లలకు వడ్డించే భోజనాలు నాణ్యతగా ఉన్నాయా శానిటైజేషన్, ఆరోగ్యం విద్యార్థుల భద్రత లాంటి విషయాలను విద్యార్థులను అడిగి తెలుసుకుని పలు అంశాలను నేరుగా ఆయనే పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసి గుణాన్ని నాణ్యతను తనే స్వయంగా అంచనా వేయడం జరిగినది. ఈ కార్యక్రమం లో అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ దేవరాజ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం ఏర్పాటు



తలుపుల, మేజర్ న్యూస్:మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య పరిధిలో గల తలుపుల 2 ఏఏఎం పరిధిలోని ఉబ్బరవాండ్లపల్లి గ్రామం నందు జ్వరాల నివారణ ముందస్తు చర్యల్లో భాగంగా శుక్రవారం వైద్యాధికారి డాక్టర్ ఆఫ్తాఫ్ ఆధ్వ ర్యంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పా టు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గ్రామ ప్రజలను ఉద్దే శించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కచ్చి తంగా తాగు నీటిని కాచి, చల్లార్చి తాగాలని,అదేవిధంగా ప్రతి ఒక్కరూ ఇంటి వద్ద, ఇంటి చుట్టుప్రక్కల పరిసరాల్లో శుభ్రంగా ఉంచుకోవాలని, వైద్య శిబి రంలో ప్రజలకు చిరు వ్యాధులకు చికిత్స జరిపి వారికి రక్త పరీక్షలు చేసి, రక్త పూతలు సేకరించ డంతో పాటు మందులు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ రామ్మో హన్, సిహెచ్ఓ శ్రీవాణి, హెల్త్ అసిస్టెంట్స్ నాగరాజు, రామాంజులు రెడ్డి, మనోహర, సెక్రటరీ సువర్ణ, ఆశా కార్య కర్తలు అంజ నమ్మ, అలివేలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ - సూపర్ హిట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

### - ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి




మడకశిర మేజర్ న్యూస్ :అనంతపురం జిల్లా కేంద్రంలో ఈనెల 10 తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అదేవిధంగా బిజెపి నాయకులు మాధవ్ ఆధ్వర్యంలో నిర్వహించే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి నియోజకవర్గ కూటమి నాయకులకు సూచించారు. స్థానిక పట్టణంలోని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నియోజకవర్గ కూటమి నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఒకవైపు రాష్ట్ర అభివృద్ధి మరోవైపు ప్రజలకు సంక్షేమం అందిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఏకైక వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని వారు తెలిపారు. జరుగుతున్న అభివృద్ధిని ప్రజలకు వివరించే దిశగా ఇదే నెల పదవ తేదీన అనంతపురం పట్టణంలో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నామని ఈ సమావేశా నికి ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,మంత్రి నారా లోకేష్ అదేవిధంగా రాష్ట్ర నలుమూలల నుంచి ఎమ్మెల్యేలు, ఎంపీలు కార్పొరేషన్ చైర్మన్ లు విచ్చేస్తున్నారని వారు తెలిపారు. నియోజక వర్గం నుంచి భారీ సంఖ్యలో ప్రజలు వచ్చే విధంగా నాయకులు కార్యకర్తలు సమన్వయం చేసుకుని బహిరంగ సభను జయప్రదం చేయాలని నాయకులకు వారు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పరిశీలకులు కడప డిసిసి చైర్మన్ జై ప్రకాష్ , రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, ఒకలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారా యణ, మున్సిపల్ ఛైర్మన్ నరసింహ రాజు, మార్కెట్ యార్డ్ చైర్మన్, గురుమూర్తి, మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ భక్తర్, జడ్పిటిసి సభ్యులు,అన్ని మండల కన్వీనర్‌లో, సింగల్ విండో అధ్యక్షులు కౌన్సిలర్లు, క్లస్టర్ ఇన్చార్జులు, కమిటీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ఈద్ మిలాద్ ఉన్ నబీ వేడుకలు



అమరాపురం మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని స్థానిక జామియా మసీదు మదీనా మసీదు మత పెద్దలు న్యూ జెన్ మీ యాద్ నబి కమిటీ సభ్యు లు నజీర్, దాదా పీర్, బాబా, హసేని, వస్తాద్, సమీర్, ఖలీల్, కోలిమాభు, రెహమాన్, జాఫర్ మరియు ముస్లిమ్ మత పెద్దల ఆధ్వర్యంలో అ త్యంత పవిత్రమైన మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు సం దర్భంగా శుక్రవారం భక్తిశ్రద్ధలతో ఈద్ మిలాద్ ఉన్ నబి వేడు కలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలో పురవీధుల గుండా ఫకీ ర్ల జల్సా, స్వీట్ల పంపకం, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

## మెట్టబండ ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు



మడకశిర, మేజర్ న్యూస్: రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగంలో భాగంగా మిథున్ రెడ్డిని అక్రమంగా అరెస్టు చేశారని వైయస్సార్సీపి ఇంచార్జ్ ఈరలక్కప్ప కూటమి ప్రభుత్వంపై మండిపడ్డారు. మిథున్ రెడ్డి అక్రమ అరెస్టును ఖండిస్తూ,కూటమి ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలను న్యాయ వ్యవస్థ ద్వారా న్యాయ పోరాటం చేసి విజయం సాధిస్తూ, మిథున్ రెడ్డి త్వరలో జైలు నుండి విడుదల కావాలని ఆకాంక్షిస్తూ నేడు పట్టణ పరిధిలోని మెట్టబండ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజ కార్యక్రమం కొబ్బరికాయలు కొట్టే కార్యక్రమం నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని వైయస్సార్ పార్టీ కుటుంబ సభ్యులు, మండల కన్వీనర్లు, రాష్ట్ర జిల్లా అనుబంధ కమిటీ సభ్యులు తాలూకా అనుబంధ కమిటీ సభ్యులు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, సర్పంచులు ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, పంచాయతీ అధ్యక్షులు, మాజీ డీలర్లు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నాయకులకు ఇన్చార్జి ఈరలక్క ప్ప సూచించారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ క్రీడాకారులకు అభినందనలు



మడకశిర రూరల్ న్యూస్:సత్యసాయి జిల్లా మడకశిర నియోజక వర్గం నుండి రాష్ట్రస్థాయి వాలీబాల్ క్రీడలకు ఎంపికై వెళ్తున్న క్రీడాకా రులకు అభినందనలు తెలిపిన మడకశిర నియోజకవర్గ ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి,డాక్టర్ శ్రీనివాస్ మూర్తి,ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ..రాష్ట్ర స్థాయి వాలీబాల్ క్రీడలలో విజయం సాధించి ఉన్నత స్థాయిలో రాణించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు అభిమన్యు స్పోర్ట్స్ అండ్, కల్చరల్ సెక్రటరీ నాగేంద్ర,సింగిల్ విండో డైరెక్టర్ కుమారస్వామి, జడ్పిటిసి,ఉమేష్,మండల కన్వీనర్, ఈరన్నసి, నారాయణప్ప, కొల్లేను, చార్లెస్, నాగరాజు, డీసిపి, రామచంద్ర, జి.ఎస్, సురేష్, పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ప్రత్యేక అధికారిగా అవార్డు పొందిన కేజీబీవీ ఎస్ఓ



లేపాక్షి, మేజర్ న్యూస్:ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరిం చుకొని శు క్రవారం జిల్లా ఉత్తమ ప్రత్యేక అధికారి నిగా లేపాక్షి కేజీబీవీ స్పెషలాఫీసర్ నీలిమ జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకోవడం జరిగింది. అలాగే ఉత్తమ ఉపాధ్యా యురాలిగా రాజేశ్వరి (సిఆర్టి) అవార్డును అందుకోవడం జరిగింది. లేపాక్షి మండల కేజీబీవీ విద్యార్థులకు ఉత్తమ విద్యా బోధన చేస్తున్న ఉపాధ్యాయురాలికి, ఉత్తమంగా సేవలు అందిస్తున్న ఎస్ ఓ సేవలను గుర్తించి అవార్డులు అందించడం సంతోషంగా ఉందని ఉపాధ్యాయులు కొనియా డారు. ఎస్ఓ, ఉపా ధ్యాయురాలు అవార్డులు అందుకోవడంపై విద్యార్థులు తల్లిదండ్రుల సైతం హర్షం వ్యక్తం చేశారు

# యూరియా పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించిన జేడి



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలం తరిమెల గ్రామ రైతు సేవా కేంద్రంలో యూరియా పంపిణి కార్యక్రమంను జిల్లా వ్యవసాయ అధికారిణి ఉమా మహేశ్వరమ్మ, సహాయ వ్యవసాయ సంచాలకులు వెంకట రాముడు,ఏఓ అన్వేష్ కుమార్ పర్యవేక్షించడం జరిగింది.ఈ సందర్భంగా జేడీ ఉమా మహేశ్వరమ్మ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రైతులు ఏ రకమైన పంటలు వేశారో యూరియా పంపిణి గురించి వివరాలు పరిశీలించామని అన్నారు. అనవసరంగా అధిక మోతదులో ఎరువులు వాడరాదని తెలిపారు. జిల్లాలో యూరియా కొరత లేదని,యూరియా జిల్లాకి కేటాయించిన మోతాదు చేరిందని తెలియజేసారు. రైతులు ఎలాంటి అపోహలు పెట్టుకోరాదాని, ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు.



# శ్యామ్ @ స్కామ్

## కూటమి ప్రభుత్వ ప్రతిష్టకే ఎసురా..?

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా సూపర్ సిక్స్.. సూపర్ హిట్.. పేరిట అనంత వేదికగా ఈనెల 10న భారీ బహిరంగ సభ నిర్వహించబోతోంది. కూటమి పార్టీలు అధికారంలోకి వచ్చేందుకు ఎన్నికలకు ముందు మెగా డీఎస్సీ నిర్వహిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చి యువతను తమ వైపు ఆకర్షితులను చేసుకుంది. ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం మెగా డీఎస్సీని ప్రకటించి తన ప్రతిష్టను పెంచుకుంది. సూపర్ సిక్స్ పథకాలలో మెగా డీఎస్సీ ఎంత ప్రతిష్టాత్మకమో కూటమి ప్రభుత్వ పెద్దలకు బాగా తెలుసు. అయితే.. ఏముంది గర్వకారణం. ఇంతటి మెగా డీఎస్సీ ప్రకటననే తన అక్రమ కాసుల వనరుగా మార్చుకున్న శ్యామ్ @ స్కామ్ కథను ఈ కథనంలో చూద్దాం.





### మంత్రి లోకేష్ సీరియస్‌గా పరిగణిస్తే కటకటాల పాలు కాక తప్పదు..

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ తన శాఖ పట్ల ఎంత నిబద్ధతగా ఉంటారో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అలాంటి ఆయన శాఖకు ఎంతో వన్నె తేవడమే కాకుండా.. కూటమి ప్రభుత్వ మైలేజీని అమాంతం పెంచిన మెగా డీఎస్సీ విషయంలో శ్యామ్ చేసిన అతి పెద్ద అవినీతి భారీ కుంభ కోణం పట్ల మంత్రి లోకేష్ సీరియస్ గా పరిగణిస్తే కటకటాల పాలు కాక తప్పదని విద్యావేత్తలు మేధావులు విస్పష్టం చేస్తున్నారు. మరి మంత్రి లోకేష్ దృష్టి సాధిస్తారా..?

- మెగా డీఎస్సీ కోచింగ్ పేరిట భారీ అవినీతి...
- విద్యాశాఖ మంత్రి నారా లోకేష్.. బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మకే మస్కా..
- తప్పుడు ఫలితాలు చూపి.. విజయోత్సవ సభకు మినిస్టర్‌కు ఆహ్వానం...
- మంత్రి లోకేష్ సీరియస్‌గా పరిగణిస్తే కటకటాల పాలు కాక తప్పదు..

ఏపీ క్రైమ్ బ్యూరో మేజర్ న్యూస్

### ఆ ఒక్కడికే టెండరు

మెగా డీఎస్సీ ప్రకటించిన వెంటనే ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్, మైనార్టీ వర్గాలకు చెందిన పేద విద్యార్థులకు ఆయా సంక్షేమ శాఖల ద్వారా తర్ఫీదును ఇచ్చేందుకు రాష్ట్రంలో బాగా పేరున్న కోచింగ్ సెంటర్లను టెండర్లకు ఆహ్వానించింది. అయితే.. తన వక్ర బుద్ధికి పదును పెట్టిన శ్యామ్ బరిలో నిలిచిన 12 మందిని కాదని ఒక్కడే ఆ టెండర్లు సాధించాడు. ప్రభుత్వం 600 రూపాయలు ఒక్కో విద్యార్థికి ఇస్తామంటే ఈయన 200 రూపాయలకు ఇస్తామని చెప్పి ఆ టెండర్ కూడా దొంగ డాక్యుమెంట్లు చూపించి పొందినట్లు తెలిసింది. ఇక ఇక్కడితోనే ఆ శ్యామ్ నయ మోసాలు ఆగలేదు సుమా.. డీఎస్సీ నోటిఫికేషన్ రిలీజ్ అయినప్పుడు ఢిల్లీ యాప్ ద్వారా ఆచార్య యాప్ లో క్లాసులు ఇచ్చినట్టు చూపారు. వీరు చూపిన విద్యార్థులకు పోస్టులు రాకపోవడంతో డీఎస్సీలో టాప్ ర్యాంకులు పొందిన విద్యార్థులకు ముడుపులు ఇచ్చి, వారి ఫలితాలను డబ్బుతో కొని వీరే గతంలో యాప్ లో ఆన్లైన్ క్లాసులు పొందినట్లు చూపించే ప్రయత్నం చేస్తున్నారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రిని బురిడీ కొట్టించి అధికారుల ద్వారా టెండర్లు అడ్డదారిలో పొందడమే కాకుండా ఇప్పుడు తప్పుడు ఫలితాలు చూపి మరోసారి మంత్రిని మోసం చేసి బిల్లులు పొందుతూ విజయోత్సవ సభకు, ఈ మినిస్టర్ను గెస్ట్ గా పిలిపించి తన తప్పులను మోసాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నాడు శ్యామ్.

# సూపర్ సిక్స్.. సూపర్ హిట్ విజయోత్సవాన్ని జయప్రదం చేయండి

## – గంజాయి, మత్తు పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు – మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట



**కదిరి, మేజర్ న్యూస్ :** గత ఎన్నికలకు మును పు సూపర్ సిక్స్ హామీ లను ఇవ్వడం జరిగిం దని.. అధికారంలోకి వచ్చాక మెజారిటీ హామీలను అమలు చేశామని, కూటమి ప్రభుత్వాధినేత ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తో సహా 164 మంది ఎమ్మెల్యేలు, బిజెపి, జనసేన నాయకులు తో కలిసి ఈ నెల 10న అనంత పురంలో సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయో త్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే స్వగృహం నందు ఏర్పాటుచేసిన మీడియా సమావేశం లో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ ఈ నెల 10న నిర్వ హించే సూపర్ సిక్స్.. సూపర్ హిట్ కార్యక్రమాన్ని నియోజక వర్గంలోని కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే ఈనెల 8న పట్టణ సమీపం లోని పివిఆర్ ఫంక్షన్ హాల్ నందు కదిరి నియోజక వర్గ టిడిపి జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహిస్తు న్నట్లు ఎమ్మెల్యేలలో తెలిపారు. సమావే శానికి టిడిపి తో పాటు బిజెపి,, జనసేన నాయకులు కూడా ఆహ్వానించడం జరిగిందని, ఈ సన్నాహక సమావే శానికి నియోజకవర్గంలోని కూటమి నాయ కులు హాజరు కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. పట్టణ సమీపంలోని మదనపల్లి రోడ్డు, హిందూపురం రోడ్డు మిగతా ప్రాంతాలలో టీ. కేఫ్‌లు వెలిశాయని, అసాంఘిక కార్యకలా పాలకు, గంజాయి కార్యకలా పాలకు నిలయంగా మారినట్లు తన దృష్టికి వచ్చిం దని, గంజాయి అమ్మేవారు, సేవించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హెచ్చరిం చారు. పట్టణంలో ఉన్న హొటల్లో అపరిశుభ్రత వాతా వరణంలో ఆహారపదార్థాలను తయారు చేస్తున్నారని, ప్రజలను మభ్యపెట్టి డబ్బులు తీసుకొని నాణ్యమైన, సూచికరమైన ఆహా రాన్ని అందించలేదని మున్సిపల్, ఫుడ్ సేఫ్టీ అధికారులు స్పెషల్ డ్రైవ్ చేయాలని ఎమ్మెల్యే వారికి సూచించారు. అలాగే ఉపాధ్యాయ దినోత్స వాన్ని పురస్క రించు కొని ఉపాధ్యాయ సంఘాలకు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ శు భాకాంక్షలు తెలియజేశారు. విద్యా ర్థులు గురువులను పూజించాలని ఎమ్మెల్యే సూచించారు.సమావేశంలో పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, రూరల్ కన్వీనర్ చెన్నకే శవులు, తన కల్లు కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి, ఇతర నాయకులు పాల్గొన్నారు.


జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116



విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
ఎన్‌పీ కుంట


## ఎమ్మెల్యే శ్రావణిశ్రీని సన్మానించిన దండు శ్రీనివాసులు

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ శింగనమల నియోజకవర్గ మార్కెట్ యార్డ్ నూతన చైర్మన్ గా ఎంపికైన దండు శ్రీనివాసులు గజమాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. తనకు మార్కెట్ యార్డ్ చైర్మన్ గా పదవి కేటాయిం చడంలో సహకరించిన ఎమ్మెల్యే శ్రావణ శ్రీ కి దండు శ్రీనివాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. దండు శ్రీనివాసులు అభిమానులు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ దండు శ్రీనివాసులను గజమాలతో సత్కరించడంతోపాటు శాలువాలతో సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా దండు శ్రీనివాసులు మాట్లాడుతూ తనకు మార్కెట్ యార్డ్ చైర్మన్ గా పదవి రావడానికి సహకరించిన శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కి తాను జీవిత కాలం అంతా రుణపడి ఉంటానని తెలియజేశారు. తనపై నమ్మకం ఉంచి తనకి పదవి కేటాయించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ,మంత్రి నారా లోకేష్ లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా రైతులకు,టిడిపి నాయకులకు, కార్యకర్తలకు, అందరికి నిత్యం అందుబాటులో వుంటానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయిబ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ యం.ఆదినారాయణ,టిడిపి నాయకులు దండు సతీష్ ,తరిమెల రామకృష్ణ,అనిల్ కుమార్ యాదవ్ ,చెంద్రాయుడు యాదవ్ ,బెస్త నారాయణ స్వామి,కుళ్ళాయప్ప,సురేంద్ర యాదవ్ ,సురేష్ యాదవ్ ,బండి పరుశు రామ్ తదితరులు పాల్గొన్నారు.



# సమాజంలో అన్ని వృత్తులకు మూలం ఉపాధ్యాయుడే!

**- పద్మావతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మల్లికార్జున**

ధర్మవరంటౌన్ మేజర్ న్యూస్: ధర్మవరం పట్టణం ఎల్ పి సర్కిల్ లోని శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వనిత వాణి పాల్గొని విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ...సమాజంలో అన్ని వృత్తులకు మూలం.. ఉపాధ్యాయుడు అని సెప్టెంబర్ 5వ తేదీన సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకొని ఉపాధ్యయ దినోత్సవాన్ని జరుపుకుంటారన్నారు అని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ మల్లికార్జున మాట్లాడుతూ... విద్యార్థినులను జ్ఞానవంతులుగా తీర్చిదిద్దడంలో గురువు కృషి వెలకట్టలేనిదని మరియు గురువు కేవలం పాఠ్యాంశాలను బోధించడమే కాక వారి జీవితాలను తీర్చిదిద్ది, వారిని మంచి



పౌరులుగా సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా తయారుచేస్తాడు. జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించేలా మార్గనిర్దేశం చేస్తారు.కళాశాల విద్యార్థులు విద్య నేర్పుతున్న గురువులకు సన్మానం చేసారు. ఇందుకుగాను అధ్యాపకులు హర్షం తెలియ జేసారు. కళాశాల లెక్చరర్స్, సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ శాఖమంత్రి గొట్టిపాటి ధర్మవరం రాక

**- సూపర్ సిక్స్‌సూపర్ హిట్ సభ విజయవంతం సమీక్ష**
**- పాల్గొననున్న పరిటాల శ్రీరామ్**

శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్ : రాష్ట్ర రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ధర్మవరం రానున్నారు. ఈనెల 10వ తారీఖున అనంతపురం పట్టణంలో జరగనున్న సూపర్ సిక్స్‌సూపర్ హిట్ సభను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జరుప తలపెట్టారు. ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయుటలో బాగంగా శనివారం మధ్యాహ్నం 3:00 గంటలకు ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ అధ్యక్షతన నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సభను విజయవంతం చేయడానికి జిల్లా నాయకత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొంది. సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభను విజయవంతం చేయుటకు ధర్మవరం నియోజకవర్గ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులుగా రాష్ట్ర విద్యుత్ శాఖ మాత్యులు గొట్టిపాటి రవికుమార్ ,ఏపీఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ప్రభాకర్ ,ధర్మవరం



నియోజకవర్గ పరిశీలకులు నాగేంద్ర కుమార్ శనివారం మధ్యాహ్నం 3:00గంటలకు ధర్మవరం పట్టణం ఎర్రగుంట సర్కిల్లో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్దకు విచ్చేయనున్నారు. కావున ఈ కార్యక్రమమును విజయవంతం చేయుటకు ధర్మవరం నియోజకవర్గంలో గల తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు రాష్ట్ర, జిల్లా,నియోజకవర్గ,మండల,గ్రామ పార్టీ కమిటీ సభ్యులు మండల,పట్టణ కన్వీనర్లు మండల పట్టణ పార్టీ కమిటీ సభ్యులు క్లస్టర్ ఇంచార్జిలు,యూనిట్ ఇన్చార్జులు,కుటుంబ సాధికారిక సారథులు, బూత్ కన్వీనర్లు,బూత్ కమిటీ సభ్యులు, తెలుగు యువత, తెలుగు మహిళ, ఐటీడీపీ,తెలుగుదేశం పార్టీ అన్ని విభాగాల అనుబంధ సంఘాల పార్టీ కమిటీ సభ్యులు బారీగా హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పట్టణ టీడీపీ కమిటీ కోరింది.

## ఉపాధ్యాయులకు జిల్లా స్థాయి అవార్డులు




**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయ దినోత్సవ సంద ర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యా యుల అవా ర్డుల ప్రధా నోత్సవ కార్యక్ర మా న్ని మంగళకర కళా శాల నందు జాయిం ట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ జిల్లా విద్యాశాఖ అధికారి క్రిస్టప్ప ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల మండలానికి చెందిన నీలం అశోక్ కి మరియు జొన్నలగడ్డ చిట్టెమ్మకి కుటుంబ సమేతంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ ఉప విద్యాశాఖాధికారి రెడ్డప్ప, గోరంట్ల మండల విద్యాశాఖాధికారి గోపాల్, మండల ఉపాధ్యాయులు దామోదర్ రెడ్డి, నాగరాజు, నరేంద్ర రెడ్డి, శేషాద్రి, విద్యాసాగర్, నాగభూషణ, రాధా రమణ, రాధా, నాగమణి, రజిత, షబానా బేగం, సుమతి, శ్రీదేవి, దివ్య జ్యోతి, రేణుక, రమేష్, కిషోర్ కుమార్, సురేష్ రాజు, బాలకృష్ణ, మహేష్ బాబు, కృష్ణమూర్తి, శివారెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, మోహన్ రెడ్డి, చంద్రమౌళి, శరత్, సత్తిరెడ్డి, విజయ్ కుమార్, కేశప్ప, నగేష్, సుజాత, మల్లికార్జున, మరియు ఎంఆర్సి సిబ్బంది నాగరాజు, మిత్రులు హనుమంత రెడ్డి, ఈశ్వరప్ప, సత్యనారాయణ, విజయ్ పాల్గొన్నారు.

## రామచంద్ర కుమారుడు కార్తీక్ జన్మదినం

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** మండలంలోని రెడ్డి చెరువు పల్లి గ్రామ పంచాయతీ తమ్మినా యని పల్లి రామచంద్ర కుమారుడు కార్తీక్ కి పుట్టిన రోజు సందర్భం



గా రామచంద్ర స్నేహితులు శ్రేయభిలాసులు కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలియజేశారు.

## హ్యాండ్ క్రాఫ్ట్ రాష్ట్ర డైరెక్టర్‌కు సన్మానం

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** హ్యాండ్ క్రాఫ్ట్ రాష్ట్ర డైరెక్టర్ గా గోరంట్ల మండలం కు చెందిన బలిజ సంఘం నాయకులు, టీడీపీ సీనియర్ నాయకులు సోమశేఖర్ ను రాష్ట్ర



ప్రభుత్వం నియమించిన శుభ సందర్భంగా శుక్రవారం గోరంట్ల లోని ఆయన స్వగృహంలో సోమందేపల్లి మండలం శ్రీ సజ్జ గంట రంగనాథ స్వామి బలిజ సంక్షేమ సంఘం నాయకులు దుశ్యాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు అశ్వర్థప్ప, ఉపాధ్యక్షులు గుడిపల్లి రమణప్ప, మాజీ అధ్యక్షులు జవాజి రమేష్, నవీన్ కుమార్, ఎల్ ఐ సి రంగనాథం, రామదాసు, శ్రీనివాసులు, అగ్రహారం చలపతి, కొత్తపల్లి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద యువతికి పెళ్లి సామాగ్రి పంపిణీ

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** జమియత్ ఉలమా ఏ- హింద్ గోరంట్ల కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని మక్కా మసీదు ప్రాంతంలో కాపురం



ఉంటున్న గొల్లపల్లి చాంద్ బాషా కుమార్తె నిఖా సహాయార్థంగా బీరువా మరియు మంచము తదితర పెళ్లి సామాగ్రి నీ కమిటీ సభ్యులు అందజేశారు. పెళ్లి కుమార్తె తండ్రి సహాయం చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. నిరుపేదలకు సహాయం అందించడంలో జమియత్ ఉలమా ఏ హింద్ గోరంట్ల ఎల్లప్పుడూ ముందుంటుందని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమియత్ ఉలమా ఏ హింద్ గోరంట్ల మండలం అధ్యక్షులు మౌలానా షఫీవుల్లా, ఉపాధ్యక్షులు మౌలానా అబ్దుల్లా మరియు మౌలానా ముజీబ్, జాయింట్ సెక్రటరీ ముఖ్తియార్, ఆటో ముస్తు, కరీముల్లా, అల్తాఫ్ పాల్గొన్నారు.

## నేటి నుంచి వాజ్‌పాయ్ స్మారక టోర్నమెంట్ క్వార్టర్స్ పోటీలు

**శ్రీసత్యసాయి జిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలోని ఆర్డిటి మైదానంలో శు



క్రవారం 17వ రోజు, అటల్ బిహారి వాజ్‌పాయ్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ సీజన్-2 పోటీలు ఉత్కంఠ భరి తంగా కొనసాగాయి. తొలి మ్యాచ్ బ్లూ క్యాప్స్ మరియు మైట్ వారియర్స్ జట్ల మధ్య సజావుగా జరిగింది. ఈ మ్యాచ్‌కు బీజేపీ నాయకులు పోతుకుంట రాజు టాస్ వేసి ప్రారంభించారు. బ్యాటింగ్‌లో మొదలైన బ్లూ క్యాప్స్ జట్టు 72 పరుగులకే ఆలౌట్ అయింది. అనంతరం లక్ష్య ఛేదనలోకి దిగిన మైట్ వారియర్స్ జట్టు అద్భుతమైన ఆటతీరుతో కేవలం 6 వికెట్లు కోల్పోయి 73 పరుగులు సాధించి, 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ పోరులో మైట్ వారియర్స్ జట్టుకు చెందిన చెన్న అద్భుతమైన ప్రదర్శనతో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. విజేతకు ధర్మవరం బీజేపీ నాయకులు జ్ఞాపికలను అందజేసి సత్కరించారు. శనివారం నుండి టోర్నమెంట్‌లో క్వార్టర్ ఫైనల్స్ మ్యాచ్‌లు మరింత ఉత్కంఠభరితంగా ప్రారంభం కానున్నాయని, ధర్మవరం క్రీడాభిమానులు ఈ పోటీలను ప్రత్యక్షంగా వీక్షించి జట్లను ఉత్సాహపరచాలని నిర్వాహకులు కోరారు.

## నేడు తెదేపా సమావేశానికి హాజరు కండి

**కుచి రామోహన్ పిలుపు**

**తాడిమర్రి, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ బాధ్యుడు పరిటాల శ్రీ రామ్ ఆదేశాల మేరకు నేడు ధర్మవరం తెదేపా కార్యాలయం నందు నేడు జరిగే తెదేపా పార్టీ సమావేశం తెదేపా శ్రేణులు హాజరు కావాలి తెదేపా పార్టీ మండల కన్వినర్ కుచి రామోహన్ శుక్రవారం నాడు ఓ ప్రకటనలో కోరారు. ఈ సమావేశం మధ్యాహ్నం 3 గంటల నుండి ప్రారభం అని మధ్యాహ్నం గ్రామ కమిటీ బీసీ సెల్, ఎస్సీ సెల్, ఎస్టీ సెల్, మైనార్టీ సెల్ తెలుగు యువతపార్టీ నాయకులు, కార్యకర్తలు తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన కోరారు.

## విలువలతో కూడిన విద్యను అందించాలి..

**షిరిడి సాయి విద్యానికేతన్ అధినేత ముత్యాలప్ప**
**ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం..**

**రామగిరి మేజర్ న్యూస్** విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించినప్పుడే సరైన సమాజం తయారు చేయ గలమని శిరిడి సాయి విద్యానికేతన్ అధినేత చల్లగుండ్ల ముత్యాలప్ప ఉపాధ్యాయులకు సూచించారు. శుక్రవారం



ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఉన్నారు. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ టీచర్ విద్వాన్ గుగ్గిళ్ళ రాజా ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులకు ఆటల పోటీలు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహించి, బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా విచ్చేసిన అతిధులు మాట్లాడుతూ చాలా విలువైనది అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థులు డెంటిస్ట్ నాగభూషణ, కానిస్టేబుల్ శివకుమార్ హాజరయ్యారు.

## మంత్రి సవితమ్మకు చీరను బహూకరించిన సత్యనారాయణ

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల పట్టణానికి చెందిన దేవాంగం సత్యనారాయణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ మరియు చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్ సవితమ్మ కు మర్యాద పూర్వకంగా కలిశారు. అలాగే మాజీ సర్పంచ్ నిమ్మల చంద్రశేఖర్ మరియు మండల నాయకులు నిమ్మల శ్రీధర్ ఆధ్వర్యంలో పూలమాల వేసి సొంతంగా నేసిన పట్టుచీరను సమర్పించారు.



# స్కూల్ కాంపౌండ్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నిర్మాణాన్ని చేపడితే వ్యతిరేకిస్తాం

## ఎమ్మెల్యే తక్షణం స్పందించి, దాతలు ఇచ్చే భూమిని పరిశీలించాలని కోరుతున్నాం : సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : కుందుర్పి మండలంలోని ఎనుములదొడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి భూమి ఇవ్వడానికి దాతలు పోటీపడు తున్న స్కూలు ప్రహరీ గోడ ఆవరణలో నిర్మాణాన్ని చేపట్టాలన్న ఆలోచన నిర్మించుకోవాలని, కాంపౌండ్ లో నిర్మాణం చేపడితే గ్రామ ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాలు ఇతర రాజకీయ పార్టీ నాయ కులు వ్యతిరేకిస్తామని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్ హెచ్చరించారు. శుక్రవారం కళ్యాణదుర్గంలోని ఎస్వీఎస్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు హనుమంతు, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి బుడెన్ గ్రామ ప్రజలు విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరం కుందుర్పి మండలం ఏనుములదొడ్డి గ్రామంలో ఆరోగ్య కేంద్రం శాంక్షన్ అయిందని, గ్రామ ప్రజలు భూమిని దానం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు తాసిల్దార్, ఆర్డీవో, జిల్లా కలెక్టర్, తోపాటు డి ఎం హెచ్ ఓ తదితరులకు వినతిపత్రం అందజేశారు అన్నారు. ఎంఈఓ, డిఈఓ సైతం స్కూల్లో వద్దని చెప్పారు అన్నారు. అయినా కొంతమంది ఫ్యూడల్ పెత్తందారి భావజాలంతో స్కూల్ ఆవరణలోనే నిర్మించడానికి సిద్ధపడ్డారని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాము అన్నారు. 40 సంవత్సరాల క్రితమే స్కూల్ అక్కడ నిర్మాణం జరిగిందని, 11సంవత్సరాల కింద ప్రహరీ గోడ నిర్మించారు అన్నారు. స్కూలు ఆవరణలో ఎటువంటి ఇతర నిర్మాణాలు చేపట్టకూడదని హైకోర్టు ఉత్తర్వులు స్పష్టంగా ఉన్న, అక్కడే నిర్మాణం చేపడతాము అని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. స్థల దాతలు లేకపోతే అక్కడ నిర్మాణం చేపట్టిన ఇబంది లేదని వారు అన్నారు. ఎమ్మెల్యే తక్షణం స్పందించి దాతలు ఇస్తామన్న భూమి పరిశీలనకు ఆదేశాలు ఇవ్వాలని వారు కోరారు. కొంతమంది స్వార్థ ప్రయోజనాల కోసం, విద్యార్థుల భవిష్యత్తును పణంగా పెట్టి స్కూల్ ఆవరణలోనే ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి పూనుకుంటే విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ ప్రజలు, విద్యార్థి ఉపాధ్యాయ సంఘాలు రాజకీయ పార్టీలను కలుపుకొని ఉద్యమిస్తామని, గ్రామ ప్రజలతో కలిసి న్యాయపోరాటం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు నాగరాజు, బొమ్మలింగ, తిప్పేస్వామి, దినేష్, ఆనంద్, ఆంజనేయులు, బాధపల్లెప్ప, రామచంద్ర, శ్రీరాములు, బాబు, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా 28వ వర్ధంతి సభ



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : నోబెల్ బహుమతి గ్రహీత, సంఘ సేవకురాలు మదర్ తెరిసా 28వ వర్ధంతిని ప్రజావేదికలు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మొదటగా చిత్ర పటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి అర్పించారు. ఆమె సేవలు చిరస్మరణీయం అని, రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహీత చల్లా కిషోర్ చౌదరి స్థానిక చల్లా కాంప్లెక్స్ లో జరిగిన సమావేశంలో తెలిపారు. ప్రపంచ దేశాలలో ముఖ్యంగా భారతదేశములో విశేషమైన సేవలు కుష్ఠు రోగులకు అందించారన్నారు. ఆమె సేవలకు గుర్తింపుగా అత్యున్నతమైన పురస్కారం నోబెల్, భారత రత్న, సెయింట్ హుడ్ తోగౌరవించినారు. ఎక్కడ యూగోస్లేవియా లో జన్మించి, భారతదేశంలోనే కలకత్తాలో తన తనువును చాలించిన మదర్ థెరిసా యొక్క జయంతి ఆగస్టు 26వ తేదీన, సెప్టెంబర్ 5న ఆమె వర్ధంతి కార్యక్రమాలు అన్ని ప్రభుత్వ కార్యాలయలలో, పాఠశాలలో, కళాశాలలో, ఆసుపత్రులలో అన్ని చోట్ల జరిగితే నేటి తరం పిల్లలు ఆమె జీవితాన్ని ఆదర్శంగా తీసుకొంటారని అందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు గైకొనేలా జీఓ విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహీత చల్లా కిషోర్ చౌదరి, జర్నలిస్ట్ లింగ ప్రసాద్, పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లికార్జున, సెక్రటరీ తిప్పేస్వామి, ఇన్ఫినిటీ ట్రస్ట్ చైర్మన్ బద్దె నాయక్, ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయులు కిరణ్ చౌదరి, హిందీ నరసప్ప ఫౌండేషన్ ఓబుళ రాజు, నారాయణ, మాజీ సర్పంచ్ కరణం మల్లికార్జున బాబు, వార్డెన్ నాగరాజు, లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ పగడాల మల్లికార్జున, రోజ్లీ రాజేష్ ఇన్ఫిస్ ఫౌండేషన్ విజయ్ కిషోర్, వన్నూర్ స్వామి, విలేకరి రఘు, వెటర్నరీ మల్లి, మెడికల్ సోము, బాబా, మదర్ థెరిసా మహిళా సంఘ అధ్యక్షురాలు సెలిన చౌదరి, ప్రో ఇన్ లైన్ జిమ్ నిర్వాహకుడు నవీన్ తదితరులు పాల్గొని ఘనంగా శ్రద్ధాంజలి అర్పించారు.



# భక్తి శ్రద్ధలతో మిలాద్ ఉన్ నబి పర్వదినం



యాడికి, మేజర్ న్యూస్ : మండలంలోని యాడికి రాయల చెరువు వేములపాడు నిట్టూరు చందన తదితర గ్రామాలలో శుక్రవారం ముస్లిం సోదర సోదరీమణులు మీలాద్ ఉన్ నబి పర్వదినాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించు కున్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో మక్కా మదీనా నమూనా లను ప్రదర్శన గావించారు. ఈ సందర్భంగా మిలాద్ ఉన్ నబి పర్వదిన విశిష్టతను గురించి మత పెద్దలు భక్తులకు విశదీకరించారు. మూఢనమ్మకాలతో, నిరక్షరాస్యతతో, వివిధ దురాచారాలతో కుసంస్కారాలు, కరువు కాటకాలతో, ప్రకృతి విలయతాండవం చేసే సందర్భంలో అవతరించిన మహనుభావుడు మహమ్మద్ ప్రవక్త అని మత పెద్దలు ఉద్బోధించారు. సత్యనిష్ఠ, ధర్మం, న్యాయం, దానధర్మాలు, ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టడం అల్లా యందు భక్తి విశ్వాసాలు ఉంచడం అంకితభావంతో ఆయనను ప్రార్థించడం తదితర ఆధ్యాత్మిక వచనాలు గురించి ముస్లిమ్ సోదరులకు వివరించారు. 1500 సంవత్సరాలు మహమ్మద్ ప్రవక్త ఇస్లాం మతం ముస్లిం భక్తులు అనే అంశం మీద మత పెద్దలు భక్తులకు ఉద్బోధించారు. ప్రార్థన ఆలయాలను రంగురంగుల విద్యుత్ దీపాలతోనూ బెలూన్లతోనూ భక్తులు ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. మిలాద్ ఉన్ నబి పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం, శుక్రవారం ముస్లిములు ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. శుక్రవారం ఆయా గ్రామాలలో మహమ్మద్ ప్రవక్త యొక్క జీవిత చరిత్రను విశదీకరిస్తూ ఆయనను స్తుతిస్తూ వివిధ ఆధ్యాత్మిక వచనాలు వల్లిస్తూ పురవీధుల గుండా ర్యాలీగా వెళ్లారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.



# ముఖ్యమంత్రి జిల్లా పర్యటన విజయవంతం చేద్దాం

ఉరవకొండ, మేజర్ న్యూస్ : నియోజకవర్గ మండల కేంద్రం నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ నెల 10న నిర్వహించే సూపర్ సిక్స్ సూపర్ హిట్ బహిరంగ సభను విజయవంతం చేద్దామని తెదేపా అనంత జిల్లా ఉపాధ్యక్షులు రేగాటి నాగరాజు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దేవినేని పురుషోత్తం, పార్టీ మండల కార్యదర్శి జంగిడి గోవిందు, ఏళ్ల తిమ్మప్ప, నాయకులు ప్యారం కేశవానంద, మాజీ వైస్ ఎంపీపీ పెద్దకోట్ల రాజేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో తెదేపా నాయకులు, కార్యకర్తలతో కలిసి సమావేశం నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ అనంతపురం నగరం శ్రీనగర్ కాలనీలో ఉన్న జీఎంఆర్ గ్రౌండ్ ఇంద్రప్రస్థ ప్రజా వేదిక వద్ద ఈనెల 10వ తేదీన రాష్ట్రస్థాయి సూపర్ సెక్స్, సూపర్ హిట్ సభ నిర్వహించనున్నట్లు గుర్తు చేశారు. ఈ బహిరంగ సభకు ముఖ్యమంత్రి తో పాటు మంత్రులు, శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు భారీగా హాజరవుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు సభకు నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులను తరలించడం ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మాజీ ఎంపీపీలు కె. జె కుల్లాయప్ప, సి నాగేశ్వరరావు, సుంకు రత్నమ్మ, ఎం రామాంజనేయులు, శంకర సుదర్శన్, పల్లా నరసింహులు, వన్నారెడ్డి, కురుబ రమేష్, తాజుద్దీన్, బి గోపాల్, చంద్రమౌళి, కుమారస్వామి, ఎన్ సరేష్, రాజగోపాల్, వడ్డే లాలుస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్ పట్టణంలో సయ్యద్ అబ్దుల్ వాహబ్ ఖాద్రి ఆధ్వర్యంలో మహమ్మద్ ప్రవక్త 1500వ సంవత్సరం జన్మదిన (ఈద్ మీలాద్ ఉన్ నబీ) వేడుకలను శుక్రవారం ఉదయం ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పుట్టినరోజుకు చిహ్నంగా జెండా ఊరేగింపు మదిన మస్జిద్ నుండి ప్రారంభమై మెయిన్ రోడ్ ద్వారా బస్టాండ్ ఆవరణాన్ని చుట్టుకుని దివాను రాహమూతులాలై దర్గాకు చేరుకొని అక్కడ దరూదే ఫాతిహా జరిగింది. హజరత్ అబ్దుల్ వహాబ్ ఖాద్రి మొహమ్మద్ ప్రవక్త గొప్పతనాన్ని గురించి ప్రవచనం చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం ప్రత్యేకంగా ప్రవక్త మహమ్మద్ పవిత్ర కేశాలను భక్తుల దర్శనార్థం ప్రదర్శించారు. ఈ సందర్భంగా అనేక మంది భక్తులు పాల్గొని దీవెనలు పొందారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ ముర్షిద్ పీర్ ఖాద్రి, సయ్యద్ ముర్తుజా పీర్ ఖాద్రి, నేమ్ తుల్లా ఖాద్రి, మాజీ సర్పంచ్ ఫక్రుద్దీన్ సాబ్, ఎంసి శర్మాస్ మరియు భక్తులు శర్మాస్, ముస్తఫా పాల్గొన్నారు.

# దేవాలయ ధర్మకర్తగా గాజుల విజయకుమార్ నియామకం



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్ మండల పరిధిలోని మాల్యం గ్రామ నందు గల శ్రీ కల్లేశ్వర స్వామి దేవాలయం నూతన ధర్మకర్తగా గాజుల విజయకుమార్ శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాయదుర్గం శాసనసభ్యులు కాల్వ శ్రీనివాసులు ఎండోమెంట్ అధికారులు ఇచ్చేశారు. ఎండోమెంట్ అధికారినిచే నూతనంగా ఎన్నికైన ధర్మకర్త గాజులు విజయకుమార్ మరియు సభ్యులను ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం నందు రాయదుర్గం శాసనసభ్యులు కాలువ శ్రీనివాసులు మాట్లాడుతూ మాల్యము అభివృద్ధికి ఆరకోట్ల రూపాయలు రూపాయలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు అయినాయని తెలిపారు. ఈ నిధులతో వేదవతి హగిరి కాజువె అభివృద్ధి పనులు ప్రారంభిస్తామన్నారు. శ్రీ కల్లేశ్వర స్వామి దేవాలయం అతి పురాతమైనదని ఆయన తెలిపారు ఈ దేవాలయాభివృద్ధికి తోడ్పడుతామని సందర్భంగా తెలియజేశారు. గతంలో కూడా దాదాపు 25 సంవత్సరాల పాటు గాజుల ఫ్యామిలీ ధర్మకర్తగా ఉంటూ ఆలయ భూములు రక్షణ అయితేనేమి అభివృద్ధి అయితేనేమి ఎంతో కృషి చేశారు. చాల్లే ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లాలెప్ప, మరియప్ప, శరభన్న గౌడ, జయరాం చౌదరి, సుదర్శన్, గాజుల నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# బెలుగుప్ప గ్రామంలో ఘనంగా మిలాద్ ఉన్ నబి వేడుకలు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : ఇస్లాం మతాన్ని స్థాపించిన చివరి ప్రవక్త మహమ్మద్ జన్మదిన పురస్కరించుకొని ముస్లింలు ఈద్ మిలాద్ ఉన్ నబిగా పండగ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండలంలో సమీపంలో ఉన్న దర్గాలో ప్రార్థనలు నిర్వహించారు. అనంతరము ముస్లింలు మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త దేవుని నుంచి వచ్చిన దూత అని నమ్ముతామని, దయ ధర్మబద్ధమైన జీవితాలని ఎలా జీవించాలో ప్రజలకు చూపించడానికి మహమ్మద్ ను అల్లాహ్ పుట్టించాడని విశ్వసిస్తామని, మహమ్మద్ ప్రవక్త బోధలైన సోదరత్వం, కరుణ, ధార్మిక చింతన, సర్వ మానవ సమానత్వం, ఐకమత్యం, మానవాళి కి సదా అనుసరణీయము భక్తి, శ్రద్ధలతో ఈ పండగ జరుపుకుంటామని ముస్లిం సోదరులు తెలిపారు. అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఘనంగా పండగ జరుపుకున్నారు.

# ఎరువుల కొరత లేకుండా చూడాలి

- రైతాంగానికి ఎరువులు అందించకపోవడం పోవడం విచారకరం
- 8న మండల కేంద్రాలలో నిరసన కార్యక్రమాలు
- సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం. వేమయ్య యాదవ్




కదిరి టౌన్, మేజర్ న్యూస్: రైతులకు యూరియాను అందిం చడంలో ప్రభుత్వం విఫలమైందని సిపిఐ జిల్లా కార్యదర్శి యం. వేమయ్య యాదవ్ ఆరోపించారు. శుక్రవారం పట్టణ సిపిఐ కార్యా లయంలో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతాంగానికి సకాలంలో ఎరువులు అందించకపోవడంశోచనీయమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు రైతుల సమస్యలు పరిష్కరిం చడంలో విఫలమయ్యాయని, అధి కారంలోకి రాకముందు రైతే రాజు,రైతు లేనిదే రాజ్యము లేదని ప్రగల్భాలు పలికారని, అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలు తుంగలో తొక్కరని విమర్శించారు. ప్రభుత్వ విధానాల కారణంగా రైతులు ప్రతి యేటా అప్పుల ఊబిలో కూరుకుపో యారన్నారు. ఈ స్థితిలో ఆత్మ హత్యలు చేసుకుంటు న్నారని వాపోయారు.జిల్లాలోని ప్రతి రైతుకు ప్రత్యామ్నాయ నాణ్యమైన విత్తనాలు ఉచి తంగా అందించి జిల్లాకు తగినంత యూరియా రైతులకు అందుబాటులో ఉంచాలని ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభు త్వం వ్యవసాయ విద్యుత్ మోటార్ల కు,స్మార్ట్ మీటర్లు బిగించే పక్రియను తక్షణం రద్దు చేయా లన్నారు. ఎన్నికల వాగ్దానంగా ప్రకటిం చిన ప్రతి రైతుకు రూ. 20వేలు సాగుసాయం తక్షణం విడుదల విడుదల చేయాలన్నారు. నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో రైతులతో ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలు చేపడ తామని హెచ్చరించారు. ఈనెల 8న జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామని రైతులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి నల్లజోడు పవన్ టౌన్ సహాయ కార్యదర్శి మనోహర్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రమణ పాల్గొన్నారు.

## శోభాయాత్రగా పురంలో గణేష్ నిమజ్జనం

- శ్రీ ఆంజనేయస్వామి వేషధారణలో ప్రత్యేక ఆకర్షణగా చరణ్ రాజు



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురంలో గణపతి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా గణేష్ నిమజ్జనం శోభాయాత్ర అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా శ్రీ ఆంజనేయస్వామి వేషధారణలో పట్టణానికి చెందిన చరణ్ రాజు ప్రత్యేక అలంకరణతో అందరిని ఆకర్షించారు. పెద్ద ఎత్తున యువత సెల్ఫీలు దిగారు. ఈ సందర్భంగా చరణ్ మాట్లాడుతూ ప్రతి ఏడాది వినాయక చవితి పండుగను పురస్కరించుకుని ఏదో ఒక అద్భుతమైన వేషధారణలో అందరిని ఆనందపరుస్తూ తన కళా పోషణను ప్రచురిస్తుంటానని అన్నారు.

## కదిరిలో ఘనంగా మిలాద్- ఉన్ -నబి వేడుకలు

- శాంతి ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే కందికుంట



కదిరి, మేజర్ న్యూస్ :ముస్లింల దైవం మహమ్మద్ ప్రవక్త జన్మదినం ను పురస్కరించుకొని ప్రతి ఏడాది మిలాద్ ఉన్ నబి వేడుకలను ముస్లిం సోదరులు శుక్రవారం ఘనంగా నిర్వహించు కోవడం జరిగింది. అందులో భాగంగా మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు, మత పెద్దలు పట్టణం లో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పాల్గొన్నారు. పట్టణంలోని మదనపల్లి రోడ్డు లో ఉన్న నానా దర్గా లో ప్రార్థనలు నిర్వహించి అనంతరం ర్యాలీని ప్రారంభించారు. పట్టణంలోని జీవి మాను కూడలి, ఇక్బాల్ సర్కిల్, తేరు బజార్, హిందూపురం క్రాస్, టవర్ క్లాక్ సర్కిల్, వేమారెడ్డి కూడలి, అంబేద్కర్ పూలే సర్కిళ్ళ మీదు గా తిరిగి నానా దర్గా ప్రాంతంలోని అమి నియా మసీదు వద్దకు చేరుకుంది. శాంతి ర్యాలీలో పాల్గొన్న ముస్లిం లకు, ఎమ్మెల్యే కందికుం టకు, బందోబస్తు చర్యలు చేపట్టిన పోలీసులకు మిలాద్ కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలతో పాటు ముస్లింలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# సోషలిజంతోనే సంపూర్ణ ప్రజా స్వాతంత్ర్యం

- రాజ్యాంగం లౌకికితత్వ పరిరక్షణ ఎర్రజెండా లక్ష్యం
- సీతారాం ఏచూరి వర్ధంతి సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వి.రాంభూపాల్

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్:** సమాజంలో దోపిడీ, వివక్ష, పెట్టుబడీదారీ, భూస్వామ్య వ్యవస్థ రూపుమాపి సమానత్వం ప్రజలందరికీ కూడు, గూడు, గుడ్డను అందించేలా సోషలిజం దేశాన్ని స్థాపించుకున్నప్పుడే ప్రజలకు సంపూర్ణమైన స్వాతంత్రం వచ్చినట్లు అవుతుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి.రాంభూపాల్ పేర్కొన్నారు. సిపిఎం అఖిలభారత మాజీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సభను అనంతపురం సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం అనంతపురం జిల్లా కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద నిర్వహించారు. లలిత కళాపరిషత్ నుంచి ఏచూరి చిత్రపటం చేతబట్టి ఎర్రజెండాల నడుమ భారీ ర్యాలీ నిర్వహించారు. సిపిఎం నగర కార్యదర్శి వి.రామిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన బహిరంగ సభకు ముఖ్య అతిథిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్, అనంతపురం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప ముఖ్య అతిథులుగా హాజరై ఏచూరి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాంభూపాల్ మాట్లాడుతూ దేశంలో మతతత్వం, కార్పొరేట్, ప్రయివేటీకరణ, దోపిడీ వ్యవస్థ నిర్మూలనకు ఎర్రజెండా ఆయుధంగా చేసుకుని సీతారాం ఏచూరి పోరాటాలు చేశారని గుర్తు చేశారు. ఆయన తుది శ్వాస విడిచే వరకు ప్రజల పక్షాన గొంతెత్తిన పోరాడిన గొప్ప నేత అన్నారు. ప్రస్తుతం దేశంలో మోడీ ప్రభుత్వం కార్పొరేట్, ప్రయివేటీకరణ విధానాలు అమలు చేస్తూ రాజ్యాంగం, లౌకికతత్వాన్ని ఆటకం కలుగుతోం దన్నారు. యువత భవిష్యత్ అంధకారంగా తయారైందన్నారు. సాఫ్ట్‌వేర్ రంగం కూదేలై ఉద్యోగాలు ఊడిపోయి ఉపాధిని కోల్పోయి రోడ్డున పడుతున్నారని తెలిపారు. ఎన్నికల కమిషన్ భ్రష్టు పట్టిందన్నారు. ఆంధ్రుల ఆత్మాభిమానికి ప్రతిభింబంగా నాడు ఎన్టీఆర్ నిలిచిన గొప్ప చరిత్ర రాష్ట్రానికి ఉందన్నారు. నేడు అధికార, ప్రధాన ప్రతిపక్షాలు రెండు మోదికి మోకరిల్లుతుండటం రాష్ట్ర ప్రజల




ధౌర్భగ్యం అన్నారు. మోడీ ఆదేశాలు శిరసావహిస్తూ ప్రజలపై భారాలు మోపుతుండటం దుర్మార్గంగా ఉందన్నారు. రాష్ట్రంలో మహిళలపై దాడులు అత్యాచారాలు జరుగుతున్నా పట్టించుకునే తీరిక పాలకులకు లేదన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రయివేటీకరణ చేస్తున్న మాట్లాడే పరిస్థితి లేదన్నారు. ట్రంప్ నా స్నేహితుడని గొప్పలు చెప్పుకునే మోడీ ఎర్రజెండా మోస్తున్న కమ్యూనిస్టులను చైనా కుక్కలంటూ నాడు హేలన చేశాడని, అదే మోదీ కమ్యూనిస్టు దేశాలైన చైనా, రష్యా అధ్యక్షులను కలిసి ఒకరినొకరు ఇచ్చిపుచ్చుకునే సంప్రదాయం కొనసాగిద్ధామనే నూతన అధ్యాయం ఆరంభించాడని తెలిపారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప మాట్లాడుతూ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా వారం రోజుల పాటు వాడ వాడలా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏచూరి సేవలు కొనియాడుతూ పాలకులు చేస్తున్న అస్తవ్యస్థ విధానాలను ప్రజలకు తెలియజేసేందుకు ఈ కార్యక్రమాలు జరుపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాల రంగయ్య, ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా నాయకులు మన్నిల రామాంజినేయులు, ముత్తుజా, వెంకటనారాయణ, వలి, ప్రకాష్, ఇర్ఫాన్, మసూద్, గోపాల్, జీవా, ఓబులేసు, లక్ష్మినరసమ్మ, లక్ష్మినారాయణ, రాజు, గఫూర్, వెంకట, డేవిడ్ పాల్గొన్నారు.

# సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆదర్శం.. స్ఫూర్తిదాయకం

- జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్



పుట్టపర్తి. మేజర్ న్యూస్: ప్రతి ఉపాధ్యాయుడు ప్రతి విద్యార్థినిని భావిభారత పౌరునిగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర వహిస్తారని శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ అన్నారు.శుక్రవారం విద్యాశాఖ ఆధ్వర్యంలో పుట్టపర్తి రూరల్ మండల పరిధిలోని జగరాజుపల్లి మంగళకర పాఠశాల నందు డా. సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకుని గురుపూజోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఉపాద్యాయుడు, ప్రతి విద్యార్థి విద్యలో నిత్యాన్వేషణలో ఉండి ఉపాధ్యా యులు విద్యార్థులకు బోధన చేయాలన్నారు.ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థులను తీర్చిదిద్దడంలో కీలకపాత్ర వహిస్తారని, ప్రతి వ్యక్తికి తప్పక గురువు ఉంటాడన్నారు. పిల్లలను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలంటే ఒక ఉపాధ్యాయునికే సాధ్యమన్నారు. జ్ఞానాన్ని సంపాదించడానికి ఎన్నో మార్గాలు ఉన్నా ఉపాధ్యాయుడు లేకుండా జ్ఞానాన్ని సంపాదించడం ఉండదన్నారు.విద్యార్థులు ప్రతిక్షణం ఉపాధ్యాయులను స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కృష్ణప్ప, సర్వ శిక్ష ప్రాజెక్ట్ డైరెక్టర్ దేవరాజు, ఏపీ మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ సద్దలపల్లి గంగాధరప్ప, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు, ఏపీ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బుక్య కాలే నాయక్, ఏపీ ట్రైబల్స్ అడ్వైజరీ కౌన్సిల్ సభ్యులు సభావాత్ సోమ్లా నాయక్ ప్రసంగించారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కాబడిన 71 మంది ఉపాధ్యాయులకు ఘనంగా సత్కరించి జ్ఞాపికలను, ప్రశంసా పత్రాలను జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు.

### చెట్ల కింద నిలబడిపోయిన ఉపాధ్యాయులు:

గురుపూజోత్సవం కార్యక్రమాన్ని పుట్టపర్తి రూరల్ మండల పరిధిలోని జగరాజుపల్లి మంగళకర కళాశాలలో ఓ గది నందు జిల్లా కార్యక్రమాన్ని నిర్వహించడంతో ఉపాధ్యాయులు కూర్చోవడానికి స్థలం లేక హాలు వెలుపల ఉన్న చెట్ల కింద నిలబడిపోయారు. శ్రీ సత్యసాయి జిల్లాలోని 32 మండలాల నుంచి 71 మంది ఉపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసి, వారికి ఇక్కడ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. విశాలంగా ఉన్న భవనంలో కానీ బహిరంగ ప్రదేశంలో గానీ కార్యక్రమాన్ని నిర్వహించాల్సిన అధికారులు, చిన్న భవనంలో కార్యక్రమం ఏర్పాటు చేయడంతో కొద్ది మంది ఉపాధ్యాయులు మాత్రమే అక్కడ కూర్చున్నారు.

జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ఉపాధ్యాయులతో పాటు ఆయా పాఠశాలలకు చెందిన ఉద్యోగులు పెద్ద ఎత్తున అవార్డులు పొందిన ఉపాధ్యాయులను సన్మానించడానికి వచ్చినవారు కూర్చోవడానికి స్థలం లేక హాలు వెలుపల కల చెట్ల కింద గంటలకొద్ది నిలబడి పోయారు. గురుపూజోత్సవం కార్యక్రమానికి ప్రభుత్వం అవసరమైన నిధులు విడుదల చేసినప్పటికీ వాటిని సక్రమంగా వినియోగించి కార్యక్రమం నిర్వహించాల్సిన జిల్లా స్థాయి అధికారులు ఓ ప్రైవేటు కళాశాలలో తూతు మంత్రంగా నిర్వహించడంతో అధికారుల తీరుపై పలువురు విస్మయం వ్యక్తం చేశారు.

# నాయనపల్లిక్రాస్‌లో ఆగ్రో ఏజెన్సీ షాపును ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

## - యూరియా అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు
## - చీని పంటను పరిశీలించిన జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్

**శింగనమల,మేజర్ న్యూస్ :** యూరియా అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు ఉంటాయని, తగిన మోతాదులో యూరియా వాడకంపై రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సూచించారు. శుక్రవారం శింగనమల మండలంలోని నాయనపల్లిక్రాస్ లో ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహ ఆగ్రో ఏజెన్సీస్ షాపును జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. యూరియా స్టాక్ ఓపెనింగ్ బ్యాలెన్స్, అమ్మిన స్టాక్, బ్యాలెన్స్ తదితర అంశాలను నిశితంగా పరిశీలించి యూరియా లభ్యతపై, వాడకంపై స్థానిక రైతులతో మాట్లాడి జిల్లా కలెక్టర్ పలు సూచనలు అందజేశారు. ఇందులో భాగంగా మండల వ్యవసాయ అధికారి, మార్క్ ఫెడ్, సీఎస్డిటి, ఏఎస్ఐ, తదితర అధికారులు షాపులో జాయింట్ పరిశీలన చేశారు. ఈ సందర్భంగా షాపునకు ఎన్ని బ్యాగుల యూరియా వచ్చింది, ఎన్ని బ్యాగులు అమ్మారు, షాపులో ఏ రకాల పురుగు మందులు, ఎరువులు ఉన్నాయి, యూరియా ధర ఎంత, ఎన్ని బ్యాగులు అమ్మారు, ఈ ఏడాది ఎంత అమ్మారు, ఎన్నేళ్ల నుంచి యూరియా అమ్ముతున్నారు, రైతులు వచ్చి యూరియా అడుగుతున్నారా, రైతు సేవా కేంద్రంలో యూరియా ఉందా, తదితర వివరాలను షాపు యజమాని ఓబులు నాయుడుతో జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకుని షాపును తనిఖీ చేశారు. రైతులతో మాట్లాడుతూ పొలాల్లో ఏ పంట పెట్టారు, యూరియా పరిస్థితి ఎలా ఉంది, రైతులు ఎక్కువ యూరియా కావాలని అడిగితే ఏం చేస్తారు, తదితర వివరాలు ఆరా తీశారు. ఇక్కడ ఎలాంటి లోపదోషాలు కనిపించలేదన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యూరియా, ఇతర ఎరువులకు సంబంధించి ఎక్కడా ఇబ్బంది లేకుండా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. రైతులు ఎవరూ మోతాదుకు మించి యూరియా ఎక్కువ వాడరాదన్నారు. రైతులు ఎవరైనా అధికంగా యూరియా కావాలని అడిగినా పంటకు సరిపడా మాత్రమే తీసుకోవాలని తెలియజేయాలన్నారు. జిల్లాలో అగ్రికల్చర్, పోలీస్, సివిల్ సప్లై, రెవెన్యూ అధికారులతో జాయింట్ టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేసి యాదృచ్ఛికంగా కొన్ని షాపులను తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. ఆయా షాపుల ఓపెనింగ్ బ్యాలెన్స్, క్లోజింగ్ బ్యాలెన్స్, వేమెంట్, తదితర అంశాలను తనిఖీ చేసి.. ఆయా షాపులకు వస్తున్న రైతులతో ఫీడ్బ్యాక్ తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో సెప్టెంబర్ నెలలకు సంబంధించి 6,900 మెట్రిక్ టన్నుల యూరియా అవసరముంటే ఇప్పటికే 2,951 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉన్నదని, మొన్నకుడా 600 మెట్రిక్ టన్నుల యూరియా రావడం జరిగిందని తెలిపారు. తనతో పాటు జాయింట్ కలెక్టర్, జిల్లా అధికారులు మరియు గ్రామ స్థాయి అధికారులు కూడా ఎప్పటికప్పుడు పర్యటనలు చేస్తూ క్షేత్ర స్థాయిలో పరిస్థితిని తెలుసుకొని ఎక్కడ కూడా యూరియా గురించి ఆందోళన వద్దని అందరికీ సమాచారం తెలియజేస్తున్నామన్నారు. ఎక్కడ ఇబ్బందులు కలుగుతున్నాయో వాటిని పరిష్కారం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.



అనంతరం శింగనమల మండలంలోని పి.జలాలపురం గ్రామం పరిధిలో రైతు ఎన్.సుబ్బరాయుడు పొలంలో చీని పంటను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. చీని పంట విత్తనాలను ఎక్కడ కొన్నారు, ఎన్ని ఎకరాల్లో పంట సాగు చేశారు, తదితర వివరాలను రైతుని అడిగి తెలుసుకున్నారు. పంటకు వేరుకుళ్ళు తెగులు సోకగా, పంట వెరైటీకి జబ్బు తట్టుకునే శక్తి తక్కువగా ఉందని, ఇలాంటి వెరైటీ కొనరాదని రైతులకు తెలియజేయాలని, రైతులందరికీ ఈ విషయం తెలిసేలా ప్రచారం చేయాలని ఉద్యాన శాఖ డీడిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఏ రకమైన అంతర్ పంటలు సాగు చేయవచ్చు అనేది రైతులకు తెలపాలని సూచించారు. చీని పంటకు జబ్బు వస్తే ఏం చేయాలి, ఎలాంటి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలనేది రైతులకు ఎప్పటికప్పుడు సూచనలు అందజేయాలన్నారు. గ్రామస్థాయిలో అధికారులు యాక్టివ్ గా క్షేత్రస్థాయిలో తిరిగి రైతులతో మాట్లాడి తగిన సలహాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ డిడి ఉమాదేవి, ఏపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, మార్క్ ఫెడ్ డిఎం పెన్నేశ్వరి, తహశీల్దార్ శేషారెడ్డి, ఏఓ అన్వేష్ కుమార్, సీఎస్డీటీ చంద్రకళ, ఏఎస్ఐ చిదంబరయ్య, హార్టికల్చర్ అధికారి శైలజ, విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్ నేత్రావతి, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# మదర్ థెరిసా 28 వర్ధంతి

## - ఫ్రెండ్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద ప్రజలకు అన్నదానం

తలుపుల, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని చింతవనం దగ్గర బతుకుదెరువు వచ్చిన పేద ప్రజలకు, చిన్న పిల్లలకు మదర్ థెరిస్సా వర్ధంతి సంద ర్భంగా రూరల్ డెవలప్మెంట్ ఫ్రెండ్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం కార్య క్రమం నిర్వహించడం జరిగింది. ట్రస్ట్ సభ్యుడు మన్సూర్ మాట్లాడుతూ మా మదర్ థెరిస్సా భారత దేశంలో పుట్టలేదని, తన జాతి కాదు, ఏ స్వార్థము లేకుండా పేద ప్రజలకు, అనా థ లకు, రోగులకు తన జీవితాన్ని అంకితం చేసిన కరుణా మయు రాలు ఆన్నారు. అలాగే పది మందికి అన్నం పెట్టకపోవచ్చు కానీ ఒక్కరికి పెట్టు చాలుఅని గొప్ప నినా దం ఇచ్చిన మదర్ థెరిస్సా స్ఫూర్తితో రూలర్ డెవలప్మెంట్ ఫ్రెండ్స్ ట్రస్ట్ స్థాపిం చామని తెలియ జేస్తూ, ఈ ట్రస్ట్ ఎప్ప టికీ పేద ప్రజలకు ఆకలి తీరుస్తూ, సహాయం గా ఉంటుం దని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఎద్దుల రాముడు, మలహోత్ర, కళ్యాణ్, బావాజీ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**మడకశిర రూరల్ న్యూస్:** సత్యసాయి జిల్లా పుట్టపర్తి నందు ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం జరిగింది.దాదాపు 75 మంది ఉపాధ్యాయులకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రధానం చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ శ్రీ అభిషేక్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీకృష్ణప్ప,మరియు సర్వశిక్షా అభియాన్ ప్రాజెక్టు అధికారి శ్రీ దేవరాజు, విద్యాశాఖ ఏడీలు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా సత్యసాయి జిల్లా స్టేట్ టీచర్స్ యూనియన్ ఎస్,టి, యు,జిల్లా ప్రధాన కార్యదర్శి కోనంకి చంద్రశేఖర్ మరియు రాష్ట్ర కార్యదర్శి గవ్వల రామ్మోహన్ జిల్లా ఉపాధ్యక్షుడు ఆదినారాయణ జిల్లా కార్యదర్శులు సంపత్ కుమార్,వెంగమ నాయుడు, రవిచంద్ర కరియన్న సీనియర్ రిటైర్డ్ ఎస్టియు నాయకులు తిప్పన్న ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న ఎస్టియు నాయకులు తిప్పేస్వామి, సుధాకర్, మారుతి కుమార్, వర ప్రసాద్,లతో పాటు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న ప్రధానోపాధ్యాయులను పాఠశాల సహాయకులను ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులని సికందర్ ఉపాధ్యాయుని స్టేట్ టీచర్స్ ఆధ్వర్యంలో జగరాజుపల్లి మంగళకర పాఠశాలలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్టియు, నాయకులు క్రిష్టప్ప, విజయ్ కుమార్, రవినాయక్, జయ ప్రకాష్, జనార్ధన ,గంగులప్ప పాల్గొన్నారు

# ఇసుక అక్రమ రవాణాను అడ్డుకున్న బిజెపి నేతలు

పుట్టపర్తి.మేజర్ న్యూస్: పుట్టపర్తి చిత్రావతి నది నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా బిజెపి నాయకులు అడ్డుకున్నారు. ఇసుక అక్రమ రవాణపై పలు మార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో శుక్రవారం సాయంత్రం బిజెపి నేతలు జ్యోతి ప్రసాద్, సురేంద్ర బాబు, రామాంజనేయులు, క కుమార్,నారాయణ, మధుసూదన్ తదితరులు ఇసుక తరలింపు వాహనాలను అడ్డుకున్నారు. ఈ విధంగా ఇసుక తరలి వెళ్తే చిత్రావతిలో భూగర్భ జలాలు అడుగంటి పుట్టపర్తి ఎడారిగా మారే అవకాశం ఎంతో దూరంలో లేదని వాపోయారు. ప్రభుత్వ సెలవు దినాల్లో ఇసుక అక్రమ రవాణా పెద్ద ఎత్తున జరుగుతుందని, దీన్ని అరికట్టాలని స్థానిక ఎమ్మెల్యే కు విన్నవించారు. అక్రమ ఇసుక దారులను ఉక్కుపాదం అణిచివేయాలని తెలియజేశారు.



# వైసిపి నుండి భారీగా బిజెపిలో చేరికలు

## - రాయదుర్గం మున్సిపల్ వైస్ ఛైర్మన్ సహా, ఐదు మంది కౌన్సిలర్లు బిజెపిలోకి
## - కండువాలు వేసి ఆహ్వానించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రాయదుర్గం వైఎస్ఆర్సిపి నుండి శుక్రవారం బిజెపిలోకి భారీగా చేరికలు జరిగాయి. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ సమక్షంలో రాయదుర్గం నియోజకవర్గం చెందిన బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాపు రామచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో రాయదుర్గం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ శ్రీనివాస్ యాదవ్ తో పాటు 4,7,10,22,21 మునిసిపల్ వార్డ్ కౌన్సిలర్లు శ్రీనివాస్ రెడ్డి, షబ్బీర్, ఏటూరి రమేష్, డిష్ గోవిందరాజులు, వన్నూరప్ప, ఎంపీపీ సలహాదారుడు డబ్బుతి నాగిరెడ్డి, సీనియర్ నాయకులు రవీంద్రారెడ్డి శంకర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,కుమార్ రెడ్డి,గొల్ల రామాంజనేయులు బాబు పార్టీలో చేరారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు, పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై ఇతర పార్టీ నుంచి పెద్ద ఎత్తున బిజెపిలోకి చేరుతున్నారని కొనియాడారు. పార్టీలో చేరిన నాయకులను బిజెపి రాష్ట్ర, జిల్లా నాయకులు అభినందించారు.





# దేవత దెబ్బకు దొంగలు భయపడ్డారు.!

## – లెటర్ రాసి మరీ సంచిలో వేసి...

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని ముసలమ్మ దేవాలయంలో నెలరోజుల క్రితం చోరీకి గురైన హుండీ నగదును దుండగులు గతరాత్రి ఆలయ ఆవరణలో పడేసి వెళ్లిపోయారు పోలీసులకు సమక్షంలో ధర్మకర్త సుశీలమ్మ, సూర్యనారాయణ రెడ్డి, సింగిల్ గా విండో చైర్మన్ కేసన్న మాజీ సర్పంచ్ నారాయణస్వామి ఆధ్వర్యంలో ఉండి నగదును వెలికితీసి పోలీసుల సమక్షంలో లెక్కింపు చేపట్టారు. అయితే ఆ ఉండిని నలుగురు వ్యక్తులను చోరీ చేశామని తమ ఇంట్లో పిల్లలకు అనారోగ్యం చేయడంతో భయంతో అమ్మవారి డబ్బును ఆలయం దగ్గర వదిలేసి వెళ్లినట్లు దుండగులు ఒక లెటర్ రాసి సంచిలో వేసి వెళ్ళిపోయారు. పోలీసులు ఈ ఘటన పైన దర్యాప్తు చేస్తున్నారు. సీసీ కెమెరాలు పరిశీలిస్తున్నారు. ముసలమ్మ గుడిలో దుండగులు వదిలిపెల్లిన అమ్మవారి హుండీ సొమ్ము లెక్కించగా రూ. 1,86,486 రూపాయలుగా తేల్చారు. ఏది ఏమైనా నెల రోజుల తర్వాత దొంగలించిన వారే దేవత దెబ్బకు భయంతో ఆలయంలోపలే వదిలిపెట్టి వెళ్లడం మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# బురుడు గుంట శ్రీ దేవి మాతను దర్శించుకున్న సింగల్ విండో అధ్యక్షుడు



అమరాపురం మేజర్ న్యూస్: మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మండల సింగల్ విండో అధ్యక్షుడు, మాజీ మండల కన్వీనర్ గణేష్, మాజీ జెడ్పిటిసి కే నరసింహమూర్తి, మాజీ ఎంపీటీసీ తమ్మడేపల్లి చంద్రప్ప, క్లో క్లస్టర్ కన్వీనర్ చెన్నప్ప, మండల డీలర్ సంఘం అధ్యక్షుడు బంగారు పాల్యం తిప్పేస్వామి, బంగారప్ప, విరుపసముద్రం మంజున్న, విరుప సముద్రం కృష్ణమూర్తి, గురువప్ప, బిఎస్ నాగరాజు, తమ్మడేపల్లి హనుమంతరాయ, కాంతరాజు, అగ్రహారం సిద్దేష్, మారుతి, నారాయణ మరియు వారి సన్నిహితులతో కలిసి శ్రీ మాత బురుడు గుంట శ్రీదేవిని దర్శించుకున్నారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదలను స్వీకరించినట్లు వారు తెలిపారు.

# మిలాద్ ఉన్ నబి వేడుకల్లో సేవా కార్యక్రమాలు

హిందూపురం మేజర్ న్యూస్:- పట్టణంలో ముస్లిం మైనార్టీ లు ఎంతో పవిత్రంగా భావించే ఈద్,ఎ- మిలాద్ - ఉన్ నబి జన్మదిన వేడుకల్లో 29 వ వార్డ్ వైసిపి కౌన్సిలర్ రోషన్ అలీ సేవ కార్యక్రమాలు నిర్వహించి మానవత్వాన్ని చాటుకున్నారు, ఈ సందర్భంగా పట్టణంలో ప్రధాన వీధుల గుండా ముస్లిం మైనార్టీలు ర్యాలీ నిర్వహించిన సందర్భంగా ముక్కిడి పేట, ఎన్టీఆర్ సర్కిల్లో డ్రింకింగ్ వాటర్, వివిధ రకాల కూల్ డ్రింక్స్ పంపిణీ చేశారు, 28 వ వార్డ్ వైసిపి కౌన్సిలర్ రోషన్ అలీ ఎంతో దృఢ సంకల్పంతో గురువారం జరిగిన వినాయక నిమజ్జన కార్యక్రమంలో శుక్రవారం జరిగిన మిలాద్ ఉ న్ నబి జన్మదిన ర్యాలీలో కూల్ డ్రింక్స్ పంపిణీ చేసి మానవత్వం చాటుకున్నారు. హిందూ ముస్లిం అనే తారతమ్యం లేకుండా సేవా కార్యక్రమాల నిర్వహించడం పలువురు హర్షం వ్యక్తం చేశారు. తనకు ఉన్నంతలో అంతో ఇంతో సేవా కార్యక్రమాలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని కౌన్సిలర్ రోషన్ అలీ పేర్కొన్నారు.



# ఎంపీ మిథున్ రెడ్డి విడుదల కోసం ప్రత్యేక పూజలు

తనకల్లు, మేజర్ న్యూస్ : వైసిపి రాజంపేట ఎంపీ, ఉమ్మడి అనంతపురం జిల్లా మాజీ సమన్వయకర్త మిథున్ రెడ్డి త్వరగా బెయిల్ మీద విడుదలై కడిగిన ముత్యంలా బయటకు రావాలని కోరుతూ శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీ చౌడేశ్వరి దేవస్థానంలో వైఎస్ఆర్సిపి నాయ కులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ అశోక్ వర్ధన్ రెడ్డి, దేశాయి సంజీవరెడ్డి, భక్తవత్సల రెడ్డి, విజయలక్ష్మి, పూల శంకర, ప్రకాష్, బాబ్జాన్, బీఎస్ఎ కలాం, నిజాం, చంద్ర మోహన్, హరినాథ్ రెడ్డి, నరసింహారెడ్డి, మోహన, ముస్తఫా, సూర్యనారాయణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమలకు ఘన సన్మానం

మడకశిర మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు క్యాంపు కార్యాలయంలో శుక్రవారం జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు భక్తర్ సాబ్ ను రాష్ట్ర ముస్లిం మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమించడంతో నియోజకవర్గంలోని ముస్లిం మైనార్టీ నాయకులు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ను, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కీ శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భక్తర్ సాబ్ మాట్లాడుతూ, రాష్ట్ర ముస్లిం మైనార్టీ డైరెక్టర్ గా అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి యువ నాయకులు నారా లోకేష్ కు అదేవిధంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వాములకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి



శ్రీనివాస్ మూర్తి, పట్టణ కన్వీనర్ నాగరాజు, మున్సిపల్ చైర్మన్ నరసింహారాజు, మాజీ కౌన్సిలర్ ఫయాజ్, నజీర్, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సప్తగిరి కళాశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

హిందూపురం మేజర్ న్యూస్:-సప్తగిరి కళాశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజు సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సప్తగిరి డిగ్రీ , పీజీ కళాశాల ప్రిన్సిపల్ పి . శ్రీనాథ్ రెడ్డి, పరిపాలన అధికారి బి .గంగిరెడ్డి, సప్తగిరి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్ మంజునాథ్ , ఎన్ఎస్ఎస్ పిఓ లు ఎస్. పార్థసారథి, ఏ కేశవరెడ్డి ,బి రామకృష్ణ, జి ప్రకాష్ ఉపాధ్యాయులు ,వారి బృందం ,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనడం జరిగింది. మొదటగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల అలంకరించిన తరువాత ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సప్తగిరి డిగ్రీ , పీజీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ మన నడవడిక చక్క దిద్ది అక్షర జ్ఞానాన్ని ప్రసాదించి మంచి పౌరులుగా తీర్చిదిద్దే ఉపాధ్యాయులు అందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు, గురువు అనేవాడు అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానాన్ని పంచీ క్రమశిక్షణలో వచ్చి బడిలో పాఠాలే కాదు బతుకు పాఠాలు నేర్పిస్తాడని తెలియజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో పాల్గొన్న సప్తగిరి కళాశాలల పరిపాలనాధికారి బి గంగిరెడ్డి మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ 18 88 సెప్టెంబర్ 5న మద్రాస్




కు ఈశాన్యం గా 64 కిలోమీటర్ల దూరంలో ఉన్న తిరుత్తని లో తమిళనాడుకు వలస వెళ్లిన తెలుగు దంపతులు సర్వేపల్లి వీరస్వామి సీతమ్మ దంపతులకు జన్మించాడు , ఈయన భారతదేశంలోని అనేక విశ్వవిద్యాలయాలలో ప్రొఫెసర్ ప్రాధ్యాపకుడిగా ఉపకులపతిగా పనిచేశాడని, అదేవిధంగా వివిధ దేశాలలో భారత రాయబారిగా పని చేశాడని , 19 52 నుండి 1962 వరకు భారతదేశానికి మొదటి రాష్ట్రపతిగా, 1962 నుండి 1967 వరకు భారతదేశానికి రెండవ రాష్ట్రపతిగా పనిచేసిన భారతీయ రాజకీయవేత, తత్వవేత్త రాజనీతిజ్ఞుడని తెలియజేశారు.

# నగర పంచాయతీలో బార్ ఏర్పాటుకు రీ నోటిఫికేషన్

## – ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మురళీ కిషోర్

మడకశిర, మేజర్ న్యూస్: నగర పంచాయతీ పరిధిలో ఒక బార్ ఏర్పాటుకు రీ నోటిఫికేషన్ వెలువ డినట్లు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మురళీ కిషోర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈనెల 14వ తేదీ లోపు ఆసక్తి గల అభ్యర్థులు ఆన్లైన్ లో గాని, ఆఫ్లైన్లో గాని హైబ్రిడ్ పద్ధతులలో తమ దరఖాస్తులను సమర్పించాలన్నారు. 15వ తేదీన జిల్లా కేంద్రం పుట్టపర్తి ఎక్సైజ్ సూపరిండెంట్ కార్యాలయంలో లాటరీ పద్ధతిలో బార్ ను అభ్యర్థికి కేటాయించడం జరుగుతుందని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మురళీ కిషోర్ తెలిపారు. కాబట్టి ఆసక్తి గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.



# శ్రీ పేట వెంకటరమణ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ గా భగీరథ నవీన్ నియామకం

హిందూపురం మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలో వెలసిన భక్తుల పాలిట కొంగు బంగారమైన పేట శ్రీ వెంకటరమణ స్వామి దేవాలయం ట్రస్ట్ చైర్మన్ గా మరోసారి భగీరథ నవీన్ నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసారు. ఈ సందర్భంగా భగీరథ నవీన్ మాట్లాడుతూ పేట వెంకటరమణ స్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని, ఎల్లవేళలా భక్తులకు అందుబాటులో భక్తులకు సేవ చేయడానికి కృషి చేస్తానని తెలిపారు , శ్రీ పేట వెంకట రమణ స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్గా నియమించిన సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాల కృష్ణకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.





## దార్శనికుడు సర్వేపల్లి రాధాకృష్ణ..

**– ఎస్ ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు సుంకర రమేష్**

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : నగరంలోని కమలానగర్ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యాలయంలో భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి సొసైటీ వ్యవస్థాపకులు సుంకర రమేష్ అధ్యక్షత వహించి, సర్వేపల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎస్ ఆర్ హెూమ్ ట్యూషన్స్ ద్వారా ట్యూషన్స్ చెబుతూ మెగా డీఎస్సీకి ఎంపికైన జ్వాలాపురం అలేఖ్యను ఈ సందర్భంగా ప్రత్యేకంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎస్ ఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి మహేంద్ర, ధోని, చాందిని సభ్యులు సోనీ శిరీష ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వాలంటీర్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## అనంతలో ఘనంగా మిలాద్ ఉన్ నబి వేడుకలు



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అన్ని మతాలను గౌరవిస్తూ సమ భావంతో చూడడమే జనసేన మూల సిద్ధాంతం అని జనసేన రాష్ట్ర కార్యనిర్వాహణ ప్రధాన కార్యదర్శి, స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర డైరెక్టర్ భవాని రవికుమార్ అన్నారు. శుక్రవారం మిలాద్ ఉన్ నబీ వేడుకలను అనంతలో ఘనంగా నిర్వహించారు. ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ ర్యాలీ కార్యక్రమంలో జనసేన పార్టీ తరపున స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర డైరెక్టర్ పడుచూరి భవాని రవికుమార్ ఆధ్వర్యంలో స్థానిక క్లాక్ టవర్ వద్ద పెద్ద సంఖ్యలో ర్యాలీలో పాల్గొన్న ముస్లిం లకు వాటర్ బాటిల్స్ అందజేశారు. పలువురు ముస్లిం లను భవాని రవికుమార్ ఆలింగనం చేసుకొని మిలాద్ ఉన్ నబి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జనసేన నాయకులు గల్లా హర్ష, రమణ, రొల్ల భాస్కర్, కాలేశా, దరాజ్ భాష, మధు, సంపత్, జయకృష్ణ, చిన్న, వినయ్, వీర మహిళలు శైలజ, శరణ్య, అనసూయ, ఉష, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నూతన మార్కెట్ యార్డ్ చైర్మన్‌ను సన్మానించిన బీజేపీ నాయకులు



తాడిపత్రి, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలి నూతనంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ గా భూమా నాగరాగిణి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు శుక్రవారం చైర్మన్ స్వగృహం నందు భూమా నాగరాగిణి ని శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మైదుకూరు ఆంజనేయులు, జిల్లా కార్యవర్గ సభ్యులు బాల కంభగిరి, చెన్న రంగనాయకులు, పట్టణ ప్రధాన కార్యదర్శి ఓబిరెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## మిలాద్ ఉన్ నబీ ర్యాలీలో పాల్గొన్న హీరాపురం ఫయాజ్ బాష



తాడిపత్రి, మేజర్ న్యూస్:తాడిపత్రి పట్టణంలో మిలాద్ ఉన్ నబీ వేడుకలు ముస్లిమ్ సోదరులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.మహమ్మద్ ప్రవక్త జన్మదిన పురస్కరించుకొని వేడుకల్లో భాగంగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో వైయస్సార్సీపి రాష్ట్ర నాయకులు %ు% ఫయాజ్ భాషా ట్రస్ట్ చైర్మన్ హీరాపురం ఫయాజ్ భాషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదరులను ప్రతి ఒక్కరిని పలకరిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆ అల్లా దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.

## పుట్టపర్తి చిత్రావతి నదినుంచి అక్రమ ఇసుక తరలింపు..

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ పుట్టపర్తి చిత్రావతి నది నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను బిజెపి నాయకులు దుర్గమ్మ దేవాలయం వద్ద అడ్డుకున్నారు ఇసుక రవాణాపై పలుమార్లు అధికారులు దృష్టికి తీసుకెళ్లిన చర్యలు తీసుకోకపోవడం పట్ల వారు ఆగ్రహం వ్యక్తం చేశారు చిత్రావతి నదిలో ఇలాగే అక్రమ రవాణా కొనసాగితే కోవెలగుట్టపల్లి గ్రామం దగ్గర చెక్ డాం పడిపోయే ప్రమాదం ఉందని కోవెలగుట్టపల్లి గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే భూగర్భ జలాలు అడుగంటు పోవడంతో పుట్టపర్తి ఎడారిగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రభుత్వం సెలవు దినములు ఇసుక అక్రమ రవాణా అధికమవుతుందని దీనిపై స్థానిక ఇరిగేషన్ అధికారులు ఎమ్మెల్యే వెంటనే జోక్యం చేసుకొని అక్రమ



ఇసుక దారులను ఉక్కు పాదం అణిచివేయాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి ప్రతినిధి జ్యోతి ప్రసాద్ జిల్లా కోషధికారి సురేంద్రబాబు జిల్లా కార్యవర్గ సభ్యులు రామాం జనేయులు నారాయణ మధుసూదన తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మిలాద్ ఉన్ నబి జులుస్

రాయదుర్గం, మేజర్ న్యూస్: ప్రవక్త హజరత్ మొహమ్మద్ జన్మదినాన్ని పురస్కరించుకుని రాయదుర్గం పట్టణంలో శుక్రవారం " మిలాద్ ఉన్ నబి వ జులుస్ -ఎ- మొహమ్మది " వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం రాత్రి వివిధ మస్జిద్ లలో మత గురువులు, ప్రవక్త ఆదర్శ జీవితం గురించి బోధనలు చేశారు.శుక్రవారం ఉదయం బళ్లారి రోడ్డులోని మస్జిద్ గౌసే ఆజం నుండి మక్కా మదీనా నమూనా గల పవిత్ర కేశాల ప్రదర్శనతో భారీ జులుస్ ప్రారంభం అయింది. ఈ ఊరేగింపు బళ్లారి రోడ్డు నుండి ఆత్మకూరు వీధి, ఊరువాకిలి, వినాయకసర్కిల్, లక్ష్మీబజార్, కణేకల్లు రోడ్డు, కేబీ ప్యాలెస్ రోడ్డు, ఓబుళాచారి రోడ్డు మీదుగా తిరిగి గౌసే ఆజం వద్ద ముగిసింది. ముస్లిం సోదరులు నిర్వహించిన ఈ జులుస్ కార్యక్రమానికి వైఎస్సార్సీపీ నాయకులు గౌని ఉపేంద్ర రెడ్డి, టీడీపీ నాయకులు పసుపులేటి రాజు, కాంగ్రెస్ గౌని ప్రతాప్ రెడ్డి లు తమ సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా వారితో పాటు ప్రభుత్వ ఖాజీ మహమ్మద్ సైఫుల్లా సిరాజి మాట్లాడుతూ మిలాద్ ఉన్ నబి వేడుకలు రాయదుర్గం పట్టణంలో శాంతి, సౌభ్రాతృత్వంతో జరుపుకోవడం అభినందనీయమన్నారు. భారతదేశంలో అన్ని వర్గాల ప్రజలు సోదరభావంతో కలిసిమెలిసి జీవిస్తున్నామని, ఒకరి పండుగలను మరొకరు గౌరవించుకుంటూ పరస్పర సహకారంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. మిలాద్ ఉన్ నబీ వేడుకల సందర్భంగా మస్జిదే అహమ్మద్ రజా కమిటీ తరపున శనివారం నిర్వహించే మిలాద్ బ్లడ్ డొనేషన్ క్యాంప్ ను విజయవంతం చేయాలని కోరారు. సాయంత్రం ప్రవక్త మహమ్మద్ పవిత్ర కేశాన్ని దర్శనార్థం ఉంచగా, ముస్లిం లు భారీ సంఖ్యలో సందర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మస్జిదే గౌసే ఆజం కమిటీ సభ్యులు అబ్దుల్ వహాబ్, అబుబకర్ అజీజ్, అబ్దుల్ హమీద్, అస్లాం, ఇస్మాయిల్, ఫకృద్దీన్, ఎంఐఎం పట్టణ అధ్యక్షులు బ్రెడ్ శర్మస్ , లడ్డు మహమ్మద్ షఫీ, హబీబుర్ రహిమాన్, ఫైజుల్లా, నిజాముద్దీన్, మౌలానా ముజాహిద్ రజా, హఫీజ్ రహంతుల్లా, హఫీజ్ అమానుల్లా మరియు యువత పాల్గొన్నారు.




## శ్రీ సాయి విద్యానికేతన్ పాఠశాలలో గురుపూజోత్సవం

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం అశోక్ నగర్ శ్రీ సాయి విద్యానికేతన్ పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి జయంతి రోజైనా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకున్నారు. ఉపాధ్యాయ దినోత్సవ రోజున ఉత్తమ ఉపాధ్యాయ ఉపాధ్యాయులను శ్రావణ్ కుమార్ రెడ్డిని ,సునీల, వేణు మెమెంటోతో సన్మానించారు. అంతేకాకుండా ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు నిర్వహించి విజేతలైన ఉపాధ్యాయ, ఉపాధ్యాయుని పాఠశాల యాజమాన్యం అయినా కరస్పాండెంట్ పుల్లారెడ్డి, ప్రిన్సిపాల్ రఘునాథ్ రెడ్డి, డైరెక్టర్ రామకృష్ణారెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయుడు కేశవరెడ్డి సన్మానించి ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.



## పండుగలా సూపర్ సిక్స్.. సూపర్ హిట్ మహాసభ నిర్వహిస్తాం..

**– రాష్ట్ర నలుమూలల నుండి తరలిరానున్న టిడిపి జనసేన బిజెపి శ్రేణులు**

**– సభ ప్రాంగణంలో వేదిక, ప్రాంగణం, పార్కింగ్ మ్యాప్ పరిశీలించిన మంత్రి కొల్లు రవీంద్ర, అహుడ చైర్మన్ టీసి వరుణ్, ఎమ్మెల్యే దగ్గుపాటి టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్**

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనతి కాలంలోనే సూపర్ సిక్స్ హామీలను చిత్తశుద్ధితో అమలు చేసి సూపర్ హిట్ అయిన సందర్భంగా ఈనెల 10వ తేదీన అనంత వేదికగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బిజెపి అగ్ర నాయకత్వం భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. శుక్రవారం రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, జనసేన జిల్లా అధ్యక్షులు అహుడ చైర్మన్ టి సి వరుణ్, ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటప్రసాద్, టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ సభ ప్రాంగణం వద్ద వేదిక, ప్రాంగణం, పార్కింగ్ కు సంబంధించి మ్యాప్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్రతో కలిసి అహుడా చైర్మన్ టిసి వరుణ్ మాట్లాడుతూ... ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ సభకు ఎంతో ప్రత్యేకత ఉందన్నారు. అరాచక పాలనను అంతమొందించి కూటమి ప్రభుత్వ సుపరిపాలనకు చిహ్నంగా సూపర్ సిక్స్ సూపర్ హిట్ బహిరంగ సభ ఉండబోతుందన్నారు. ఒకే వేదికపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర ప్రజలకు తమ సందేశాన్ని ఇవ్వనున్నారు. రాష్ట్ర నలుమూలల నుండి తెలుగుదేశం



జనసేన బిజెపి శ్రేణులు భారీ సంఖ్యలో తరలి రానున్నారని, ఎలాంటి లోటుపాట్లు లేకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని నిర్వాహకులను మంత్రి కొల్లు రవీంద్ర అహుడా చైర్మన్ టి సి వరుణ్ ఆదేశించారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తి చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శులు సిద్దు, అవుకు విజయకుమార్, ముప్పూరి కృష్ణ, నగర ఉపాధ్యక్షులు జక్కిరెడ్డి ఆదినారాయణ, నగర కార్యదర్శి కుమ్మర మురళి, నాయకులు కృష్ణ చైతన్య, అరేటి వంశీ, సాయి, హిద్దూ, ప్రసాద్, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా గురుపూజోత్సవం

### - ఉపాధ్యాయులకు వైఎస్ఆర్ టి.ఏ ఆధ్వర్యంలో సన్మానం



అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : అనంతపురం ఉపాధ్యాయ భవన్ లో గురుపూజోత్సవం సందర్భంగా వైఎస్సార్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సుదీర్ఘకాలం ఉపాధ్యాయ వృత్తిలో రాణించి తమ బోధనతో ఎంతోమంది విద్యార్థులను తీర్చ దిద్దిన ఉపాధ్యాయులను వైయస్సార్ టి ఏ నాయకులు ఘనంగా సన్మానించారు. ఆర్ సీతారామారావు రిటైర్డ్ హెడ్మాస్టర్, ఆర్ కాంతయ్య ఏ రామచంద్రయ్య, ఎం రోగప్ప , జి. రామదాసు, జి రామ్మోహన్ రెడ్డి, ఎం సి సుధా కిరణ్, తదితర రిటైర్డ్ ఉపాధ్యాయులకు, గోపాల్ విశ్వనాథ్ రెడ్డి ను సత్కరించారు. ఈ సందర్భంగా వైయస్సార్ టిఏ నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సేవలను కొనియాడడం జరిగినది. అదేవిధంగా ఉపాధ్యాయులకు రావలసిన ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సన్మానం పొందిన ఉపాధ్యాయులు మాట్లాడుతూ తమను గుర్తుపెట్టుకుని తెలిసి సన్మానం చేసిన వైయస్సార్ టి ఏ సంఘాన్ని తాము ఎప్పటికీ గుర్తు పెట్టుకుంటామని వారి సేవలు ఇదేవిధంగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పిడి అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కూరపాటి నరసింహారెడ్డి, వైయస్సార్ టి ఏ జిల్లా అధ్యక్షుడు నాగిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోవిందరెడ్డి, రాష్ట్ర జిల్లా నాయకులు రవీంద్రారెడ్డి ,సిద్ధ ప్రసాద్, వెంకటరెడ్డి, రాధాకృష్ణారెడ్డి, ఓబిరెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, రామకృష్ణ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డులో మహాసభ



తాడిపత్రి, మేజర్ న్యూస్: తాడిపత్రి పట్టణంలోని మార్కెట్ యార్డులో కృతజ్ఞత మహాసభ నేడు శనివారం నిర్వహిస్తున్నట్లు శుక్రవారం ఓప్రకటనలో ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు తెలిపాయి.ఈ సభలో భాగంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ గా భూమా నాగరాగిణి మరియు బిజెపి, జనసేన పార్టీ కమిటీ మెంబర్లుగా మొత్తం 14 మంది ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్, జిల్లా ఇన్చార్జి మంత్రి భరత్ కి కృతజ్ఞతలు తెలుపుతూ నేడు శనివారం ఉ 9గం మహాసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అవును ఈ కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న తెలుగుదేశం పార్టీ, బిజెపి, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు, అనుబంధ సంస్థల నాయకులు, రైతులు పెద్ద ఎత్తున హాజరుకావాలని జేసీ పిలుపునిచ్చారు. కార్యక్రమం అనంతరం విందు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

**ఏర్పాట్లను పరిశీలించిన టిడిపి నాయకులు**

మార్కెట్ యార్డ్ లో నిర్వహిస్తున్న కృతజ్ఞత మహాసభ ఏర్పాట్లను టిడిపి నాయకులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీ రవీంద్రారెడ్డి, హరినాథ్ రెడ్డి, మైత్రి మల్లికార్జున రెడ్డి,తిరుపాల్ రెడ్డి, పవన్ కుమార్ రెడ్డి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## వైకాపా బహిష్కృత కౌన్సిలర్లు భాజపాలో చేరిక

రాయదుర్గం, మేజర్ న్యూస్: గడిచిన మార్చి నెలలో వైఎస్సార్సీపీ నుండి సస్పెండ్ కాబడిన మున్సిపల్ కౌన్సిలర్లు మరికొంతమంది విజయవాడలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ సమక్షంలో శుక్రవారం భాజపా లో చేరారు. చేరిన వారిలో వైకాపా బహిష్కృత వైస్ చేర్మెన్ శ్రీనివాస్ యాదవ్, కౌన్సిలర్లు డిష్ గోవిందు, శ్రీనివాస్ రెడ్డితో పాటు మరో ఇద్దరు కౌన్సిలర్లు పెద్ద వన్నూరప్ప, షబ్బీర్ మరియు ఏటూరి మహేష్ , బోర్ వెల్ నాగిరెడ్డి, కుమార్ రెడ్డి, ఆయతపల్లి శంకర్ రెడ్డి, రేకులకుంట రవీంద్ర రెడ్డి, రాయదుర్గం శివప్ప ఉన్నారు. కాగా ఈనెల 20వ తేదీన కాపు రామచంద్రారెడ్డి వర్గీయులుగా ముద్ర పడిన మరికొంతమంది కూడా భాజపా లో చేరనున్నట్లు సమాచారం.




### రైతులకు యూరియా అందడం లేదని ప్రశ్నిస్తే

# కేసులు పెట్టమంటారా ?

- ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి.. బెదిరింపులకు పాల్పడతారా?
- రైతులకు విత్తనాలు, యూరియా వరకు పడరాని పాట్లు
- రైతు సమస్యలపై 9న వైసీపీ ర్యాలీలు, ఆర్డీఓలకు వినతిపత్రాలు అందజేత
- వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతాంగం పరిస్థితి అమోమయంగా మారిపోయిందని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. విత్తనం నుంచి ఎరువుల వరకు రైతులు పడరాని పాట్లు పడాల్సి వస్తోందన్నారు. శుక్రవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక రైతుల జీవితాలు అగమ్యగోచరంగా మారిపోయాయన్నారు. రైతుల సంక్షేమం గురించి ఆలోచించే పరిస్థితి లేకుండాపోయిందన్నారు. గత ఏడాది ఖరీఫ్, రబీ సీజన్లలో అతివృష్టి, అనావృష్టితో పంటలు దెబ్బతింటే ఇన్సూరెన్స్, ఇన్‌పుట్ సబ్సిడీ అందించలేదని తెలిపారు. ఈ ఖరీఫ్‌లో కూడా పరిస్థితి అలాగే ఉందన్నారు. జూన్ 10వ తేదీ తర్వాత ఆగస్టు 10వ తేదీ వరకు జిల్లాలో వర్షాలు కురవలేదని, ఆదుకోవాల్సిన ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఖరీఫ్ సీజన్‌కు ముందు, ఆ తర్వాత ప్రభుత్వాన్ని అప్రమత్తం చేస్తూ రైతుల పరిస్థితి తెలియజేసినా పట్టించుకోలేదని మండిపడ్డారు. సకాలంలో విత్తనాలు, ఎరువులు అందించలేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా యూరియా కొరతతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అనంతపురం జిల్లాలో సాగు విస్తీర్ణం తగ్గినా తగినంత యూరియా ఎందుకు ఇవ్వలేకపోయారని ప్రశ్నించారు. 30 వేల మెట్రికల్ టన్నులు వచ్చాయి.. గతం కంటే ఎక్కువ ఇచ్చాం అని ప్రకటనలకు మాత్రమే పరిమితం అవుతున్నారని,వచ్చిన యూరియా అంతా ఎక్కడకు వెళ్లిందన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారుల అండతో డిస్ట్రిబ్యూటర్ల నుంచి ఇతర జిల్లాలు, రాష్ట్రాలకు యూరియా తరలిపోయిందని ఆరోపించారు. రైతాంగం సమస్యలపై ప్రతిపక్షాలు ప్రశ్నించినా, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టినా, పత్రికల్లో కథనాలు రాసినా ముఖ్యమంత్రి స్థానంలో ఉండి బెదిరిస్తారా? అంటూ మండిపడ్డారు. ఆగస్టు 10వ తేదీ వరకు వర్షాల జాడే లేకుంటే వచ్చిన యూరియా ఎక్కడకు వెళ్లిందని సూటిగా ప్రశ్నించారు. "మాపై కేసులు పెడతామని బెదిరించడం కాదు.. మీ వ్యవసాయశాఖ మంత్రి, కమిషనర్, జాయింట్ డైరెక్టర్లు, డిస్ట్రిబ్యూటర్లపై కేసులు పెట్టండి. ప్రజాప్రతినిధుల అండ ఉందన్న ధైర్యంతోనే యూరియాను బ్లాక్ మార్కెట్‌కు తరలించేశారు. అంతా అయిపోయాక చిన్న వ్యాపారులపై విజిలెన్స్ అధికారులు దాడులు చేస్తున్నారు. డిస్ట్రిబ్యూటర్లపై ఎందుకు కేసులు పెట్టడం లేదు. బ్లాక్ మార్కెట్‌కు తరలించిన సొమ్ము మీకు కూడా అందిందా? లేకపోతే ఎందుకింత ఉదాసీనంగా ఉన్నారు" అని చంద్రబాబును ప్రశ్నించారు. ఇప్పటికే రాష్ట్రంలో ఏ పంటకూ గిట్టుబాటు ధర కల్పించలేకపోయారని, ఖరీఫ్ సీజన్‌లో ప్రత్యామ్నాయ పంటల సాగుపై కూడా దృష్టి సారించడం లేదన్నారు. హెచ్ఎల్‌సీకు నీరు వస్తున్నా నార్త్, సౌత్ కెనాళ్లను నీరు విడుదల చేయలేదని మండిపడ్డారు. తక్షణం నీరు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అన్నదాతల పట్ల ప్రకృతి చిన్నచూపు చూస్తే ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తోందని తెలిపారు. రైతాంగం సమస్యలపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 9వ తేదీన రెవెన్యూ డివిజన్ కేంద్రాల్లో నిరసన ర్యాలీలు చేపట్టి ఆర్డీఓలకు వినతిపత్రాలు అందించనున్నట్లు చెప్పారు. పెద్ద ఎత్తున రైతులు ర్యాలీలో పాల్గొని ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని కోరారు. అనంతపురం రెవెన్యూ డివిజన్‌కు సంబంధించి సెప్టెంబర్ 9వ తేదీన నగరంలోని జెడ్పీ కార్యాలయం ఎదురుగా ఉన్న వైఎస్ఆర్ విగ్రహం నుంచి ర్యాలీ ప్రారంభమై సప్తగిరి సర్కిల్ మీదుగా ఆర్డీఓ కార్యాలయం వరకు కొనసాగుతుందని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. అనంతరం ఆర్డీఓకు వినతిపత్రం అందజేయనున్నట్లు చెప్పారు. రైతులు, వైఎస్ఆర్‌సీపీ శ్రేణులు తరలివచ్చి ప్రభుత్వానికి కనువిప్పు కలిగించాలని కోరారు.

**బినామీలకు కట్టబెట్టేందుకే మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ**

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు తన బినామీలు, అనుచరులకు కట్టబెట్టేందుకే మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ చేస్తున్నారని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మండిపడ్డారు. రాష్ట్రంలో పేదలకు వైద్య విద్యను దూరం చేసే కుట్రలో భాగంగానే కేబినెట్ నిర్ణయాలు ఉన్నాయన్నారు. వైసీపీ హయాంలోనే విజయనగరం, ఏలూరు, రాజమహేంద్రవరం, మచిలీపట్నం, నంద్యాల కళాశాలలు ప్రారంభించి 750 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులోకి తెచ్చారు. తాజాగా కూటమి ప్రభుత్వం 10 మెడికల్ కళాశాలలను ప్రైవేట్‌పరం చేయడానికి కేబినెట్ నిర్ణయం తీసుకోవడం దారుణమని, దీన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. చంద్రబాబు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా ప్రైవేటీకరణ వైపే అడుగులు వేస్తారని, తన కేబినెట్‌లో ఉన్న మంత్రి నారాయణ, విద్యా సంస్థలు నడుపుతున్న వారికి మెడికల్ కళాశాలలను ధారాదత్తం చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం తన నిర్ణయాలను మార్చుకోకపోతే ప్రజా సంఘాలు, ఇతర పార్టీలతో కలిసి ఉద్యమిస్తాం" అని అనంత వెంకటరామిరెడ్డి స్పష్టం చేశారు.

## గ్రానైట్ అక్రమ తరలింపును అడ్డుకోండి

### సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేశవరెడ్డి డిమాండ్



కూడేరు మేజర్ న్యూస్:- మండల పరిధిలోని పిఏపీఆర్ డ్యామ్ ఆనకట్ట పై నుంచి అక్రమంగాతరలిస్తున్న గ్రానైట్ తరలింపును అడ్డుకోవాలని సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు బి కేశవరెడ్డి డిమాండ్ చేశారు గురువారం సిపిఐ మండల కార్యదర్శి నాగేంద్ర ఆధ్వర్యంలో.పి. ఏ. బి. ఆర్. డ్యామ్ అనకట్ట పై జరుగుచున్న అక్రమ తరలింపు ప్రాంతాన్ని సిపిఐ బృందం పరిశీలించారు ఈ సందర్భంగా కేశవరెడ్డి మాట్లాడుతూ డోన్ పట్టడానికి చెందిన రాఘవరెడ్డి ప్రభుత్వ అనుమతులు లేకుండా కోట్ల రూపాయల విలువచేసే అక్రమ మైనింగ్ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు గ్రానైట్ బ్లాక్స్ తవ్వడం తరలించడం వంటి పనులను చేస్తున్నారన్నారు దీంతో డ్యాం కట్టకు ప్రమాదము జరిగే అవకాశం ఉందన్నారు 11 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించిన డ్యాముకు అడ్డుకట్ట అయిన. కొండగుట్ట లోని అక్రమ మైనింగ్ తరలించడంతో డ్యాంకు ప్రమాదం ఏర్పడే పరిస్థితి నెలకొంటుందన్నారు సరైన రాయల్టీ టాక్స్ లు ప్రభుత్వానికి చెల్లించకుండా అక్రమంగా వ్యాపారం చేస్తున్నారన్నారు మైనింగ్ లీజు లేకుండా వ్యవహరిస్తున్నారు దీంతో పర్యావరణం నాశనం అవుతుందన్నారు దీనిపై మైనింగ్ డిపార్ట్మెంట్ వారు చట్టపరమైన చర్యలు చేపట్టాలన్నారు లేనిచో అనంతపురంలోని మైనింగ్ ఆఫీసు ముందు సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ తాలూకా కార్యదర్శి జే. మల్లికార్జున జిల్లా కమిటీ సభ్యులు పెరుగు సంగప్ప రైతు సంఘం మండల కమిటీ అధ్యక్షులు రమణ సిపిఐ మండల సహాయ కార్య దర్శి వెంకటేశులు నాయకులు ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

## రైలు నుండి జారిపడి వ్యక్తి మృతి

సోమందేపల్లి, మేజర్ న్యూస్ : మండలంలోని పందిపర్తి గ్రామ సమీపాన రైల్వే బ్రిడ్జి వద్ద రైల్వేలో ప్రయాణిస్తున్న కల్లప్ప (60) అనే వ్యక్తి జారిపడి మృతి చెందినట్లు హెడ్ కానిస్టేబుల్ ఎర్రిస్వామి తెలిపారు. కర్ణాటక రాష్ట్రం గుర్భల్లా జిల్లా కమలాపురం గ్రామానికి చెందిన కల్లప్ప గురువారం రాత్రి రైలులో ప్రయాణం చేస్తూ జారిపడి మృతి చెందినట్లు తెలిపారు. మృతదేహాన్ని గుర్తించి అతని వద్ద లభించిన పుస్తకంలోని వివరాల మేరకు కుటుంబ సభ్యులకు మృతి సమాచారాన్ని తెలిపినట్లు హెడ్ కానిస్టేబుల్ తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని హిందూపురం ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు.

## వీఆర్ఓపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తాం

### – సిపిఐ జిల్లా కార్యదర్శి పాణ్యం నారాయణస్వామి



**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్:** మండలం పరిధిలోని జంతులూరులో సర్వేనెంబర్ 276లో ఉన్న ఐదు ఎకరాల్లో పేదలకు దళితులకు ఇల్లు పట్టాలు ఇవ్వాల్సిందే సిపిఐ జిల్లా కార్యదర్శి పాణ్యం నారాయణస్వామిఅన్నారు. వీఆర్ఓ కుమారస్వామి ఈ భూమిని భార్య పేరుతో ఎక్కించుకోవడం దుర్మార్గం. ఈ విషయంపై కలెక్టర్ ను కలిసి ఫిర్యాదు చేస్తాం విఆర్ఓ పేరుతో భూమిని తొలగించి పేదలకు పట్టాలు ఇవ్వాలి. గ్రామస్తులతో కలిసి భూమిని పరిశీలించిన సిపిఐ నాయకులు. కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి నారాయణస్వామి మండల కార్యదర్శి రామకృష్ణ ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ షిర్డీ సాయి హైస్కూల్లో గురుపూజోత్సవం



కదిరి, మేజర్ న్యూస్ : మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని గురుపూజోత్సవ కార్యక్రమాన్ని పట్టణంలోని శ్రీ షిర్డీ సాయి హైస్కూల్ నందు స్కూల్ అధినేత పసుపులేటి సురేష్ కుమార్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్స వాన్ని విద్యార్థులు, ఉపాధ్యా యులు హాజరై ఘనంగా జరుపుకున్నారు. సురేష్ బాబు మాట్లాడుతూ ప్రకృతి లో మొదటి గురువు తల్లియని, మొదట పిల్లలందరూ ఆ తల్లి ఆశీస్సులు తీసుకుని తరువాత గురువు ఆశీస్సులు తీదుకోవాలని తెలియజేసారు. సర్వేపల్లి రాధాకృష్ణ 1888లో తిరుత్తని జిల్లా లోని సర్వే పల్లిఅనే కుగ్రామంలో సీతారామయ్య, కొండమ్మ గార్లకు 4వ సంతానంగా జన్మిం చారు. ఉపాధ్యాయవృత్తి ని చేపట్టి ఉపాధ్యాయవృత్తి కే వన్నె తెచ్చారన్నారు. తత్త్వవేత్త, విద్యావేత్త, సంఘ సంస్కార్త, సమాజ సేవకుడు 1962 %శీ% 1967 భారత దేశ రెండవ రాష్ట్రపతి పని చేశార న్నారు. ఉపాధ్యాయ వృత్తి నుండి రాష్ట్ర పతి ఉన్నత పదవిని అలంకరించారు. అయన జయంతిని ఉపా ధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు వివరించారు. ఈ పద్ధతి 1962 సెప్టెం బర్ 5 నుండి ప్రారంభ మైందని అకాడమిక్ డైరెక్టర్ పసుపులేటి సూర్యతేజ తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అక్షింతలు వేసి ఆశీర్వాదములు అందజేశారు. కార్యక్రమంలో చివరి గా విద్యార్థులకు స్వీట్స్, ఉపాధ్యా యులకు బహుమ తులు యాజమాన్యం అందజేసి సత్క రించారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత రమేష్‌కు సన్మానం




మడకశిర మేజర్ న్యూస్: మడకశిర మండల ప్రాథమికోన్నత పాఠశాల చత్రం నందు సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులుగా విద్యార్థులకు సృజనాత్మకతో కూడిన విద్య బోధనను అందిస్తూ, అంకితభావంతో పిల్లల అభివృద్ధిని కాంక్షిస్తూ, చత్రం పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు తన వంతు సహాయం చేస్తూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో సఫలీకృతమైన కె,యస్, రమేష్ కు సత్యసాయి జిల్లా సబ్ కలెక్టర్ మరియు డిఇఓ,చేతుల మీదుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందివ్వడం జరిగింది. ఈ సందర్భంగా. పుట్టపర్తి మంగళకర ట్రస్ట్ ప్రాంగణంలో సత్యసాయి జిల్లా యుటిఎఫ్,గౌరవ అధ్యక్షులు కె, భూతన్న, మడకశిర మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, మాలింగప్ప వై,జోగప్ప, యూటీఎఫ్ నాయకులు హెచ్,సుదర్శన్, బాబు, నరసింహమూర్తి, భాస్కర్, నాగరాజు, కదురన్న, , భీమరాజ్ లు పూలమాలలు వేసి శాలువా సన్మానించడం జరిగినది.

# ఆదాయం ఫుల్.. వసతులు నిల్

### – రూ.లక్షల ఆదాయం ఉన్నా వసతులు లేని వారపు సంత

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** ప్రతి శుక్రవారం మండ ల కేంద్రంలో నిర్వహించే పశువుల సంత, కూరగాయల వారపు సంత ద్వారా పంచాయతీకి లక్షలాది రూపాయలు ఆదా యం వస్తున్నా.. సంత లో కనీస మౌలిక వసతులు కరువ య్యాయి. పశువు లకు తాగునీటి సౌకర్యం కల్పించక పోవడం, సరియైన భద్రతాచర్యలు చేపట్టక పోవడంతో, పశువుల అమ్మకం, కొనుగోలు దారులు, ప్రజలు తీవ్ర ఇబ్బం దులకు గురవు తున్నారు. దశాబ్దా లుగా మేజర్ పంచాయతీ ఆధ్వర్యం లో మండల కేంద్రంలో ప్రతి శుక్రవారం నిర్వ హించే వారపు సంతకు సొంత స్థలం లేకపోవడంతో జాతీయ రహదారి పక్కన గల సొసైటీ స్థలములో అద్దె చెల్లిస్తూ వారపు సంతను నిర్వహిస్తు న్నారు. లాభాపేక్షతో పలువురు కూరగా యల అమ్మకం దారు లు జాతీయ రహదారి సమీపాన దుకాణాలు ఏర్పాటు చేసుకో వడం, తోపుడుబండ్లు, వాహనాలలో కూర గాయలు, నిత్యవసర వస్తువులు విక్రయించే వారు వాహనాలను జాతీయ రహదారిపై నిలపడడంతో వాహనాల రాకపో కలకు ఇబ్బందిగా మారింది. గతంలో పలు రోడ్డు ప్రమా దాలు సంభవించడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా నిర్వహించి పశువుల సంతలలో ముదిగుబ్బ వారపు సంత ప్రముఖంగా గుర్తింపు పొందింది. ప్రతివారం ఈ సంతలో మండల పరిధిలో నుండి కాక చుట్టు ప్రక్కల మండలాల నుండి వేలాదిగా పశు వులను తరలించి విక్రయించడం, వాటిని దూర ప్రాంతాలకు తరలించడం జరుగు తుంది. పశువుల సంత ద్వారా అధిక ఆదాయం లభిస్తున్న పశువుల దాహార్తి తీర్చడానికి కనీస తాగునీటి సౌకర్యం



కల్పించకపోవడంతో, అమ్మకం దారులు, కొనుగోలుదారులు, పశు వుల దాహంతో ఇబ్బంది పడాల్సిన పరిస్థితి నెలకొని ఉంది. జాతీయ రహ దారిపై దుకాణాలు ఏర్పాటు చేయకుండా కట్టడి చేయడం. పశు వుల దాహార్తి తీర్చడానికి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు పేర్కొం టున్నారు. ఈ విష యమై పంచాయతీ సెక్రెటరీ మంజులాదేవి, సర్పంచు లక్ష్మీదేవి చంద్రాయుడుల దృష్టికి తీసుకుని వెళ్ళగా... వారసంత నిర్వహించడానికి సొంత స్థలం లేకపో వడంతో సొసైటీ స్థలం లో అద్దె చెల్లించి వారపు సొంత నిర్వహిస్తున్నామని, శాశ్వత మౌలిక చర్యలు ఏర్పాటుకు, వసతుల కల్పనకు అనుమతులు అవస రమని, పశువుల దాహార్తి తీర్చడానికి నీటి తొట్టెలు ఏర్పా టుకు చర్యలు చేపట్టడం జరిగిందని, ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నియంత్రణకు పోలీసులతో కలిసి చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

## శాస్త్రీయ జ్ఞానాన్ని పెంపొందించడంలో

# ఉపాధ్యాయుల పాత్ర కీలకం

### – జెవివి రాష్ట్ర అధ్యక్షులు డా. గేయానంద్

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: విద్యార్థులకు శాస్త్రీయ జ్ఞానాన్ని అందించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు పాత్ర కీలకమని మాజీ ఎమ్మెల్సీ,జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎం.గేయానంద్ తెలియజేశారు.జెవివి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శు క్రవారం జిల్లా ఆఫీసులో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు శాస్త్రీయ దృక్పథంతో బోధించే బోధనలే సమాజంలో మార్పులు తీసుకురాగలవని అలాంటి మార్పులే దేశాభివృద్ధికి ఎంతో ఉపయోగకరమని జెవివిలో పనిచేస్తున్న టీచర్లందరూ కూడా ఆ దిశగా కృషి చేయాలని ఆయన అన్నారు.విద్యార్థులకు విలువలతో కూడిన విద్య ఎంత అవసరమో శాస్త్రీయ జ్ఞానాన్ని పెంపొందించే విద్య కూడా అంతే అవసరమని దానికోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జెవివి రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ సాకే భాస్కర్ తెలియజేశారు.సమాజంలో జరుగుతున్న పరిణామాలకు బోధిస్తున్న పాఠాలకు పోలిక లేకపోవడం వల్ల ప్రస్తుత విద్యార్థి అయోమయంలో సతమతమవుతున్నాడని,దాన్ని సరిచేయాల్సినటువంటి బాధ్యత ఉపాధ్యాయుల మీద ఉందని ఆయన




ఈ సందర్భంగా తెలియజేశారు.జిల్లా అధ్యక్షుడు కె.చిత్తప్ప అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ మెంబర్ కెంచా లక్ష్మీనారాయణ, జిల్లా గౌరవాధ్యక్షులు డాక్టర్ పి.ప్రసూన జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వీరరాజు కోశాధికారి మహమ్మద్ జిలాని, ఆడిట్ కమిటీ కన్వీనర్ శ్రీనివాసులు,సమత జిల్లా కన్వీనర్ రాధా జెవివి జిల్లా నాయకులు గాంగేనాయక్, అర్జున్ నాయక్, తిరుపాలు, నాగరత్న రాజ్యలక్ష్మి, లలిత, రామిరెడ్డి,ప్రసాద్ రెడ్డి, ప్రసాద్, రాఘవేంద్ర, శాంతరాజు, తిప్పేస్వామి, సింహాద్రి,రత్నమయ్య పాల్గొన్నారు.

## యూరియా పంపిణీపై దుకాణాల వద్ద నిఘా పెంచండి..

### – జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్

పుట్టపర్తి. మేజర్ న్యూస్: రైతులకు అవసరమైన యూరియా, ఎరువులు సమయానికి అందించడమే వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల ప్రధాన లక్ష్యం అని, ఇందుకోసం డిమాండ్ సప్లై వివరాలను ప్రతిరోజూ స్పష్టంగా నమోదు చేసి, పోర్టల్‌లో అప్‌డేట్ చేయాలని శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలో యూరియా లభ్యత, వినియోగం – తీసుకోవలసిన చర్యలపై సంబంధిత అధికారులతో జేసి సమీక్ష నిర్వహించారు.

జిల్లాలోని ప్రతి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ వద్ద ఎంత డిమాండ్ ఉంది, ఇప్పటివరకు ఎంత సరఫరా జరిగింది, ఇంకా ఎంత స్టాక్ మిగిలి ఉందో వెంటనే పోర్టల్ నందు అప్‌డేట్ చేయాలన్నారు. ప్రైవేట్ డీలర్ల వద్ద, ప్రభుత్వ దుకాణాల వద్ద ఉన్న స్టాక్ వివరాలు సరిగ్గా నమోదు చేసి, వీఆర్వో కానీ విఆర్ఏ లను కానీ నియమించి యూరియా పంపిణీ పై పర్యవేక్షణ కొనసాగిం చాలన్నారు. ఆర్డీవోలు, అగ్రికల్చర్ అసిస్టెంట్లు, వ్యవసాయ అధికారుల సమన్వయం చేసుకుని స్టాక్, పంపిణీని నిర్వహించాలన్నారు.



ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, ప్రైవేట్ డీలర్ల ద్వారా పంపిణీని క్రమబద్ధీకరించి, రైతులకు సమస్య రాకుండా నిరంతరం హై అలర్ట్‌లో ఉండాలని జేసి స్పష్టం చేశారు. స్థానిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, అన్ని సహకార సంఘాలు, ప్రైవేట్ డీలర్లు, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని, రెవిన్యూ, పోలీస్ నిఘా పెంచి, యూరియా పంపిణీ వ్యవస్థను నియంత్రణలో ఉంచాలని జేసి తెలిపారు. అక్రమంగా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి వ్యవసాయ అధికారి రాము నాయక్, మార్క్ ఫెడ్ డిఎం గీతా,జిల్లా పరిశ్రమల అధికారి నాగరాజు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే కాలువను సన్మానించిన బలిజ సోదరులు

కనేకల్లు, మేజర్ న్యూస్ : రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులను కనేకల్ బలిజ సంఘం సభ్యులు శుక్రవారం మాల్యం గ్రామము నందు శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. తమ సామాజిక వర్గానికి చెందిన గాజుల విజయకుమార్ ను శ్రీ కళేశ్వర స్వామి దేవాలయమునకు ఎండోమెంట్ ధర్మకర్తగా నియమించినందుకు ప్రమాణ స్వీకరణలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులను మరియు నూతన ధర్మకర్త గాజుల విజయకుమార్ ని సెల్వ కాపీ పూలమాలతో ఘనంగా సన్మానించారు. కళేశ్వర స్వామి దేవాలయమునకు గాజుల ఫ్యామిలీ చేసిన సేవలను గుర్తించి ధర్మకర్త పదవిని అప్పు చెప్పినందుకు బలిజ సోదరులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన ఆలయ ధర్మకర్త గాజుల విజయకుమార్ మాట్లాడుతూ శ్రీ కళేశ్వర స్వామి దేవాలయమునకు మా ఫ్యామిలీ వారు ఆయన సేవలోని పరమపదించారు అన్నారు. ఆ పరమశివునకు సేవ చేయడానికి నాకు అవకాశం కల్పించిన స్థానిక ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులకు దీనికి సహకరించిన స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులకు ఎండోమెంట్ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. నామీద నమ్మకముతో ఇంత పెద్ద బాధ్యతను అప్పుచెప్పారు నా సాయశక్తుల దేవాలయ అభివృద్ధికి దేవాలయ ప్రతిష్టకు భంగం కలగకుండా చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం నాయకులు గంగాధర, రాజన్న, తిప్పేస్వామి, కిష్టప్ప, మురళీకృష్ణ, నారాయణ పాల్గొన్నారు.